షేర్ మార్కెట్

బుల్ మార్కెట్ ▪ బేర్ మార్కెట్ ▪ స్పెక్యులేషన్



BULL MARKET

BEAR MARKET

జి.రాము

M.Sc., (Computers)

షేర్ మార్కెట్

(బుల్ మార్కెట్ - బేర్ మార్కెట్)

జి. రాము, M.Sc., Computers

శ్రీ బాలాజీ పబ్లికేషన్స్

33-3-31, రామావాయుడు వీధి,

పీతారామపురం, విజయవాడ - 520 002

ఫోన్ : 94411 76276

షేర్ మార్కెట్ (బుల్ మార్కెట్ - బేర్ మార్కెట్)

* జి. రాము, M.Sc., (Computers)

(స్క్రీన్ రేడ్ - స్క్రీన్ రెయ)

కాపీరైట్ : పబ్లిషర్స్

ముద్రణ : ఆగష్టు - 2012

టైటిల్ డిజైన్ : గిరిధర్

టైప్‌సెట్టింగ్ : విశ్వతేజ డిజైనింగ్
సెల్:9908073137

ప్రింటింగ్ : స్వామి ఆఫ్‌సెట్ ప్రింటర్స్
26-20-6, స్వామి స్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ-2

పబ్లికేషన్స్ : శ్రీ బాలాజీ పబ్లికేషన్స్
విజయవాడ - 520002.

వెల : Rs. 50.00

*Responsible for selection of matter etc under the PRB & Copyright Acts etc.

We have made many efforts to present this book without errors, But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only

విషయసూచిక

01 ప్రైమరీ మార్కెట్స్ & సెకండరీ మార్కెట్స్ 05

02 మనదేశ స్టాక్ మార్కెట్ 18

03 స్పెక్యులేషన్ 45

04 "మార్కెట్ భారీ పతనాలు" 84

ఈ పుస్తకము కొత్తగా స్టాక్ మార్కెట్ గురించి తెలుసుకొనేవారికి ఎంతో ఉపకరిస్తుందనే ఉద్దేశంతో ప్రాయడం జరిగింది. ఈ పుస్తకం ద్వారా మీకు పూర్తి అవగాహన అవుతుందని ఆశిస్తున్నాము. ఈ పుస్తకంలో ఏమైనా మార్పులు, చేర్పులు చేయాల్సి వస్తే మీ సూచనలను, సలహాలను, అభిప్రాయాలను మాకు తెలియజేయండి. వాటిని తరువాత ఎడిషన్‌లో పొందుపరచగలవారము.

ప్రైమరీ మార్కెట్స్ & సెకండరీ మార్కెట్స్

పబ్లిక్, ప్రయివేటు రంగ సంస్థలు జారీచేసిన ఈక్విటీ వాటాలు, ఆధిక్యపు వాటాలు, డిబెంచర్లు, బాండ్ల వంటి దీర్ఘకాలిక సెక్యూరిటీలను విక్రయించే దృష్టితో, మూలధన మార్కెట్‌ను రెండు భాగాలుగా విభజించవచ్చు. (1) ప్రైమరీ మార్కెట్స్ (ప్రాథమిక మార్కెట్) (2) సెకండరీ మార్కెట్స్ (ద్వితీయ మార్కెట్స్).

(1) ప్రాథమిక మార్కెట్ : కంపెనీలు, ఇతర ప్రభుత్వ సంస్థలు నూతన ప్రాజెక్టుల కొరకు, విస్తరణ కొరకు, ఆధునీకరణ కొరకు, మొదలైన పనులకు నిధులను సమీకరించడానికి, మార్కెట్‌లో కొత్త వాటాల జారీకి సంబంధించిన మార్కెట్‌ను, ప్రాథమిక మార్కెట్‌గా చెప్పవచ్చును. ప్రాథమిక మార్కెట్ వ్యవహారాలలో, కొత్త కంపెనీలు, లోగడ స్థాపించబడి, అమలులో ఉన్న కంపెనీలు జారీ చేసే వాటాలు, కొనసాగుతున్న వాటాదారులకు జారీచేసే ప్రథమస్వామ్య హక్కులుగల వాటాలు, బాండ్లు, డిబెంచర్ల వంటి ఋణపత్రాలను జారీ చేసే ప్రథమ స్వామ్య హక్కులుగల వాటాలు, బాండ్లు, డిబెంచర్ల వంటి ఋణపత్రాలను జారీ చేయటం, మొదలైన అంశాలు చేరి ఉంటాయి. ప్రాథమిక మార్కెట్‌తో సంబంధమున్న మధ్యవర్తి వ్యక్తుల / సంస్థల వివరాలు, ఈ క్రింద తెలపడమైనది.

(ఎ) వర్తకపు బాంకు / బుక్ బిల్డింగ్ లీడ్ మేనేజరు ; (బి) రిజిస్ట్రార్, బదిలీ ఏజెంట్ ; (సి) చందా పూచీదారు / జారీకి సంబంధించిన బ్రోకరు, (డి) జారీకి సంబంధించిన సలహాదారు; (ఇ) జారీకి సంబంధించిన బాంకరు; (యఫ్) డిపాజిటరీ; (జి) డిపాజిటరీలో పాల్గొనే వ్యక్తి.

భారత ప్రాథమిక మార్కెట్, పరిమాణాత్మకంగా, గుణాత్మకంగా, అనేక విషయాలలో చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించింది. 1987-1988 నుంచి మొదలుకొని, 2000 -2001 వరకు, 13 సంవత్సరాల కాలంలో, ప్రాథమిక మార్కెట్,

జారీల సంఖ్య ఆ జారీల ద్వారా సంపాదించిన సొమ్ము దృష్ట్యా ఏ విధంగా పెరుగుదల సాధించినదీ, సంస్కరణలు చేపట్టాక ముందున్న కాలంలో, జారీ సంఖ్యను, ఆ జారీల ద్వారా సేకరించిన సొమ్ము మొత్తాన్ని పరిశీలిస్తే, అది భారత మూలధన మార్కెట్‌లో వ్యవహారాలు లేమిని, అతి తక్కువ స్థాయిలో అభివృద్ధి సాధించిన విషయాన్ని ప్రతిబింబించినట్లు గ్రహించవచ్చు. సంస్కరణలు చేపట్టిన తర్వాత కాలం, ముఖ్యంగా 1993-97 కాలం, భారత మూలధన మార్కెట్‌లో విపరీతమైన పెరుగుదల, అభివృద్ధిని సాధించినది. 1992 సంవత్సరంలో మూలధన జారీలపై నియంత్రణను ఎత్తివేయటంతో, కంపెనీలు మూలధన జారీల ప్రతిపాదనలకు ముందుగా అనుమతిని పొందవలసిన అవసరం లేదు. అందుచేత, అనేక కొత్త కంపెనీలు కూడా రంగప్రవేశం చేసినవి. అయితే కంపెనీలు నిధుల సమీకరణకు మూలధన మార్కెట్‌లోకి ప్రవేశించినది. అయితే గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో, పబ్లిక్ జారీ సంఖ్య, వాటిద్వారా సంపాదించిన సొమ్ము విపరీతంగా తగ్గినట్లు మనం గమనించవచ్చు. ఈరకపు పరిస్థితికి చుక్కెన వ్యవహారాలు లేని స్థితి కొనసాగటం, సంస్థలకొచ్చే నష్టాల వలన పెట్టుబడిదారుల నిర్లక్ష్యం, మార్కెట్ విధానాలలో పెట్టుబడిదారులకు ఆసక్తి లోపించటం, అక్రమాలు, స్కాములకు పాల్పడ్డవారికి కఠిన శిక్షలు లేకపోవటం, మొదలైన కారణాలను సూచించవచ్చు. దీనికి తోడు ఆర్థిక మందగమనం, రాజకీయ వాతావరణం, ఈ పరిస్థితిని మరింత క్రుంగదీసినది. అయితే 2000-01 కాలంలో, జారీల సంఖ్య (124), తద్వారా సంపాదించిన సొమ్ము (రూ. 6,618 కోట్లు) దృష్ట్యా, మూలధన మార్కెట్ కొంత కోలుకొన్నట్లు చెప్పవచ్చు.

(2) ద్వితీయ మార్కెట్ : ప్రాథమిక మార్కెట్‌లో ముందుగా జారీచేసిన తదుపరి, సెక్యూరిటీల క్రయ విక్రయాలను జరిపే మార్కెట్‌ను 'ద్వితీయ మార్కెట్'గా చెప్పవచ్చు. ద్వితీయ మార్కెట్‌ను ఒక దేశపు ఆర్థిక విధానానికి సాధారణంగా, ప్రత్యేకించి మూలధన మార్కెట్‌కు, ఒక 'ప్రాణాధారమైన రక్తంగా' అభివర్ణించటంలో అతిశయోక్తి లేదని చెప్పవచ్చు. ప్రాథమిక మార్కెట్ యొక్క పెరుగుదల, అభివృద్ధిపై ఆధారపడి ద్వితీయ మార్కెట్ పెరుగుదల ఉంటుందని చెప్పనవసరం లేదు. ప్రాథమిక మార్కెట్‌లో, భారీ సంఖ్యలో కంపెనీల ప్రవేశం జగటంలో, ద్వితీయ మార్కెట్‌లో జరిగే వ్యాపార పరిమాణం కూడా చెప్పుకోదగినంతగా పెరిగినది. ద్వితీయ మార్కెట్‌లో వ్యాపార వ్యవహారాలు గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్చేంజ్‌ల ద్వారా జరుగుతున్నాయి.

భారతదేశ ద్వితీయ మార్కెట్‌లో 23 స్టాక్ ఎక్స్చేంజ్‌లు పనిచేయుచున్నవి. వీటిలో Over the Counter Exchange India (OTCEI), National Stock Exchange of India (NSE), Inter Connected Stock Exchange of India మొ॥నవి ఉన్నవి.

స్టాక్ ఎక్స్చేంజీల సభ్యులద్వారా, సెక్యూరిటీల కొనుగోళ్ళు, అమ్మకాలతో ద్వితీయ మార్కెట్ వ్యవహారాలు నిర్వహించబడతాయి. ప్రాథమిక మార్కెట్‌లో సెక్యూరిటీల క్రయ విక్రయాలు చేయదల్చుకున్న కంపెనీలు, భారతదేశంలో ఒకటి లేదా అంతకు మించిన స్టాక్ ఎక్స్చేంజ్‌లలో తమ వాటాలను తప్పనిసరిగా జాబితాలో చేర్చవలసి ఉంటుంది. దీనిలో ప్రాంతీయ స్టాక్ ఎక్స్చేంజ్‌కూడా చేరి ఉంటుంది. ద్వితీయ మార్కెట్‌లో ఈ క్రింది మధ్యవర్తులు ప్రముఖమైన పాత్రను పోషిస్తారు.

(1) స్టాక్ ఎక్స్చేంజ్‌లో బ్రోకరు / సభ్యుడు – కొనుగోలుదార్ల బ్రోకరు, అమ్మకందార్ల బ్రోకరు; (2) పోర్టుఫోలియో మేనేజరు ; (3) పెట్టుబడి సలహాదారు; (4) వాటాల బదిలీ ఏజెంట్; (5) డిపాజిటరీ; (6) డిపాజిటరీలో పాల్గొనే వ్యక్తి. ద్వితీయ మార్కెట్ క్రమబద్ధీకరణకు 'సెబి' అనేక మార్గదర్శక సూత్రాలను జారీచేసినది.

ద్వితీయ మార్కెట్‌కు సంబంధించిన విధులు :

(1) ద్వితీయ మార్కెట్ పెట్టుబడిదరులకు సత్వరమే తమ సెక్యూరిటీలను విక్రయించే అర్హతను కలుగజేస్తుంది. దానివలన, పెట్టుబడిదారులు తమ సెక్యూరిటీలను నిరవధిక కాలం పాటు వుంచుకోనక్కరలేకుండా, మెరుగైన ద్రవ్యత్వ సదుపాయాన్ని కలుగజేస్తుంది.

(2) ప్రాథమిక మార్కెట్‌లో కొత్త వాటాల జారీకి ప్రతిపాదిత ధరలను నిర్ణయించటానికి ద్వితీయ మార్కెట్ సహాయపడుతుంది. ద్వితీయ మార్కెట్‌లో ప్రదర్శించిన డిమాండ్ పరిస్థితిపై ఆధారపడి, ఒక కంపెనీ యొక్క ప్రథమ స్వామ్య హక్కుగల వాటాల జారీ ధరలను నిర్ణయిస్తుంది.

(3) ద్వితీయ మార్కెట్‌లో పెక్కుమంది పెట్టుబడిదారులకు సాన్నిహిత్యం ఏర్పడటం వలన, వారు ప్రత్యక్షంగా వాటాలను కొనుగోలు చేయగరు. దానిలో సంస్థల సెక్యూరిటీల యాజమాన్యపు హక్కులు విస్తృతమవుతాయి. ద్వితీయ మార్కెట్‌లో పేర్కొనబడిన సంస్థ యొక్క సెక్యూరిటీల వాటాధర ఆ సంస్థ యొక్క నికర మూల్యాన్ని ప్రభావితం చేస్తుంది. తద్వారా, వాటాల అంతర్గత విలువను ప్రతిబింబింపజేస్తుంది. ఒక సంస్థ యొక్క లాభదాయకత, దాని వాటాల ఆర్కెట్ విలువతో ప్రత్యక్ష సంబంధం గలిగి ఉంటుంది.

స్టాక్ ఎక్ఛేంజ్ - ప్రాధమిక విషయాలు

స్టాక్ ఎక్స్ఛేంజ్ సెక్యూరిటీల వర్తకం కొరకు సదుపాయాలనందించే ఒక "సంస్థ జాం"గా (నెట్‌వర్క్) చెప్పవచ్చు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల జాబితాలో చేర్చబడిన కంపెనీల వాటాలు, డిబెంచర్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు, జీవిత భీమా సంస్థ వంటి పాక్షిక ప్రభుత్వ సంస్థలు జారీ చేసే బాండ్లు చేరి ఉంటాయి. అందుచేత, స్టాక్ ఎక్స్ఛేంజ్‌ను, స్టాక్ మార్కెట్, సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ సెక్యూరిటీల మార్కెట్‌గా అభివర్ణించవచ్చు.

స్టాక్ ఎక్స్ఛేంజ్ గురించి ముందుగా మనం తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్ గురించి అర్థమయ్యేలా సరళంగా చెప్పుకోవాలంటే కంపెనీలు యొక్క షేర్‌లను కొనే మరియు అమ్మేస్థలం. స్టాక్ మార్కెట్‌లో కంపెనీ షేర్ యొక్క విలువ నిర్ణయించ బడుతుంది. ఏ కంపెనీ షేర్‌లలో ఎక్కువ వ్యాపారం జరుగుతోందో, ఎక్కువ డిమాండ్ వుంటుందో, ఆ కంపెనీ యొక్క పని తీరు అద్భుతంగా ఉంటుంది అదే విధంగా ఆ కంపెనీ యొక్క షేర్ విలువ కూడ ఎక్కువుగా వుంటుంది. ఈ విధంగా స్టాక్ మార్కెట్ సంపదను సృష్టించగలుగుతుంది. ఈ స్టాక్ మార్కెట్ ద్వారా కంపెనీలలో ఇన్వెష్టు చేయడం ద్వారా పెట్టుబడి పెట్టినవారు ఆ కంపెనీలో ఒక చిన్న భాగం అవచ్చు.

స్టాక్ మార్కెట్ వలన లాభాలు

1. మనం మన యొక్క వృత్తి వ్యాపారాలు లేక చదువునూ కొనసాగిస్తూ తక్కువ సమయాన్ని దీనికి కేటాయిస్తూ వ్యాపారం చేయడానికి మంచి అవకాశం.
2. మనం ఎక్కడున్నా స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ చేసే అవకాశం.
3. కంప్యూటర్, ఇంటర్‌నెట్ కనెక్షన్ వుంటే ఆన్‌లైన్ ద్వారా ఒక్క మౌస్ క్లిక్‌తో వ్యాపారం చేసే అవకాశం.
4. మనకు నచ్చిన కంపెనీ షేర్‌లను కొనే అవకాశం.
5. మంచి లిక్విడిటీని కలిగి యుండటం.

స్టాక్ ఎక్స్ఛేంజీ స్వభావం

1. ఇందులో లిస్టయిన షేర్స్ లావాదేవీలు మాత్రమే జరుగుతాయి.
2. ప్రజలే షేర్‌లను కొంటారు, అమ్ముతారు.

3. షేర్‌లను బ్రోకర్ ద్వారా మాత్రమే కొనటానికి లేక అమ్మటానికి అవకాశం వుంటుంది. ఈ బ్రోకర్లు స్టాక్ మార్కెట్‌లో బ్రోకర్‌షిప్ కార్డ్‌ను కొంత డబ్బు చెల్లించి పొందుతారు. వీరు షేర్ అమ్మినందుకు, కొన్నందుకు కొంత కమీషన్ తీసుకుంటారు.
4. కొన్ని ఫైనాన్స్ కన్సల్టెంట్స్ మరియు బ్యాంకులు ఆన్‌లైన్ ట్రేడింగ్‌కి అనుమతినిస్తున్నాయి.

షేర్స్ అంటే:

సరళమైన భాషలో చెప్పాలంటే షేర్ అంటే కంపెనీ చేత ఇష్యూ చేయబడిన ఒక వాటా అని చెప్పవచ్చు. ఈ షేర్‌లను ఇనీషియల్‌గా పబ్లిక్ ఆఫర్ ద్వారా లేదా స్టాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయవచ్చు.ఏదయినా కంపెనీ భారీ స్థాయిలో వ్యాపారం చేయాలనుకున్నప్పుడు ఎక్కువ మూలధనం అవసరం అవుతుంది. అప్పుడు కంపెనీలు ఆ మొత్తాన్ని పొందటానికి పెట్టుబడులను ఆహ్వానిస్తాయి. ఉదాహరణకు 5 కోట్ల రూపాయిల పెట్టుబడిని ప్రజలనుంచి ఆహ్వానిస్తున్నప్పుడు దానిని యూనిట్లుగా విభజించి ప్రజలకు ఆఫర్ చేస్తారు. ఆయా కంపెనీలు కనీస కొనుగోలును మినిమమ్ 10 యూనిట్, యూనిట్స్‌గా నిర్ణయించవచ్చు. అంటే ఒక్కొక్కటి 10 యూనిట్స్ అనుకుంటే 5 కోట్లను 50 లక్షల యూనిట్లుగా చేసి ఆఫర్ చేస్తారు. ఈ యూనిట్లనే షేర్‌లు అంటారు. ఈ కంపెనీలు లాభాలను ఆర్జిస్తే సహజంగానే షేర్‌లు యొక్క విలువ అధికంగా వుంటుంది. కంపెనీ నష్టాలలో వుంటే షేర్‌ల విలువ కూడ పడిపోతుంది.

షేర్స్ వలన కలిగే లాభాలు మరియు నష్టాలు

1. డివిడెండ్‌లు :- కంపెనీ తమకు వచ్చిన లాబాలలో కొంత శాతం డివిడెండ్‌గా ఇన్‌వెస్టర్స్‌కు పంచుతుంది. మంచి కంపెనీలు వాటాదారులకు డివిడెండ్‌లు ప్రకటిస్తూ వుంటాయి. అలాగే కొన్ని కంపెనీలు బాగా లాభాలు వస్తే బోనస్ షేర్స్‌ని, రైట్స్‌ను కూడా ఇస్తాయి.

2. పెట్టుబడి వృద్ధి :- షేర్‌లలో పెట్టుబడిని ఆ షేర్ ధర పెరగటం కోసం ఎక్కువమంది పెడుతూవుంటారు. ఉదాహరణకు 10 రూపాయిలు ముఖ విలువ వున్న షేర్ స్టాక్

మార్కెట్‌లో 200 రూ॥లుగా వుందనుకుందాం. దానిని ఆ స్థాయిలో కూడా ఎందుకు కొంటారంటే అది ఇంకా 400 రూ॥ల వరకు పెరుగుతుంది అనే వుద్దేశంతో కొంటూ వుంటారు. అంటే అక్కడ పెట్టుబడి వృద్ధి జరుగుతుందన్నమాట. స్టాక్ మార్కెట్‌లో ఈ పెట్టుబడి వృద్ధి ప్రధాన కారణం. షేర్స్ వలన అత్యధిక లాభం ఈ విధంగానే వస్తుంది.

3. షేర్‌లను ఎప్పుడు కావాలంటే అప్పుడు అమ్ముకునే అవకాశం వుంటుంది. అందువల్ల మనకు ఎప్పుడు కొన్నా మనకి కావల్సినపుడు ఆ షేర్‌లను అమ్మడంద్వారా ఆ షేర్స్‌కు సంబంధించిన డబ్బు త్వరగా అందుతుంది. స్థలాలు మొదలైన వాటి విషయంలో డబ్బులు అంత త్వరగా పొందే అవకాశం తక్కువ.

4. షేర్‌లను కొనడం ద్వారా మనం ఆ కంపెనీలో ఒక చిన్న భాగస్వామి అయినట్లు చెప్పవచ్చు. అందువలన మనకు ఒక్కొక్క సారి కంపెనీ ప్రకటించే బోనస్ షేర్స్, ప్రిఫెరెన్షియల్ షేర్స్, రైట్స్ మనకు అందుతాయి.

5. షేర్‌లను మన దగ్గర ఉన్న కొద్దిపాటి డబ్బుతో కూడా కొనవచ్చు. ఈ రోజుల మార్కెట్‌లో రూ. 10/-లకి ఇచ్చినవి 4000/-లు అయినవి ఉన్నాయి. అలాగే రూ. 10/-లు ఇచ్చిన షేర్ రూ 2/-లకి అయినవి ఉన్నాయి. అందువల్ల ఈ రోజు 200/- రూపాయలతో కూడా షేర్‌లను కొనుగోలు చేయవచ్చు.

6. ఒకరినుంచి మరొకరికి తేలికగా మార్పించుకోవచ్చు.

7. ఇప్పుడు డీమేట్ ఎకౌంట్స్ అవడం వలన వాటి నిర్వహణ చాలా సులభం.

షేర్స్ వలన కలిగే నష్టాలు :

1. షేర్‌లలో పెట్టుబడి పెట్టిన తరువాత వాటిని చాలా జాగ్రత్తగా గమనించడం చాలా అవసరం. స్టాక్ మార్కెట్‌లో తరచూ జరిగే హెచ్చు తగ్గుల వల్ల "రిస్క్" చాలా ఎక్కువుగా వుంటుంది. మనం కొన్న షేర్స్ యొక్క ధరలు పెరగటానికి ఎంత అవకాశం వుంటుందో తగ్గిపోవటానికి కూడా అంతే అవకాశం వుంటుంది. అదే స్థలాలు, బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌లో తగ్గే అవకాశం చాలా తక్కువ. జాగ్రత్తగా స్టాక్ మార్కెట్‌ని గమనిస్తూ మంచి ఫండమెంటల్స్ వున్న షేర్‌లను ఎన్నుకోవడం ద్వారా రిస్క్‌ను చాలా వరకు తగ్గించుకోవచ్చు.

2. మనం షేర్‌లో పెట్టబడిన కంపెనీ మంచి లాభాలను ఆర్జించలేకపోతే మనయొక్క షేర్ విలువ పడిపోయే అవకాశం ఎక్కువుగా వుంటుంది. ఒకవేళ మంచిగా లాభాలు ఆర్జించినా డివిడెండ్ ఫంచకపోవచ్చు. వాటిని కంపెనీ తన మూలధనంలోకి మళ్ళించవచ్చు. అందువలన ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌లో వలె ఖచ్చితమైన లాభాన్ని ఆశించడం కష్టం.

స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం జరిగే విధానం :-

షేర్స్‌లో ఈ వ్యాపారం అంతా కంప్యూటర్‌తో ఆన్‌లైన్ ద్వారానే జరుగుతుంది. ఉదా మరణకు బ్రోకర్స్ కంప్యూటర్స్ ద్వారా షేర్‌లను ఎంతవరకు కొనాలో లేదో అమ్మాలో కోట్ చేస్తూ వుంటారు. ఈ కంప్యూటర్స్ అన్నీ ఇంటర్‌నెట్ ద్వారా స్టాక్ ఎక్స్‌ఛేంజ్ లోని సెంట్రల్ కంప్యూటర్‌కు కనెక్ట్ చేయబడుతూ వుంటాయి. ఇలా కొనేవారు కోడ్ చేసిన రేటు, అమ్మేవారు కోట్ చేసిన రేటు మ్యాచ్ అయినప్పుడు కొనుగోళ్ళు అమ్మకాలు జరుగుతూ వుంటాయి.

స్టాక్ ఎక్ఛేంజ్‌ల పనులు :

(1) సెక్యూరిటీల కొనుగోలు, అమ్మకందార్లకు లేదా వారి ఏజెంట్లకు సెక్యూరిటీల వ్యవహారాన్ని చేపట్టడానికి స్థలాన్ని లేదా స్థలాలతో కూడుకున్న సంసక్తి జాలాన్ని (నెట్‌వర్క్) ఏర్పాటు చేస్తుంది.

(2) సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టే వ్యవహారాలలో, బ్యాంకర్లు యిత్తరుల మధ్యవర్తి ద్వారా పెట్టుబడిదార్లకు సహాయపడును.

(3) నిధుల డిమాండ్ నష్టాలకు ఎడతెగకుండా తగిన మార్కెట్‌ను, కావలసిన న్యాయపూరిత స్పెక్యులేషన్ కొరకు వాతావరణాన్ని సృష్టించును.

(4) సెక్యూరిటీల విలువలలో అనుచిత హెచ్చుతగ్గులను తొలగించుటకు అనమంజస వ్యవహారాలను నిరోధించుటకు, నియమ నిబంధనలను ఏర్పాటు చేయును.

స్టాక్ ఎక్ఛేంజ్ విధులు :

(1) స్టాక్ ఎక్ఛేంజ్ సెక్యూరిటీల కొనుగోలు అమ్మకాలకు ఎడతెగని

మార్కెట్‌ను అందించును. ఇది సెక్యూరిటీలలో పేరుకు పోయిన మూలధనాన్ని, వాటి అమ్మకం ద్వారా నగదులోనికి మార్చుకొనుటకు ఒక సాధనంగ పనిచేయును. కొనుగోలుదార్లకు అమ్మకందార్లకు లేదా వాని ప్రతినిధులకు కలయిక స్థలాన్ని ఏర్పాటుచేసి, సిద్ధమైన మార్కెటీబిలిటి పరిస్థితులను సృష్టించును.

(2) స్టాక్ ఎక్స్ఛేంజి, ఎడతెగని ప్రాతిపదికపై, మార్కెట్‌ల యొక్క సప్లయ్ డిమాండు శక్తుల ద్వారా సెక్యూరిటీల ధరలను నిర్ణయించును. ఆ ధరలు వివిధ కంపెనీల ప్రస్తుత, భవిష్యత్ ఆదాయ సముపార్జన అవకాశాలపై, పెట్టుబడిదారుల పరిజ్ఞానంపై ఆధారపడి ఉంటాయి. ఈ ధర నిర్ణయ విధి పెట్టుబడిదార్లకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే, యిది సెక్యూరిటీల వర్తకంలో ఆరోగ్యకరమైన స్పెక్యులేషన్ జరపడానికి తోడ్పడుతుంది. అంతేకాకుండా, వ్యవహారాలు జరిపే ధరలు నమోదు చేయబడి మార్కెట్ కొటేషన్ రూపంలో ప్రచురింపబడతాయి.

(3) స్టాక్ ఎక్స్ఛేంజి పనితీరు సెక్యూరిటీస్ కాంట్రాక్టు (క్రమబద్ధీకరణ) చట్టం నిబంధనల చేత క్రమబద్ధీకరణ కావటం చేత, వ్యవహారాలలో ఈక్విటీ, సంరక్షణ ఉంటాయి. వర్తకపు న్యాయమైన సమానత్వపు సూత్రాలను కల్గించటానికి, పెంపొందించటానికి ఇది ఆవశ్యకం. స్టాక్ ఎక్స్ఛేంజ్ నిబంధనలను ఏర్పాటు చేయటం ద్వారా అధిక వర్తకాన్ని, అన్యాయపు స్పెక్యులేషన్‌ను అదుపు చేస్తుంది. ఇది పెట్టుబడిదార్లకు మనోధైర్యాన్నిచ్చి, కంపెనీ సెక్యూరిటీలలో పెట్టుబడిని ప్రోత్సహించును.

(4) స్టాక్ ఎక్స్ఛేంజ్, విడి వ్యక్తుల, వ్యాపార సంస్థల, కార్పొరేషన్ల పొదుపు సొమ్మును కంపెనీ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి తోడ్పడును. ఈ విధంగా మూలధన కల్పనద్వారా, ఆర్థికాభివృద్ధి ప్రక్రియకు తోడ్పడును. ఈ స్టాక్ ఎక్స్ఛేంజిలు లేనట్లయితే, వ్యక్తుల, సంస్థల, మిగులు నిధులు సరియైన లాభదాయకపు మార్గాలలోకి మళ్ళించబడేవి కావు. స్టాక్ ఎక్స్ఛేంజి పొదుపును, పెట్టుబడులను పెంపొందించును.

(5) ఈ సెక్యూరిటీల మార్కెట్లు, వివి ప్లాంట్ల, పరిశ్రమల, సంస్థల ప్రాంతాల మధ్య మూలధన పంపిణీ ప్రక్రియను సులభతరం చేయును. ఇది నిధులను అత్యంత ఉత్పాదకతగల సంస్థలకు మళ్ళించును. ఒక సంస్థలోగాని, పరిశ్రమలోగాని, క్షీణ ప్రతి ఫలాల దశ ఆరంభమయినప్పుడు, వాటిలో నిధుల పెట్టుబడిని అదుపుచేస్తుంది.

(6) కొత్త వాటాలను, స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా జారీ చేస్తే, వాటికి మంచి ప్రజాదరణ లభించును. అట్లాంటి జారీల చందా పూచీ వ్యయాలు కూడా తక్కువగా ఉంటాయి.

(7) వ్యాపార వ్యవహారాలకు స్టాక్ మార్కెట్ ఒక 'భారమితి'గా ఉంటుంది. వివిధ సెక్యూరిటీల ధరలను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో ప్రకటించడం ద్వారా, వాటికున్న లాభదాయకతను, సూచించును. మార్కెట్ స్థితి బాగా ఉన్న కంపెనీలు నిధులను ఆకర్షిస్తాయి. పరిస్థితి దిగజారుతున్న కంపెనీలు పెట్టుబడిదార్లను ఆకర్షించలేవు. ఈ విధంగా మార్కెట్ స్థితిగతులను ఎల్లప్పుడూ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రతిబింబిస్తుంది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఒక "ట్రాఫిక్ సిగ్నల్‌గా" పనిచేయునని హాజబండ్, డాక్కరేలు అభిప్రాయపడ్డారు. మూలధనం అవసరం ఉన్నప్పుడు, నిధుల ఆకర్షణను ఆకుపచ్చ సిగ్నల్‌తోను, కొత్త పెట్టుబడి ఆకర్షవంతంగా లేనపుడు, ఎర్ర సిగ్నల్‌ను చూపుతుందని పేర్కొన్నాడు.

(8) స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోని కార్యకలాపాలు దేశంలో మారుతున్న ఆర్థిక స్థితికి అద్దంపడతాయి. వ్యాపార విజృంభణ, మాంద్యాలు, స్టాక్ ఎక్స్ఛేంజ్ వ్యవహారాలలో ప్రతిధ్వనించును.

(9) స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు తమ నియమ నిబంధనలు రూపొందించుకొంటాయి. ఏ కంపెనీ అయినా, తన సెక్యూరిటీలను జాబితాలో చేర్చదలచుకున్న, కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆ నియమ నిబంధనలను కట్టుబడి ఉండాలి. ఈ విధంగా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు కంపెనీల పనితీరు, నిర్వహణపై ఆరోగ్యకరమైన ప్రభావాన్ని చూపుతాయి.

పరిమితులు :

1. 1956 సెక్యూరిటీల కాంట్రాక్టు (రెగ్యులేషన్) చట్టం చేయకముందు, ఆప్షన్ వ్యవహారాలు, కర్బ్ ట్రేడింగ్ (Karb Trading) ఖాళీ బదిలీలు (ExBlank Transfers) కూడా ఎక్కువగానే జరుగుచుండెడివి.
2. సెక్యూరిటీలను జాబితాలో చేర్చుటకు వసరమైన నిబంధనల వుండెడివి కావు. అందుచేత ఆర్థిక స్థోమతలేని కంపెనీల సెక్యూరిటీలలో కూడా వ్యాపారము సాగుచుండెడివి.

3. ఒక ప్రదేశములో వెన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లైనా వుండవచ్చు. వాటి సంఖ్యపై పరిమితి వుండేది కాదు. అందువల్ల స్పెక్యులేషన్ విపరీతంగా పెరిగిపోయింది.

4. క్లయింట్లు, బ్రోకరు దగ్గర తీసుకోవలసినమార్జిన్ల మీద నిబంధనలు లేకపోవుట వలన అందరూ భారీ యెత్తున స్పెక్యులేషన్ వ్యాపారము చేసేవారు.

5. ఆర్థిక స్థోమత లేనివారు కూడా సభ్యులుగా ఉండుటవలన అనేకమంది దివాళా తీసేవారు.

6. అన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో ఒకే రకమైన నియమ నిబంధనలుండవి కావు. అందుకు కారణము అన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను అజమాయిషీ చేసి, అదుపులో పెట్టే కేంద్ర వ్యవస్థ లేకపోవుటయే.

స్టాక్ ఎక్ఛేంజ్‌లు సమాజానికి, పెట్టుబడిదార్లకు, కంపెనీకి అందించే సేలు :-

స్టాక్ ఎక్స్ఛేంజ్ విధులను బట్టి చూస్తే, దీని వ్యాపార వ్యవహారాలు సమాజానికి, పెట్టుబడిదార్లకు, కంపెనీలకు కూడా లాభదాయకమని అర్థం అవుతుంది. ఇది అందించే సేవలు క్రింది విధంగా ఉంటాయి.

ఎ. సమాజానికి సేవలు :

(1) ఇది ప్రజలకు పొదుపు అవాటును నేర్పి, దేశంలో మూలధన కల్పనకు దోహదపడుతుంది. అందువలన, ఇది ఒక దేశంలో ఆర్థికాభివృద్ధికి విత్తాన్ని సమకూర్చు ఒక మధ్యవర్తిత్వ సంస్థ, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు ప్రధానమైన పాత్ర పోషించడం వలన, దేవంలో పారిశ్రామిక కార్యకలాపాలలో విపరీతమైన పెరుగుదల కనపడుతున్నది.

(2) స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు జాబితాలో చేర్చిన సెక్యూరిటీల ధరలను అవిచ్ఛిన్నంగా నోటిఫికేషన్ల ద్వారా, సర్క్యులర్ ఉత్తరాల ద్వారా ప్రకటించును. దీనివలన పెట్టుబడిదార్లను వివిధ సంస్థలను, ఒకదానితో మరొకటి పోల్చటం ద్వారా, అధిక రాబడినిచ్చే సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి సహాయపడును. ఈ విధంగా సమాజ విత్త వనరులను మంచి అభివృద్ధి అవకాశాలున్న కంపెనీల మధ్య కేటాయించుటకు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఒక పనిముట్టుగా ఉపయోగపడుతుంది.

(3) స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు పొదుపు చేసే వ్యక్తులకు, పెట్టుబడి పెట్టే వివిధ అవకాశాలను సూచించును. ఇది పెట్టుబడిదారులను, తమ ఆదాయాలను సెక్యూరిటబీలలో మళ్ళీ పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహిస్తుంది. అంటే, కొత్త కంపెనీల షేర్లు లేదా డిబెంచర్లలో, తమ డివిడెండు, వడ్డీ సొమ్మును, పెట్టుబడిగా పెట్టడం. ఈ ఆర్జనం పెట్టుబడుల, పునర్నీ పెట్టుబడుల, ప్రక్రియ వలన మూలధన కల్పనకు దారితీయును. "ఎడ్వార్డ్ మీకర్" ఈ విషయాన్ని క్రింది విధంగా పేర్కొన్నాడు. ఈ గొప్ప మూలధన ప్రవాహం దినదినము, వారం తర్వాత వారం, సంవత్సరం తర్వాత సంవత్సరం, స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా పరిశ్రమలోనికి, డివిడెండ్లు, వడ్డీ, లాభాలు (లేదా నష్టాలు) పరిశ్రమ నుంచి తిరిగి ప్రజలకు ప్రవహించటం, కొనసాగుతూనే ఉంటుంది.

(4) స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు ఎడతెగకుండా పొదుపు సేకరణను, దాని కేటాయింపులను చేయటం, వివిధ కంపెనీల సెక్యూరిటీల ధరలను ప్రకటించడం జరుపుతూ ఉంటుంది. ఈ విధంగా, ఇది దేశంలో కొనసాగుతున్న ఆర్థిక పరిస్థితిని తెలియజేస్తుంది.

బి. పెట్టుబడిదార్లకు సేవలు :

(1) ఇది సెక్యూరిటీల కొనుగోలుదార్లను, అమ్మకందార్లను అవసరమున్న ప్పుడల్లా, ఒకచోటికి చేర్చటం ద్వారా, సెక్యూరిటీలలో పెట్టుబడులకు ద్రవ్యత్వంను కల్పిస్తుంది. సెక్యూరిటీలను పొంది ఉన్నవారు, అవసరమైనప్పుడు సెక్యూరిటీలను అమ్మకం చేయాలనుకున్నప్పుడు, స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల కలయిక ద్వారా కొనుగోలుదార్లను పొందవచ్చును.

(2) జాబితాలో చేర్చిన కంపెనీల సెక్యూరిటీలను బదలాయింపుచేసే అవకాశం ఉంటుంది. అందువలన, పెట్టుబడిదార్లు, తాత్కాలిక అవసరాల కొరకు, అతని సెక్యూరిటీలను బ్యాంకుల వద్ద తాకట్టు పెట్టి, నిధులను పొందవచ్చును. ఈ విధంగా జాబితాలో చేర్చబడిన సెక్యూరిటీల సహాయంతో, స్వల్పకాల అవసరాలను తీర్చుకొనవచ్చును.

(3) స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల జాబితాలో చేర్చిన సెక్యూరిటీలను కొన్నప్పుడు, నష్టభయం (రిస్క్) తక్కువగా ఉంటుంది. జాబితాలో చేర్చిన సెక్యూరిటీలతో వ్యవహరించే బ్రోకర్లు నమోదు చేయబడి, సెబిద్వారా ధ్రువీకరించబడతారు. అందువలన, పెట్టుబడిదార్లు సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి నమ్మకాన్ని కలిగి ఉంటారు.

(4) స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల రోజువారీ ధరల కొటేషన్లను, దానిలోని సభ్యులను, సాధారణ ప్రజలకు తెలియజేస్తుంది. ఇది పెట్టుబడిదార్లను, తమ పెట్టుబడుల విలువను మదింపుచేయటంలో తోడ్పడును.

(5) జాబితాలో చేర్చిన సెక్యూరిటీల ధరల కొటేషన్లను నిరంతరం పరిశీలించటం వలన, ప్రజలు పెట్టుబడిలో కొంత ఆసక్తితోనైనా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో జరిగే వ్యవహారల పట్ల నెమ్మదిగా యిష్టాన్ని ఏర్పరచుకొనుటకు వీలుంటుంది. ఈ ప్రక్రియలో ఇట్లాంటి వ్యక్తులు కంపెనీ సెక్యూరిటీలలో భారీ పెట్టుబడిదారులు కావటానికి అవకాశం ఉంటుంది.

(6) స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలోజరిగే లావాదేవీలు, సెక్యూరిటీలు, సెక్యూరిటీలలో పెట్టుబడిపెట్టే పెట్టుబడిదార్లకు, ఆ సెక్యూరిటీల కొనుగోలులో ఎంపిక చేసుకొనుటకు సలహాలను అందజేస్తుంది.

సి. కంపెనీలకు సేవలు :

(1) కంపెనీ తన వాటాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల జాబితాలో చేర్చటం వలన, దాని గుడ్‌విల్, పరపతి స్థాయి పెరుగును. తద్వారా అవి జారీ చేసిన సెక్యూరిటీలకు, పెట్టబడిదార్ల నుంచి ఆదరణ లభిస్తుంది.

(2) సెక్యూరిటీను జాబితాలో చేర్చటం వల, వాటిని మార్కెట్ విస్తృతమవుతుంది. ఇది జాబితాలలో చేర్చిన కంపెనీ వాటాలకు డిమాండును పెంచి, తద్వారా వాటి పేరు ప్రఖ్యాతులు పెంచుతుంది. అంతేకాకుండా, వాటాదారులు దేశ నలుమూలలా ఉండటం వల్ల, కంపెనీ మేనేజ్‌మెంటుకు శ్రేయస్కరం ఎందుకంటే, వారు ఒక సమూహంగా ఏర్పడి, తమ అసమ్మతిని ప్రకటించుటకు అవకాశాలు తక్కువ.

(3) ఒక కంపెనీ తన వాటాలను స్టాక్ ఎక్స్ఛేంజ్ జాబితాలో చేర్చినపుడు, జాబితాలో చేర్చని కంపెనీ కంటే మంచి ప్రజాధరణను పొందవచ్చును. అట్లాంటి కంపెనీ పటిష్టమైనదిగా పరిగణించబడును. అది వాటాలను కల్గి ఉండటంలో విశాలమైనదిగా ఉండును.

(4) జాబితాలో చేర్చిన వాటాల ధరలు, వాటి ఆర్జనలు, రిజర్వులు, డివిడెండ్లతో సరిపోలిస్తే, ఎక్కువగా ఉండును. ఎందుకనగా, వాటికి సులభమైన ఆకర్షణ, మార్కెటబిలిటీ ఉండును. ఇది ఆర్థిక స్థాయిని పెంచి, సమిష్టి వ్యాపారాలలో, వ్యాపార కలయికలలో, బేరమాడే శక్తిని పెంచుతుంది.

(5) ప్రజలకు జారీ చేయడం ద్వారా, మూలధనాన్ని సంపాదించే కంపెనీలు, తమ వాటాలను, 'సెబి' నిబంధనలకు లోబడి, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో జాబితాలో చేర్చవలసి ఉంటుంది. ఈ విధంగా, జాబితాలో చేర్చిన సెక్యూరిటీల ధరలలో ఏర్పడే హెచ్చుతగ్గులను, స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల క్రమబద్ధీకరిస్తాయి. అందుచేత, అట్లాంటి స్టాక్ మార్కెట్లలో, జాబితాలో చేర్చిన సెక్యూరిటీలు, ఎల్లప్పుడూ పెట్టుబడిదార్లకు, వీటితో వ్యవహరించే యితరులకు, నమ్మకాన్ని కల్గివుంటాయి.

ప్రత్యక్ష పరోక్ష విదేశీ పెట్టుబడులు :

విదేశీ మూలధనం స్వీకరించడానికి పలురకాలుగా మార్గాలు కలవు. వానిలో ముఖ్యమైనది : ప్రైవేటు విదేవీ మూలధనం, దీనిని మరల ప్రత్యక్ష విదేశీ పెట్టుబడి పరోక్ష విదేశీ పెట్టుబడి అని రెండుగా విభజించవచ్చును.

ప్రత్యక్ష విదేశీ పెట్టుబడి : విదేశాలలో ఉండలేక పెట్టుబడి పెట్టదలచుకున్న వ్యక్తులు, సంస్థలు లేక ఇతర ఏజెన్సీలు మనదేశంలో స్థాపించబడి కానసాగుతున్న కంపెనీల లేక వాటి ఆస్తులపై వాస్తవమైన లేక న్యాయాత్మకమైన ఆధీనాన్ని సంపాదించుకునే విధానం ప్రత్యక్ష విదేశీ పెట్టుబడిగా చెప్పబడుతుంది. కొన్ని సందర్భాలలో ఈ విదేశీ సంస్థలు కీలక ఏజెన్సీలు వేరే దేశంలో ఒక అనుబంధ సంస్థను క్రొత్తగా స్థాపించడం ద్వారాగానీ, అట్టి దేశాలలో స్థిరాస్థులను సృష్టించడం ద్వారాగానీ ఇట్టి సహాయం చేస్తారు. క్లుప్తంగా చెప్పాలంటే, ప్రత్యక్ష విదేశీ పెట్టుబడిదార్లు పెట్టుబడి పెట్టిన దేశాలలోని సంస్థల యాజమాన్యంపై కొంత అధికారం సంపదించుకొంటారు.

మనదేశ స్టాక్ మార్కెట్

1965లో బి.యస్.ఇ. ప్రభుత్వం నుండి గుర్తింపు పొందింది. మనదేశంలో యన్‌యస్ఇ (నేషనల్ స్టాక్ ఎక్స్‌ఛేంజ్) బి.యస్.ఇ. తరువాత మంచి గుర్తింపును కలిగియున్నది.

1986లో 30 స్టాక్స్‌ను కలిపి సెన్సెక్స్ తయారు చేసారు. ఈ 30 కంపెనీల యొక్క స్టాక్స్ పని తీరు మీద సెన్సెక్స్ హెచ్చుతగ్గులు ఆధారపడి వుంటాయి.

మనదేశ స్టాక్ మార్కెట్‌లో ఎలక్ట్రానిక్ లావాదేవీలను పర్యవేక్షించడానికి, బ్రోకర్ల ద్వారా జరిగే క్రయ విక్రయాలు సక్రమంగా జరిగే విధంగా చూడటానికి, మోసాలు జరగకుండా స్టాక్ ఎక్స్‌ఛేంజ్, బ్రోకర్‌ల అజమాయిషీ కోరే యస్.ఇ.బి.ఐ.ను నెలకొల్పింది (సెక్యూరిటీస్ ఎక్స్‌ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) యస్.ఇ.బి.ఐ. ఆదేశాల ప్రకారం బ్రోకర్లు స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లు నడుచుకోవలసి వుంటుంది. షేర్‌లలో అపరీతముగా హెచ్చుతగ్గులు జరిగినప్పుడు సీలింగ్ విధిస్తుంది.

షేర్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునేవారు ఈ యన్.యస్.ఇ. ద్వారా లావాదేవీలు జరపడం ఉత్తమం. స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లకి లిస్ట్ అయిన కంపెనీలు యొక్క కొన్ని తెలియజేయవలసి వుంటుంది. 1) డివిడెండులు ప్రకటించే లేదా వివరాలను తెలియజేయడం, 2) ఆడిటింగ్ చేయబడిన వార్షిక కాపీలను స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లకు అందజేయవలసి వుంటుంది, 3) కంపెనీ మూలధనమును స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లకు తెలియజేయవలసి వుంటుంది, 4) సభ్యుల యొక్క వాటాలలో జరిగే మార్పును స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లకు తెలియజేయవలసి వుంటుంది.

స్టాక్ మార్కెట్‌లో షేర్‌లను కొనే మరియు అమ్మే విధానం :-

ముందే చెప్పినట్లుగా స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లో మనం షేర్‌లను కొనాలన్నా అమ్మాలన్నా అది బ్రోకర్ ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. అందువలన ఇన్‌వెస్టర్ స్టాక్ బ్రోకర్‌ను ఎన్నుకోవలసి వుంటుంది.

ఒకసారి బ్రోకర్‌ను ఎన్నుకున్నాక రిజిస్ట్రేషన్ ఫామ్‌ను నింపవలసి వుంటుంది. దీనికిగాను ఫొటో, అడ్రస్ ప్రూఫ్, బ్యాంక్ ఎకౌంట్ సంబర్, పాన్ నెంబర్ ఇవ్వవలసి వుంటుంది. ఇప్పుడు పాన్ నంబర్‌ను సెబి నిబంధనలు ప్రకారం తప్పనిసరి. రిజిస్ట్రేషన్ అయిన తరువాత మనం షేర్‌లను కొనుగోలు చేయవచ్చు. మనం ఏ కంపెనీ షేర్‌ను కొనుగోలు చేయమని వ్యక్తిగతంగా గాని, ఫోన్ ద్వారాగాని చెప్పవచ్చు లేదా

బ్రోకర్ షేర్‌లను కొనమన్నప్పుడు ఏ ధరకు లభిస్తే ఆ ధరకు కొంటారు. అలా కాక మనం ప్రత్యేకంగా కంపెనీ షేర్ 245.50 వద్ద కొనమంటే ఆ ధరవద్దే కొనుగోలు చేయవలసి వుంటుంది. ఆ షేర్ దొరికాక ఆ విషయమూ తెలియజేస్తూ ఒక కాంటాక్స్ నోట్ తయారు చేస్తాడు. ఇందులో షేర్‌లు ఎంతవరకు కొనేది బ్రోకర్ తదితర విషయములుంటాయి. దీనిని కన్‌ఫర్‌మేషన్ స్లిప్ అని కూడా అంటారు. దీనిని రెండు కాపీలు చేసి బ్రోకరు ఒకటితనవద్ద వుంచుకుని రెండో దానిని కష్టమర్ చేత సంతకం చేయించుకొని ఇస్తాడు. దీనివలన షేర్ రేటు, సంఖ్యలాంటివి మారకుండా వుంటాయి.

డీమేట్‌లో షేర్ అమ్మేటట్లయితే మనం ఎకౌంట్ నంబర్‌తోపాటు షేర్‌లను బదిలీ చేయమని డీమేట్ ఎకౌంట్‌లో బ్యాంకు కూడా డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫర్ అనేది సంతకం చేసి ఇవ్వవలసి వుంటుంది. అదే విధంగా షేర్‌లను కొన్న ఇన్‌వెస్టర్ కాంట్రాక్ట్స్ నోట్ తీసుకున్న తరువాత డబ్బు చెల్లించవలసి యుంటుంది.

ప్రతి స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌కు పే-ఇన్, పే-ఔట్ అని వుంటాయి. పే-ఇన్ రోజున మనం కొన్న షేర్‌లకు బ్రోకర్ డబ్బులు ఎక్స్‌ఛేంజ్‌లో చెల్లించవలసి వుంటుంది. షేర్‌లను అమ్మినట్లయితే ఇన్‌వెస్టర్ తన ఎకౌంట్ నంబర్‌ను ఎక్స్‌ఛేంజ్‌కు ఇవ్వవలసి వుంటుంది. పే-ఔట్ రోజున ఎక్స్‌ఛేంజ్ మనం అమ్మిన షేర్ యొక్క డబ్బుని మరియు మనం కొన్న షేర్‌లను బ్రోకర్‌కు అందజేస్తుంది. ఆ బ్రోకర్ వాటిని మనకు అందజేస్తాడు. స్టాక్ ఎక్స్‌ఛేంజ్ ఈ పే ఇన్, పే ఔట్ ప్రతి మూడొవ రోజున వుంటుంది. మనం ఈ రోజు షేర్స్ కొనదలిస్తే బ్రోకరు డబ్బును ఎల్లుండి కల్లా ఎక్స్‌ఛేంజ్‌కు కట్టవలసి వుంటుంది. మనం ఇంతకు మునుపు చెప్పినట్లు ఈ లావాదేవీలకు బ్రోకర్ కొంత కమీషన్ తీసుకుంటారు. ఇది 0.25% నుండి 1% వరకు వుంటుంది.

ప్రైమరీ మార్కెట్ :-

షేర్‌లను రెండు రకాలుగా కొనవచ్చునని ముందు మనం తెలుసుకుని యున్నాం. ప్రైమరీ మార్కెట్‌లో కంపెనీ తన మూలధనము అవసరాల కోసం ప్రజలకు షర్‌లను ఆఫర్ చేస్తుంది. ఈ షేర్ ముఖ విలువ 10 నుండి ఎంతయినా వుండవచ్చు. ఈ ప్రైమరీ మార్కెట్ షేర్స్‌లకోసం ఇన్‌వెస్టర్స్ అప్లై చేసినప్పుడు అప్లై చేసినదానికన్న షేర్స్ తక్కువుగా వుంటే లాటరీ తీసి షేర్‌లను ఇన్‌వెస్టర్స్‌కు కేటాయిస్తారు.

ఇలా కేటాయించబడిన షేర్‌లు కొంతకాలం తర్వాత 40 నుండి 90 రోజులలోపు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అవుతాయి. దానికి సెకండరీ మార్కెట్ అని కూడ అంటారు. సెకండరీ మార్కెట్ కంటే ప్రైమరీ మార్కెట్‌లో లభించే షేర్‌లకు తక్కువ రిస్క్ వుంటుంది. ఉదాహరణకు ఒక ఇన్‌వెస్టర్ ఇన్‌ఫ్ర కంపెనీలో ప్రైమరీ మార్కెట్‌లో 200 షేర్స్ ఎలాట్ అయ్యాయని అనుకుందాం.

40 నుంచి 90 రోజుల్లో 13 లేదా 14 లేదా అంత కంటే ఎక్కువ లిస్ట్ అయ్యే అవకాశం వుంటుంది. చాలా తక్కువ సందర్భాలలో మాత్రమే ముఖ విలువ కంటే తక్కువకు లిష్ట్ కావచ్చు. ఒకవేళ 14 దగ్గర లిస్ట్ అయితే 40 రోజుల్లో 800 రూపాయిల్ని ఆర్జించి పెడుతుంది.

ఆర్థిక సంస్కరణల వలన నిధుల సేకరణ తేలికవడంతో ప్రైమరీ మార్కెట్‌లో కొన్ని కంపెనీలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి వారి డబ్బులును పెట్టుబడి రూపంలో పొందిన సందర్భాలున్నాయి. పబ్లిక్ ఇష్యూలకు అప్లై చేసేటప్పుడు ప్రమోటర్లు వారి యొక్క చరిత్ర కంపెనీలో వారి యొక్క వాటా, వారు ఏరంగంలో కంపెనీను ప్రారంభిస్తున్నారో ఆ ఇష్యూ మద్దతు ఇస్తున్న బ్యాంకర్ల మద్దతు మొదలగు విషయాలు అన్నీ తెలుసుకొని అప్లై చేసేందుకు సిద్ధంకండి. అదేవిధంగా కంపెనీ ప్రోపర్టీస్ మీద ఒక అవగాహన వుండటం మంచిది.

పబ్లిక్ ఇష్యూస్ క్రొత్తగా ప్రారంభించే కంపెనీలు...

వున్న కంపెనీలు ప్రైమరీ మార్కెట్‌కు వచ్చే పబ్లిక్ ఇష్యూస్ సమీక్షలను చదివి ఒక నిర్ణయానికి రావచ్చు.

డిమాట్ & ట్రేడింగ్ ఎకౌంట్:-

ప్రస్తుతం దాదాపు అన్ని కంపెనీలు తమ షేర్‌లను డిమాట్ చేసాయి. డిమాట్ అంటే షేర్‌లను ఎలక్ట్రానిక్ రూపంలో ఉంచడం. మనం షేర్‌లను కొన్నప్పుడు ఆయా షేర్‌లను బ్రోకర్ ద్వారా ఇన్‌వెస్టర్ ఎకౌంట్‌లో వేయడం జరుగుతుంది. ఈ ఎకౌంట్‌ను చూడటం ద్వారా ఏఏ షేర్‌లు మన ఎకౌంట్‌లో వున్నాయో తెలుస్తుంది. ఈ డిమాట్ ఎకౌంట్‌లో మోసాలు జరిగే అవకాశం చాలా తక్కువుగా వుంటుంది. ఈ డిమాట్ సౌకర్యాన్ని పలు బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయి. ఈ డిమాట్ ఎకౌంట్ తెరవాలంటే ముందుగా సేవింగ్స్ ఎకౌంట్ తెరవవలసి వుంటుంది. ఆ తరువాత డిమాట్ ఎకౌంట్ తెరవవలసిన వుంటుంది. ఈ స్కీమ్‌ను అందజేసినందుకు బ్యాంకువారు కొంత ఫీజ్‌ను వసూలు చేస్తారు. ప్రతిసారి షేర్‌లు అమ్మినప్పుడు కొన్నప్పుడు కొంత ఫీ వసూలు చేస్తారు.

స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేసే అంశాలు:

స్టాక్ మార్కెట్‌ను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. దేశంలో రాజకీయ వాతావరణం స్థిరంగా ఉండటం, అంతర్జాతీయ పరిస్థితులు, క్రూడ్ ఆయిల్ (చమురు) ధరలు, యఫ్ ఐఐ (ఫారెన్ ఇన్‌వెష్టర్స్) విదేశీ సంస్థాగత పెట్టుబడి దారులు, మ్యూచ్యువల్ ఫండ్స్ పెట్టుబడులు, ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్స్ యొక్క పనితీరు, ద్రవ్యోల్బణం, కేంద్ర బడ్జెట్, ప్రభుత్వం యొక్క విధి విధానాలు, ద్రవ్యోల్బణం, డాలర్‌తో రూపాయి విలువ, మొదలైన ఎన్నో విషయాలు స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తాయి. వీటి గురించి ముందుగా తెలుసుకుందాం.

1. దేశంలో రాజకీయ స్థిరత్వం :

దేశంలోని రాజకీయ వాతావరణం స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తుది. స్థిరమైన ప్రభుత్వం ఉందా లేక ప్రభుత్వం అస్థిరంగా ఉందా, స్థిరంగా ఉంటే సంస్కరణలను ఎలా అమలు చేస్తున్నాయి మొదలయిన అంశాలు స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు 2008 జూన్‌లో పెట్రో ధరలు పెరగగానే మార్కిస్టులు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటారనే [illegible]

మధ్య నిఫ్టీ 5000 పాయింట్ల క్రిందకు, బి.యస్.ఇ. 15,000 పాయింట్స్ క్రిందకు పడిపోయింది. దీనికి ద్రవ్యోల్బణం, అంతర్జాతీయంగా అమెరికా మార్కెట్స్ నిరాశా జనకంగా కూడా తోడయ్యాయి. ఈ విధంగా మార్కెట్ పడిపోవడానికి పెరగడానికి ఎన్నో కారణాలు దోహదం చేస్తాయి.

2. ప్రపంచ వ్యాప్త పరిస్థితులు :

ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులు అంటే వాతావరణ ప్రపంచ రాజకీయాలు, టెర్రరిజం లాంటి పరిస్థితులు స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ వాతావరణం ఉంటే ఏక్షణానికి ఏమైనా జరగవచ్చని ఇన్‌వెస్టర్స్ షేర్‌లను కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో స్టాక్ మార్కెట్ పడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఆసియన్ మార్కెట్‌లపైన కూడా మన స్టాక్ ఎక్ఛేంజి యొక్క లావా దేవీలు ఆధారపడి ఉంటాయి. అవి బలహీనంగా ఉంటే కూడా వాటి ప్రభావం మన ఎక్ఛేంజీల మీద ఉంటుంది.

3. క్రూడ్ ఆయిల్ (చమురు) ధరలు :

చాలాదేశాల ఆర్థిక వ్యవస్థలు ఈ రోజుల్లో చమురు ధరలమీద బాగా ఆధారపడి ఉంది అంటే ఆశ్చర్యం కలిగించకమానదు. ఉదాహరణకు మనదేశం విదేశీ మారకంలో ఎక్కువ శాతాన్ని అంటే దాదాపు 65% శాతంపైన చమురు దిగుమతి చేసుకోవడానికి ఉపయోగిస్తోంది. దీనితో చమురు ధరలు పెరిగినపుడు మన దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. దిగుమతి చేసుకోవడానికే కొన్ని కోట్ల రూపాయలు ఖర్చవడం వలన అది మిగిలిన పరిశ్రమల మీద ప్రభావం చూపిస్తుంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు మండిపోతున్నాయి. ప్రస్తుతం బారెల్ ధర 135 డాలర్లుగా ఉంది. ఇది ఇంకా పెరగవచ్చని వార్తలు తెలియచేస్తున్నాయి. దీనికి చాలా కారణాలున్నాయి, వాటిలో "ఓపెక్" దేశాలు చమురు ఉత్పత్తిని పెంచకపోవడం, ఇరాక్‌లో పరస్పర దాడుల వలన ఉత్పత్తి తగినంతగా లేకపోవడం, వెనిజులా వంటి దేశాల ఉత్పత్తి వారి దేశాల అవసరాలకే సరిపోవడం వంటి కారణాలవలన బారెల్ ధర ఇంకా పెరుగుతూనే ఉంది. ప్రస్తుత తరుణంలో

చమురు ధరలు తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. దీని వలన క్రూడ్ ఆయిల్ లేదా చమురు ఉత్పత్తుల ఆధారంగా ఉండే కంపెనీల యొక్క లాభాలపై తీవ్ర ప్రభావం చూపించడం జరుగుతుంది.

4. యఫ్.ఐ.ఐ. - విదేశీ సంస్థాగత మదుపు దారులు :

విదేశీ సంస్థాగత మదుపరులు మన స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతూండటం వలన మన స్టాక్ మార్కెట్ అదేవిధంగా బలపడుతోంది. వీరు బాగా పెట్టుబడులు పెట్టినపుడు మార్కెట్స్ పెరగడం, వారు ఆ డబ్బును వెనక్కు తీసుకున్నప్పుడు మార్కెట్లు నెమ్మదిగా పడిపోవడం జరుగుతుంది. యఫ్.ఐ.ఐ.లు కొన్ని వేల కోట్ల రూపాయలను పెట్టుబడుల రూపంలో స్టాక్ మార్కెట్‌లో ఉంచడం వలన మార్పు కూడా అదేవిధంగా ఉంటుంది. ఉదాహరణకు 2008 మే, జూన్‌లో యఫ్.ఐ.ఐ.లు భారీగా తమ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌ను ఉపసంహరించడంతో సెన్సెక్స్ 15,000 పాయింట్స్ దిగువకు చేరుకుంది.

5. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు :

స్టాక్ మార్కెట్‌లో ప్రతీ సంవత్సరం పెరుగుదల కనిపిస్తుండటంతో ప్రజలు మ్యూచువల్ ఫండ్స్ ద్వారా స్టాక్ మార్కెట్‌లో ఎక్కువ పెట్టుబడి పెడుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ అంటే ప్రజల వద్ద నుంచి డబ్బును సమీకరించి స్టాక్ మార్కెట్ నిపుణుల సలహాలతో షేర్‌లలో పెట్టుబడి పెడుతూ ఉంటారు. వాటి మీద వచ్చిన లాభాలను తిరిగి వారికే పంచుతారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం అధికంగానే యున్నా ఆర్థికవృద్ధి కూడా బాగానే ఉంది. స్టాక్ మార్కెట్‌లో మ్యూచువల్ ఫండ్స యొక్క పరిమాణం పెరిగే కొద్దీ స్టాక్ మార్కెట్ కూడా అదే విధంగా పుంజుకునే అవకాశం ఉంటుంది. ఈ విధంగా మ్యూచువల్ ఫండ్స్ స్టాక్ మార్కెట్ పై తమ ప్రభావం చూపిస్తుంటాయి.

6.అంతర్జాతీయ మార్కెట్లు :

అంతర్జాతీయ స్టాక్ మార్కెట్స్ పెరిగినపుడు మన మార్కెట్ పెరగడం, అది తగ్గినపుడు మన మార్కెట్ కూడా తగ్గటం గమనించవచ్చు. డీజోన్స్, నాస్‌డాక్,

హాంకాంగ్ మరియు ఇతర యూరోపియన్ మార్కెట్లను దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. పై వాటితోపాటు కేంద్రబడ్జెట్ ఆశాజనకంగా ఉన్నప్పుడు మార్కెట్ పాజిటివ్‌గా స్పందించడం లేకపోతే నెగిటివ్‌గా స్పందించడం జరుగుతుంది.

స్టాక్ మార్కెట్‌లో తరచుగా ప్రస్తుతం మార్కెట్ బేర్ మార్కెట్ లేదా బుల్ మార్కెట్ ఉంది లాంటివి తరచుగా మనం వింటూ ఉంటాం. మనం వీటిగురించి సవివరంగా ముందు తెలుసుకుందాం. ముందుగా బేర్‌మార్కెట్ గురించి తెలుసుకుందాం. బేర్ మార్కెట్ చాలా నిరాశాజనకంగా ఉంటుంది. ఈ సమయంలో మార్కెట్ జోలికి వెళ్ళేవారు తక్కువగా ఉంటారు. షేర్‌లన్నీ తక్కువ ధరలో ఉంటాయి. ఇక పి/ఇ నిష్పత్తులయితే కనీసస్థాయికి పడిపోతాయి. కొత్తవారు ఇష్యూలకు రావడానికి జంకుతారు. అన్నీ రంగాలు ఒకేలా నెగిటివ్‌గా రియాక్ట్ అవుతుంటాయి. ఒకవేళ మంచి రంగమున్నా అవి కూడా తక్కువధర దగ్గరే ఉంటాయి. అమ్మేవాళ్ళు ఎక్కువగా కొనేవాళ్ళు తక్కువగా ఉంటారు.

ఇక బుల్ మార్కెట్ గురించి చెప్పాలంటే బేర్ మార్కెట్‌కు పూర్తి భిన్నంగా యుంటుంది. మార్కెట్‌లో ఆశాజనకమైన వాతావరణం యుంటుంది. షేర్ ధరలన్నీ పెరుగుతూ ఉంటాయి. కొత్త కొత్త ఇష్యూలు ప్రైమరీ మార్కెట్‌లోకి వస్తుంటాయి. అందరూ షేర్‌లను కొనడానికి ఉత్సాహం చూపిస్తుంటారు. ఫండమెంటల్స్ మంచిగా లేని షేర్స్ కూడా ఎక్కువ ధరలో కోట్ అవుతూ ఉంటాయి.

ఒక సాధారణ ఇన్‌వెస్టర్ ఎప్పుడూ బేర్ మార్కెట్‌లో ధైర్యం చేసి ఫండమెంటల్ స్ట్రాంగ్‌గా ఉన్న కంపెనీ యొక్క షేర్‌లను తక్కువ ధరలో కొని బుల్ మార్కెట్‌లో ఆ షేర్ ధర బాగా పెరిగినపుడు అమ్ముకోవడం మంచిది. దీనికి ధైర్యం, సహనం చాలా అవసరం.

ఏ కంపెనీ షేర్‌లను ఎప్పుడు కొనాలి

మనం స్టాక్ మార్కెట్లలో ఏ షేర్‌లను కొనాలి, అవి ఎప్పుడు కొంటే మంచిది వంటి ప్రశ్నలు ఉదయిస్తాయి. దీనికి ముందుగా మనం కొన్ని విషయాలను గమనించాలి. అవి ఆ కంపెనీ ఏమి చేస్తుంది, ఆ కంపెని ఉత్పత్తి చేసే వస్తువు ఏమిటి? దానికి ప్రస్తుత మార్కెట్‌లో డిమాండ్ ఉందా? ఆ కంపెనీ ఒక్క ఆర్డర్స్,

సేల్స్ ఎలా వున్నాయి? లాభాలు ఎలా ఉన్నాయి? డివిడెండ్, బోనస్ ఇస్తుంది లాంటి విషయాలను గమనించాలి. ఇది ఫండమెంటల్ ఎనాలిసిస్ క్రిందకు వస్తాయి. రెండవది టెక్నికల్ ఎనలైసిస్. ఇందులో ఆ షేర్‌లు గత కొన్ని నెలలుగా; లేదా సంవత్సరాలుగా ఎటువంటి మార్పులకు గురవుతోంది, లాంటి విషయాలు టెక్నికల్ ఎనాలిసిస్ క్రిందకువస్తాయి. ఈ రెండింటిని ఆధారంగా చేసుకుని ఏ కంపెనీ షేర్‌లను ఎప్పుడుకొనాలో నిర్ణయించుకోవచ్చు.

మంచి కంపెనీ షేర్‌లు అంటే!

మంచి షేర్‌లను ఈ క్రింది విషయాలను ఆధారంగా చేసుకుని చాలా వరకు ఎన్నుకోవచ్చు.

1. కంపెనీ యొక్కప్రొడక్ట్‌కుమంచి గిరాకి ఉండాలి :

ప్రస్తుత మార్కెట్లలో మనం కొనుగోలు చేయబోయే కంపెనీ యొక్క షేర్‌ల యొక్క ప్రొడక్ట్స్‌కు మంచి గిరాకీ ఉండాలి. ప్రస్తుతం FMCG, Power, I.T. Textiles, infrastructure, cement మొదలైన రంగాలలో ఒకటై ఉండాలి. ఆ పరిశ్రమకు డిమాండ్ లేకపోతే సహజంగానే షేర్ ధర పెరగకపోవచ్చు. కనీసం మనం ఎన్నుకోబోయే కంపెనీ పరిశ్రమ అప్పుడే బూమ్‌లోకి ప్రవేశిస్తూ ఉండాలి.

2. కంపెనీ చేతిలో ఆర్డర్స్ అదేవిధంగా సేల్స్ ఎక్కువగా ఉండాలి.

ఒక కంపెనీ యొక్క షేర్‌లను కొనేముందు ఆ కంపెనీ యొక్క ఆర్డర్ బుక్ పొజిషన్ చూడటం మంచిది. అయితే అన్ని కంపెనీలకు అడ్వాన్స్ ఆర్డర్‌లు ఉండవు. మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి అప్పటికప్పుడు సప్లై చేసిన కొన్ని కంపెనీలు ఉంటాయి. ఏది ఏమయినా ఏదయినా కంపెనీకి ఆర్డర్‌లు ఎక్కువగా ఉన్నాయని తెలిస్తే ఆ కంపెనీ యొక్క షేర్‌లను కొనుగోలు చేయవచ్చు.

అదేవిధంగా సేల్స్ కూడా ప్రతి సంవత్సరం పెరగుతూ ఉండాలి. సేల్స్ ఏమాత్రం తగ్గినా అది కంపెనీ యొక్క లాభదాయకత మీద ప్రభావం చూపిస్తుంది. కాబట్టి ఆ కంపెనీ యొక్క సేల్స్‌లో కూడా ప్రతి సంవత్సరం వృద్ధి కనిపించాలి.

3. డివిడెండ్ ఇచ్చే కంపెనీయై ఉండాలి :

కంపెనీ యొక్క లాభాలు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉండాలి. దానివలన కంపెనీలకు డివిడెండ్ ఇచ్చే అవకాశం ఉంటుంది. మనం ఎన్నుకోబోయే కంపెనీ ప్రతి సంవత్సరం డివిడెండ్ ఇచ్చేదై ఉంటే మంచిది.

4. మంచి బుక్ వాల్యూ కలిగియుండాలి :

బుక్ వాల్యూ లేదా పుస్తక విలువ ఎక్కువ యుండాలి. కంపెనీ యొక్క రిజర్వ్స్ ఎంత ఎక్కువ ఉంటే అంత మంచిది, అందువలన కంపెనీకి బోనస్‌ని ఇవ్వడానికి వీలు కలుగుతుంది. కాబట్టి బుక్ వాల్యూ అధికంగా యుండాలి.

5. విదేశీ ఇన్‌వెస్టర్స్, మ్యూచువల్ ఫండ్స్ వాటా కంపెనీలో ఎక్కువగా ఉండాలి:

ఏ కంపెనీ యొక్క షేర్స్ అధికంగా మ్యూచువల్ ఫండ్స్ వారివద్ద, విదేశీ ఇన్‌వెస్టర్స్ వద్ద ఉంటాయో ఆ షేర్ ధర పెరిగే అవకాశం ఉంటుంది. FIIs మ్యూచువల్ ఫండ్స్ వారు ఆ కంపెనీ పనితీరు గురించి కూలంకషంగా పరిశోధించిన తరువాత మాత్రమే కొంటారు. అందువలన అటువంటి షేర్‌లను మనం కూడ కొనుగోలు చేయవచ్చు.

అదేవిధంగా ప్రమోటర్ వాటా ఎక్కువ ఉన్నప్పుడు కూడా ఆ కంపెనీ యొక్క షేర్‌ను కొనుగోలు చేయవచ్చు. ఎక్కువ వాటా ఉండటం వలన ఆ కంపెనీ పట్ల ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేస్తారు. అదే తక్కువ వాటా ఉంటే అంత శ్రద్ధను చూపించకపోవచ్చు.

6. లావాదేవీలు (వాల్యూమ్స్) అధిక సంఖ్యలో జరుగుతుండాలి :

షేర్‌లను మార్కెట్‌లో కొనాలన్నా అమ్ముకోవాలన్నా ఎక్కువ లావాదేవీలు జరగాలి. రోజుకు కనీసం లక్ష షేర్లయినా మారుతుండాలి. దానివలన షేర్‌కు లిక్విడిటీ ఉంటుంది. లావాదేవీలు జరగని షేర్స్‌లను అమ్ముకోవడం కష్టం. అంతేకాక లావాదేవీలు ఎక్కువ లేనప్పుడు ఆ షేర్‌లను మంచి రేటులో అమ్ముకోవడం కష్టం. అందువలన షేర్‌లను కొనుగోలు చేసేటపుడు లావాదేవీలు ఏవిధంగా జరుగుతున్నాయో చూడటం తప్పనిసరి. దీనితోపాటు ఆయా షేర్‌లలో ఎన్ని డెలివరీలు

జరుగుతున్నాయి, ఏ షేర్‌లు స్ప్రెడ్ అప్‌లు జరుగుతున్నాయో గమనించవలసి యుంటుంది. డెలివరీలు ఏ షేర్స్‌లో ఎక్కువ జరుగుతాయో ఆ షేర్లలో ఆపరేటర్స్ పొజిషన్స్ తీసుకుంటున్నట్లుగా చెప్పవచ్చు. ఈ షేర్లు త్వరగా పెరిగే అవకాశం ఉంటాయి.

1. కంపెనీ షేర్స్ లేదా ఎటువంటి షేర్స్ కొంటే మంచిది ?

1. లిక్విడిటి : లిక్విడిటీ అంటే ఆ కంపెనీ యొక్క షేర్స్‌లో కొనుగోళ్ళు అమ్మకాలు ఎక్కువగా జరుగుతూ ఉండాలి. మనం మన షేర్స్‌ను మార్కెట్‌లో అమ్మడానికి పెట్టినపుడు తేలికగా అమ్ముడు పోయేటట్లుగా ఉండాలి. ఎంత ఎక్కువ స్థాయిలో లావాదేవీలు జరిగితే అంతగా లిక్విడిటీ ఉన్నట్లు భావించవచ్చు. లిక్విడిటి ఎక్కువగా ఉన్న షేర్స్ వెంటనే అమ్ముడవుతాయి. లిక్విడిటీ లేని షేర్స్ త్వరగా అమ్ముడుపోవు. ఒక కంపెనీ యొక్క షేర్స్‌కు లక్షకు పైన లావాదేవీలు జరుగుతుంటే వాటిని మంచి లిక్విడిటీ ఉన్న షేర్స్‌గా భావించవచ్చు. అయితే స్టాక్ మార్కెట్‌లో క్రాష్ వచ్చి నపుడు, మార్కెట్ బూమ్‌లో ఉన్నప్పుడు ఈ లావాదేవీల సంఖ్యలో తేడా ఉండవచ్చు. బూమ్‌లో ఉన్నప్పుడు లక్షకుపైగా షేర్స్ లావాదేవీలు, క్రాష్‌లో ఉన్నప్పుడు 25,000 లావాదేవీలు జరిగే షేర్స్‌కు మంచి లిక్విడిటీ ఉన్నట్లుగా చెప్పవచ్చు. ఈ లిక్విడిటీ ఎంత ఉందనే విషయాన్ని తెలుసుకోవలంటే వెబ్‌సైట్స్ వంటివి చూడటం ద్వారా, వార్తా పత్రికలలో షేర్ యొక్క ధర ప్రక్కనే ఈ లావాదేవీల సంఖ్యను చూడవచ్చు.

షేర్లు - విశ్లేషణ :

ఏదయినా ఒక కంపెనీ షేర్స్ కొందామని నిర్ణయించుకున్నాక అది సరైన ధరకు కొనడం లేదా అమ్మడం చాలా ముఖ్యం. సమస్య ఏమిటంటే ఎవ్వరూ కూడా ఈ షేర్‌కు ఇదే అత్యంత తక్కువ ధర అని లేదా అత్యంత ఎక్కువ ధర అని ఎవ్వరూ చెప్పలేరు. కాబట్టి మనం దాన్ని జాగ్రత్తగా విశ్లేషించి సాధ్యమైనంత మంచి ధరకు కొనడమో లేక అమ్మడమో చేయాలి. అలా చేయాలంటే ముందుగా మనకు ఆ కంపెనీ మీద చక్కని అవగాహన కలిగి యుండాలి. దీనికి మనం కొన్ని పద్ధతుల ద్వారా విశ్లేషించి నిర్ణయం తీసుకోవచ్చు. అవి

1. ఫండమెంటల్స్‌ను ఆధారంగా చేసుకుని చేసే విశ్లేషణ :

1. ఇ.పియస్.
2. పి.ఇ. నిష్పత్తి
3. డివిడెండ్
4. బుక్ వాల్యూ

2. టెక్నికల్స్‌ను ఆధారంగా చేసుకొని చేసే విశ్లేషణ :

ముందుగా ఫండమెంటల్స్‌ను ఆధారంగా చేసే విశ్లేషణ గురించి వివరంగా తెలుసుకుందాం.

1. ఇ.పి.యస్ - ఎర్నింగ్ ఫర్ షేర్ అంటే ప్రతీ ఒక్క షేర్ మీద వచ్చే రాబడి.

ప్రతి ఒక్క ముఖవిలువగల షేర్ మీద ఎంత ఆదాయం వస్తుందో ఇపియస్ తెలియచేస్తుంది. అంటే కంపెనీకి ఒక సంవత్సరకాలంలో వచ్చే రాబడిని కనుక్కోవడానికి ఈ ఇపియస్ ఉపయోగపడుతుంది.

కంపెనీకి ఒక సంవత్సరంలో వచ్చిన మొత్తం లాభాన్ని కంపెనీలో షేర్స్ సంఖ్యతో భాగిస్తే (ఇపియస్) ప్రతి ఒక్క షేర్ మీద వచ్చే రాబడి వస్తుంది.

2. డివిడెండ్ :

కంపెనీ తనకు వచ్చిన లాభాలలో కొంత భాగాన్ని వాటాదారులకు పంచుతుంది. అలా పంచబడిన వాటినే డివిడెండ్ అంటారు. ఇక్కడ ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే డివిడెండ్ ఎప్పుడూ ప్రతి షేర్ యొక్క ముఖ విలువ మీద మాత్రమే ప్రకటిస్తారు. ఈ డివిడెండ్ ఎంత ఇవ్వాలి అనేది ఆ కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ యొక్క నిర్ణయం మీద ఆధారపడియుంటుంది. కంపెనీకు ఒక షేర్ మీద వచ్చే పూర్తి రాబడిని డివిడెండ్‌గా ప్రకటించరు. కంపెనీ విస్తరణ, భవిష్యత్ అవసరాల కోసం కొంత భాగాన్ని రిజర్వ్ లోకి మళ్ళిస్తారు. ఉదాహరణకు ఒక్క ముఖ విలువగల షేర్‌కు 10 రూపాయలు ఇపియస్ అనుకుంటే 6 రూ.లు డివిడెండ్‌గా ప్రకటించవచ్చు, మిగతా 4 రూ.లను రిజర్వ్‌లోకి మళ్ళించవచ్చు.

లాభం వచ్చే అన్ని కంపెనీలు డివిడెండ్లు ప్రకటించాలి అనే రూల్ ఏమీలేదు. ముందు చెప్పినట్లుగా ఇది ఆ కంపెనీ డైరెక్టర్స్ యొక్క నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 20% డివిడెండ్ ఇచ్చే కంపెనీలను మంచి కంపెనీలుగా పేర్కొనవచ్చు. సహజంగానే నష్టాలు వచ్చే కంపెనీలు ఎటువంటి డివిడెండ్లు ప్రకటించవు.

3. బుక్ వాల్యూ :

కంపెనీ ఒక్క మూలధనాన్ని దాని రిజర్వ్ కలిపి, ఆ కంపెనీలోయున్న షేర్స్‌తో భాగిస్తే బుక్ వాల్యూ వస్తుంది.

$$\text{బుక్ వాల్యూ} = \frac{\text{మూలధనం + రిజర్వ్స్}}{\text{కంపెనీలో షేర్‌ల సంఖ్య}}$$

బుక్ వాల్యూ ఎంత ఎక్కువ ఉంటే రిజర్వులు ఆ కంపెనీలో బాగా ఉన్నాయని అర్థం చేసుకోవచ్చు. బుక్ వాల్యూ కన్నా ముఖ విలువ తక్కువగా యుంటే ఆ కంపెనీ నష్టాలలో ఉన్నదని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే కొత్తగా ప్రారంభమైన కంపెనీలకు రిజర్వ్ ఉండవు కాబట్టి బుక్ వాల్యూ దాదాపు ముఖ విలువ అంతే ఉంటుందని గమనించాలి. బుక్ వాల్యూ ముఖ్యంగా ఒక కంపెనీ యొక్క నిధుల విలువ తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

4. పి.ఇ. నిష్పత్తి :

ఒక కంపెనీ యొక్క షేర్‌ను మనం కొన్నప్పుడు అ ఎన్ని సంవత్సరాలలో మనం షేర్స్ రుసుంతో పెట్టే పెట్టుబడిని రాబడుతుందో తెలియచేస్తుంది.

$$\text{పి.ఇ. నిష్పత్తి} = \frac{\text{షేర్ మార్కెట్ ధర}}{\text{ఒక్కో షేర్ మీద వచ్చే రాబడి}}$$

ఇంతకుముందు ఫండమెంటల్స్ ఎనాలిసిస్ గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు టెక్నికల్ ఎనాలిసిస్ గురించి తెలుసుకుందాం. టెక్నికల్ ఎనాలిస్ ఎక్కువగా స్పెక్యులేటర్స్ చేస్తూ ఉంటారు. టెక్నికల్ ఎనలిస్ట్ కంపెనీ ఫండమెంటల్స్ మీద కన్నా ఆ షేర్ యొక్క ధర, వాల్యూమ్స్, ఛార్టులు మొదలగు వాటి మీద ఎక్కువగా ఆధారపడతాడు. ఈ టెక్నికల్ ఎనాలిసిస్‌లో ఉన్న ప్రధాన సమస్య ఏమిటంటే రిస్క్

అధికంగా ఉంటుంది. షేర్‌ల యొక్క ధరలు పెరగడానికి ఎంత అవకాశం ఉంటుందో పడిపోవడానికి కూడా అంతే అవకాశం ఉంటుంది. ఈ టెక్నికల్ ఎనలైసిస్‌లో రకరకాల పద్ధతులను అనుసరిస్తారు. వాటి గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

1. ఒక కంపెనీ యొక్క షేర్‌లో భారీగా లావాదేవీలు జరుగుతుంటే ఆ షేర్‌ను టెక్నికల్ ఎనలిస్ట్ పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుంది. రెండో పద్ధతిలో ఒక షేర్ యొక్క అత్యధిక ధర మరియు అత్యల్ప ధరను ఆధారంగా చేసుకుని టెక్నికల్ ఎనలిస్ట్ నిర్ణయం తీసుకుంటాడు. ఉదాహరణకు రిలయన్స్ క్యాఇటల్ 52 వారాల గర్నిధర --------, అదే 52 వారాల కనిష్ఠ ధర ---- వీటిని ఆధారంగా చేసుకుని నిర్ణయాలు తీసుకుంటాడు. అదేవిధంగా సరాసరి ధరను బట్టి కూడా టెక్నికల్ ఎనలిస్ట్ నిర్ణయం తీసుకుంటాడు.

షేర్‌లను ఎప్పుడు కొంటే (లేదా) అమ్మితే మంచిది :

ఇప్పటివరకు మనం ఫండమెంటల్స్, టెక్నికల్ విశ్లేషణల గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు ఏ సమయంలో షేర్స్ కొంటే, లేకపోతే అమ్మితే మంచి లాభం మిగులుతుందో తెలుసుకుందాం.

ముందుగా మనం షేర్‌లను దీర్ఘకాలం వ్యూహంతోమా కొంటున్నా లేక స్వల్పకాల వ్యూహంతో కొంటున్నామా అన్నది చాలా ముఖ్యం.

మంచి కంపెనీ షేర్‌లను ఎన్నుకొనేటపుడు పరిగణించవలసిన విషయాలు :

1. మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునే షేర్‌లను ఎన్నుకోవాలి. మార్కెట్ బాగా పెరిగినపుడు అన్ని కంపెనీల షేర్‌లు అదే ఊపులో పెరగడం మనం గమనిస్తుంటాం, కాని మార్కెట్ పడిపోయినపుడు కూడా ఆటుపోట్లను తట్టుకుని స్థిరంగా లేదా నష్టాల బారిన పడుండా ఉండే షేర్‌లను ఎన్నుకోవడం చాలా అవసరం. మొన్న జూన్‌లో మార్కెట్ పడినపుడు కొన్ని వేల కోట్లు హరించుకుపోయాయి. అలాంటి సమయంలో కూడా నిలదొక్కుకునే షేర్‌లను మన పోర్ట్‌ఫోలియోలో ఉంచుకోవాలి. ఇందువలన తక్కువ నష్టాలతోనే బయటపడే అవకాశం ఉంటుంది.

2. కంపెనీలో సరిపడినంత వర్కింగ్ క్యాపిటల్, తక్కువ అప్పులు ఉండాలి.

కంపెనీ మొదలు పెట్టిన తరువాత దానిని సమర్థవంతంగా నడపడానికి వర్కింగ్ క్యాపిటల్ చాలా ముఖ్యం. తగినంత క్యాపిటల్ లేనివారు చిన్న చిన్న వాటికోసం బ్యాంక్‌లవద్దకు అప్పులకోసం వెళ్ళవలసియుంటుంది. దాని వలన దానికి వచ్చే లాభంలో చాలావరకు వడ్డీలకే వెళ్ళిపోతుంది. కాబట్టి తగినంత వర్కింగ్ క్యాపిటల్, అదేవిధంగా తక్కువ అప్పులు కలిగి యుండటం చాలా ముఖ్యం.

3. కంపెనీ ఆర్డర్స్, సేల్స్ గమనించండి :

మనం ఏదయినా కంపెనీ యొక్క షేర్స్ కొనేటపుడు అది ఏ వస్తువును ఉత్పత్తి చేస్తుందో ఆ ఉత్తత్తి చేసిన వస్తువుకు తగినంత డిమాండ్ ఉన్నదో లేదో గమనించాలి. ఆయా వస్తువులకు మంచి డిమాండ్ ఉంటే సహజంగానే వాటికి ఆర్డర్స్ కూడా బాగానే ఉండే అవకాశం ఉంటుంది. ఆర్డర్‌లు లేని కంపెనీలు తాము ఉత్పత్తి చేసిన వస్తువులకు గిరాకీని వెతుక్కోవలసి యుంటుంది.

అదేవిధంగా కంపెనీ సేల్స్ ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉండాలి. కంపెనీ సేల్స్ కంపెనీ యొక్క లాభం మీద అత్యంత ప్రభావాన్ని చూపిస్తాయి. కంపెనీ యొక్క సేల్స్ గత మూడు నెలలకు లేదా ఆరు నెలలు లేదా సంవత్సరానికి కాకుండా కనీసం మూడు సం॥లుగా గమనించాలి.

కొంతమంది ప్రమోటర్స్ ఆర్డర్స్ [illegible]పోయినా ఉన్నట్లుగా చూపిస్తూ అదేవిధంగా సేల్స్ అద్భుతంగా ఉన్నట్లు చూపించి షేర్ ప్రైస్‌ను ఉండవలసినదానికన్నా ఎక్కువ 'కోట్' అయ్యేటట్లుగా చేస్తారు. ఇటువంటి వాటిని కూడా జాగ్రత్తగా గమనించవలసి యుంటుంది. కొన్ని కంపెనీల ఆర్డర్స్, సేల్స్ అద్భుతంగా ఉన్నా ఖర్చులు వడ్డీలు ఎక్కువగా యుంటే కంపెనీ యొక్క లాభాల శాతం చాలా తక్కువయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి మనం కంపెనీ ఆర్డర్స్, సేల్స్‌తో పాటు ఖర్చులు, వడ్డీలు, తరుగుదల మొదలగు అంశాల్ని పరిగణనలోకి తీసుకోవలసి యుంటుంది.

4. ప్రమోటర్స్ వద్ద ఉండే వాటా కన్నా ప్రజల వద్ద ఎక్కువ షేర్స్ ఉన్నపుడు ఆ షేర్స్ పడిపోయే అవకాశం ఎక్కువ. ప్రమోటర్స్ దగ్గరకంటే ప్రజల వద్ద ఎక్కువ షేర్స్ ఉంటే స్టాక్ మార్కెట్ క్రాష్ అయినపుడు మార్కెట్ ఇంకా పడిపోతుందేమోనన్న భయంతో ఒకేసారి అమ్మకానికి పెట్టడం జరుగుతూ ఉంటుంది. అందువలన ఆ

షేర్ ధర బాగా నష్టపోయే అవకాశం ఉంటుంది. ప్రమోటర్స్ దగ్గర వాటా ఎక్కువ ఉన్నప్పుడు ఆ షేర్స్ నష్టపోయే అవకాశం తక్కువగా ఉంటుంది. ఈ విధంగా ప్రమోటర్స్ వాటా ఎక్కువ యున్న కంపెనీ షేర్స్ కొనడం ద్వారా కొంతవరకు సురక్షితంగా ఉండవచ్చు.

మనకు వీటి గురించి తెలుసుకోవాలంటే "షేర్ హోల్డింగ్ పాట్రన్" అలాగే "ఇండియన్ పబ్లిక్" వాటా మొదలైన విషయాలు గమనించవలసి యుంటుంది. ఈ విషయాలన్నీ స్టాక్ మార్కెట్ కు సంబంధించిన వెబ్‌సైట్స్, వార్తా పత్రికలు ద్వారా లభ్యమవుతాయి. ఈ పుస్తకం చివరలో వెబ్‌సైట్స్ పేర్లు, పత్రికల పేర్లు ఇవ్వబడ్డాయి. గమనించగలరు.

షేర్స్‌లో ప్రమోటర్స్ తమ వాటా పెంచుకుంటుంటే మనం ఆ షేర్స్‌ను తప్పక కొనుగోలు చేయవచ్చు. ప్రమోటర్స్ తన వాటాను పెంచుకుంటున్నాడు అంటే త్వరలో బాగా లాభాలను ఆర్జించే అవకాశం ఉందని భావించవచ్చు. ప్రమోటర్స్ తమ వద్ద ఉన్న వాటాను అమ్ముతుంటే అటువంటి కంపెనీ యొక్క షేర్‌లను కొనకపోవడం ఉత్తమం. ఏ ప్రమోటర్స్ అయినా తన వాటాను పెంచుకున్నా, తగ్గించుకున్నా ఆ విషయాన్ని బియస్ఇ కు తెలియచేవలసి యుంటుంది. ఈ విషయాన్ని బియస్ఇ తన యొక్క website www.bscindia.com లో ప్రకటిస్తుంది.

5. FIIs, Mutual funds ఏదైనా కంపెనీ షేర్‌లో భారీగా పెట్టుబడులు పెట్టినపుడు, స్టాక్ మార్కెట్‌లో FIIs లేదా మ్యూచువల్ ఫండ్స్ వారు బారీగా అంతే లక్షల సంఖ్యలో కంపెనీ యొక్క షేర్స్ కొనుగోలు చేస్తే ఆయా షేర్స్ మార్కెట్‌లోపెరగడం గమనించవచ్చు. అదే విధంగా FIIs తమ పెట్టుబడులను స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నా మార్కెట్ భారీగా పడే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు 2008 మే, జూన్‌లో తమ పెట్టుబడులను ఇండియన్ స్టాక్ మార్కెట్‌తోపాటు అన్ని ఏషియన్ మార్కెట్‌ల నుంచి ఎక్కువగా ఉపసంహరించుకోవడంతో షేర్ మార్కెట్ 15,000 పాయింట్ల దిగువకు పడిపోవడం గమనించవచ్చు. కాబట్టి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టేటపుడు ఇటువంటి విషయాలను గమనించడం చాలా ముఖ్యం.

6. డెలివరీ పొజిషన్‌ను బట్టి షేర్ గురించి తెలుసుకునే అవకాశం :

డెలివరీ పర్సంటేజిలను బట్టి కూడా కొంతవరకు ఆ షేర్ యొక్క పెరుగుదల లేక తగ్గుదలను గమనించవచ్చు. దీర్ఘకాలం కోసం ఇన్‌వెస్టర్ నగదుతో షేర్‌లను కొంటుంటే ఆ షేర్ పెరిగే అవకాశం ఉందని అర్థం చేసుకోవచ్చు. కాబట్టి షేర్స్‌ను కొనేముందు డెలివరీ పొజిషన్స్‌ను గనించవలసి యుంటుంది. అయితే ఇక్కడ పూర్తిగా డెలివరీ పొజిషన్స్ మీదేకాక మిగతా విషయాలను కూడా పరిగణలోనికి తీసుకుని ఆ కంపెనీ యొక్క షేర్స్‌ను కొనుగోలు చేయవలసి యుంటుంది.

7. ఏదయినా కంపెనీ ఇతర కంపెనీలను టేకోవర్ చేస్తుంటే...

ఈ మధ్య కాలంలో ఒక కంపెనీ వేరొక కంపెనీని టేకోవర్ చేస్తుందన్న వార్తలు రాగానే టేకోవర్ చేసే కంపెనీ యొక్క షేర్ ధర తగ్గటం, చేయబోయే కంపెనీ యొక్క షేర్ ధర పెరగడం మనం గమనించవచ్చు.

ఒక కంపెనీ ఇంకొక కంపెనీని టేకోవర్ చేయడం వలన, టేకోవర్ చేసిన కంపెనీకి లాభనష్టాలు రెండూ ఉంటాయి. సహజంగా టేకోవర్ చేయబడే కంపెనీ యొక్క షేర్‌లు విలువ పెరుగుతుంటాయి. ఇక టేకోవర్ చేసిన కంపెనీ విషయానికి వస్తే టేకోవర్ చేయబడిన కంపెనీ యొక్క బిల్డింగ్స్, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఉండటంతో కొత్తగా నిర్మాణాలు చేపట్టవలసిన వసరం లేదు. అలాగే టేకోవర్ చేయబడిన కంపెనీల యొక్క భూమి విలువ ఎక్కువగా ఉండటంతో కంపెనీలకు మంచి లాభం ఒనగూరుతుంది. నష్టం విషయానికి వస్తే ఒక పెద్ద కంపెనీ నష్టాలలో ఉన్న ఒక చిన్న కంపెనీని టేకోవర్ చేస్తే అది పెద్ద కంపెనీ యొక్క లాభాల మీద తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఫలితంగా కొంత కాలం వరకు కంపెనీ నష్టాలో చిక్కుకునే అవకాశం కూడా ఉంటుంది. ఉదాహరణకు ఇండియా సిమెంట్, విష్ణు సిమెంట్స్, రవి సిమెంట్స్‌ను టేకోవర్ చేసినపుడు ఇండియా సిమెంట్స్ రెండు సంవత్సరాలు నష్టాలలోకి వెళ్ళడం మనం గమనించవచ్చు. ఆయా కంపెనీలను టేకోవర్ చేయడానికి అయిన అప్పును తీర్చడానికి దాని లాభాలు హరించుకుపోయాయి.

ఇంకొక ఉదాహరణ చెప్పుకోవాలంటే ఎఇర్‌టెల్ ఒక ఆఫ్రికన్ కంపెనీ ని టేకోవర్ చేస్తుందన్న వార్తలు రాగానే ఎయిర్‌టెల్ యొక్క షేర్ ధర తగ్గడం

ప్రారంభమయింది. మరల ఎయిర్‌టెల్ ఆ కంపెనీను టేకోవర్ చేయట్లేదన్న వార్తలతో మరల దాని షేర్ ధర యథాస్థితికి చేరుకుంది.

టేకోవర్ చేయబడిన కంపెనీ ఈక్విటీ టేకోవర్ చేసిన కంపెనీ ఈక్విటీ కలవడంతో ఆ కంపెనీ యొక్క ఈక్విటీ బాగా పెరుగుతుంది. ఆ పెరిగిన ఈక్విటీకు తగ్గట్లుగా కంపెనీ లాభాలు పెరగకపోతే షేర్ ధరలో కూడా మార్పు వస్తుంది. ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే టేకోవర్ చేసిన కంపెనీ ఏ నిష్పత్తిలో తమ కంపెనీ షేర్‌లు కోట్ చేస్తుందో గమనించాలి. అలా చేయడం వలన ఆ కంపెనీ యొక్క షేర్స్ ఉన్న వారికి లాభం కలుగుతుందా లేదా అన్నది తెలుస్తుంది. టేకోవర్ చేస్తుందని తెలియగానే షేర్‌లు కొనుగోలు చేయబోయే ముందు తొందరపడకుండా జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవలసి యుంటుంది.

8. డివిడెండ్ వైల్డ్ రేషియో :

ఏదయినా కంపెనీ డివిడెండ్‌ను దాని షేర్స్‌తో భాగిస్తే వచ్చేదాన్ని డివిడెండ్ ఈల్డ్ రేషియో అంటారు.

9. షేర్స్‌లో సీలింగ్ సర్క్యూట్ తగ్గించినా లేక 'టి' గ్రూపులో ఉంచితే... కొన్ని కంపెనీల యొక్క పనితీరు, షేర్స్ ఫండమెంట్స్ ఏమాత్రం బాగోలేక పోయినా ఒకోసారి 15%, 20% పెరగడంతో ఇన్‌వెష్టర్స్ ఆ షేర్ ఇంకా పెరుగుతుందేమోనని దానిని కొనడానికి సిద్ధపడతారు. ఆ సమయంలో ఆ షేర్ ఎన్నడు లేనంత హెచ్చు స్థాయికి చేరుతుంది. ఇలా ఈ కంపెనీ యొక్క పని తీరు బాగాలేకున్నా ఆ షేర్స్‌ను హెచ్చుస్థాయికి చేర్చేందుకు కొంతమంది ఆపరేటర్స్ మానిప్లేట్ చేస్తూ ఉంటారు. ఈ ఆపరేటర్స్ చాలా తక్కువ ధరలో ఈ షేర్స్ కొని సమయం వచ్చాక రేటు బాగా పెరగగానే వెంటనే అమ్మేయడానికి ప్రయత్నిస్తారు. వాటివలన సామాన్య ఇన్‌వెస్టర్స్ బాగా నష్టం పొందుతారు.

ఇటువంటివి జరగకుండా ఉండటానికి బియస్ఇ కొన్ని రూల్స్ & రెగ్యులైజేషన్స్ పెట్టడం జరిగింది. ఉదాహరణకు ఏ షేర్ అయినా వరుసగా రెండురోజులపాటు 20% ఎగువ పరిమితిలో ఉంటే (అప్పర్ సర్క్యూట్) తరువాత రోజునుంచి దానిని అప్పర్ సర్క్యూట్‌లో 10% ఉంచుతారు. అక్కడకూడా రెండు

రోజులు వరుసగా 10% ఎగువ పరిమితి దాటితే దానిని 5% అప్పర్ సర్క్యూట్ వద్ద నియంత్రిస్తారు. ఈ విధంగా ఫండమెంటల్స్ లేని షేర్‌లలో ఎక్కువ స్పెక్యులేషన్ జరుగుతుంటే దాని 'టి' గ్రూప్‌లో ఉంచుతారు లేక దిగువ స్థాయి పరిమితిని విధిస్తారు.

స్టాక్ మార్కెట్‌లో నష్టపోవడానికి గల కారణాలు :

ఇప్పుడు మనం స్టాక్ మార్కెట్‌లో ఎక్కువమంది నష్టపోవడానికి గల కారణాలు విశ్లేషిద్దాం. స్టాక్ మార్కెట్‌లో తప్పనిసరిగా స్టాప్ లాస్ పాయింట్ పాయింట్స్ ఫిక్స్ చేసుకోకపోవడం, లాభాలు వస్తాయన్న అత్యాసతో ఎక్కువగా ట్రేడ్ చేయడం, మార్కెట్స్ పెరుగుతున్నా షేర్స్ అమ్మకపోవడం, నష్టాలను అదే పనిగా యావరేజ్ చేయడం, పెట్టుకున్న లిమిట్ కంటే ఎక్కువ షేర్స్‌లను కొనడం వంటి కారణాల వలన నష్టపోవడం జరుగుతుంది.

సమయం ఎక్కువ కేటాయించలేని ఒక సాధారణ ఇన్‌వెస్టర్ తప్పనిసరిగా స్టాప్ లాస్ పాయింట్‌ని ఫిక్స్ చేసుకోవాలి. బుల్ మార్కెట్‌లో షేర్స్ ఇంకా పెరుగుతాయేమోనన్న ఆశతో అమ్మకపోవడం, బేర్ మార్కెట్లలో షేర్ ధర పడిపోతున్నకొద్దీ మరల తిరిగి కొంటూ మరిన్ని నష్టాలను తెచ్చుకోవడం జరుగుతుంది.

ఇండియన్ స్టాక్ మార్కెట్లో మైలు రాళ్ళను ఒక్కసారి గమనిద్దాం :

1000 – జులై 25, 1990న సెన్సెక్స్ మొదటిసారిగా 1000 పాయింట్లను దాటింది. మంచి కార్పోరేట్ రిజల్ట్స్, ఋతుపవనాలు దీనికి దోహదం చేసాయి.

2000 – జనవరి 15, 1992న సెన్సెక్స్ 2000 పాయింట్లను దాటింది. అప్పటి ఫైనాన్స్ మినిష్టర్ మన్‌మోహన్‌సింగ్ తీసుకున్న సరళీకృత ఆర్థిక విధానాలు సెన్సెక్స్ 2000– పాయింట్లను దాటడానికి దోహదపడ్డాయి.

3000 – ఫిబ్రవరి 29, 1992న సెన్సెక్స్ 3000 పాయింట్స్‌ను దాటింది. మార్కెట్ ఫ్రెండ్లీ బడ్జెటను అప్పటి ఫైనాన్స్ మినిస్టర్ మాన్ మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టడంతో సెన్సెక్స్ 3,000 పాయింట్లను అధిగమించింది.

4000 – మార్చి 30, 1992న సెన్సెక్స్ 4,000 మార్కును దాటింది.

5000 – అక్టోబర్ 8, 1999న సెన్సెక్స్ 5,000 మార్కును దాటింది.

6000 – ఫిబ్రవరి 11, 2000న సెన్సెక్ 6,000 మార్కును దాటింది.

7000 – జూన్ 20, 2005న సెన్సెక్ 7,000 మార్కును దాటింది.

8000 – సెప్టెంబర్ 8, 2005 న సెన్సెక్ 8,000 మార్కును దాటింది.

9000 – నవంబరు 28, 2005న సెన్సెక్ 9,000 మార్కును దాటింది.

10,000 – ఫిబ్రవరి 6, 2006న సెన్సెక్స్ మొదటిసారిగా 10,000 పాయింట్లను అధిగమించింది.

11,000 – మార్చి 21, 2006న సెన్సెక్స్ 11,000 పాయింట్లను అధిగమించిది.

12,000 – ఏప్రిల్ 20, 2006న సెన్సెక్స్ 12,000 పాయింట్లను అధిగమించిది.

13,000 – అక్టోబరు 30, 2006న సెన్సెక్స్ 13,000 పాయింట్లను అధిగమించిది.

14,000 – డిసెంబరు, 5, 2006న సెన్సెక్స్ 14,000 పాయింట్లను అధిగమించిది.

15,000 – జులై 6, 2007న సెన్సెక్స్ 15,000 పాయింట్లను దాటింది. సెన్సెక్స్ 14,000 నుంచి 15,000 కు ఏడు నెలలో చేరుకుంది.

16,000 – సెప్టెంబరు 19, 2007న సెన్సెక్‌కస 16,000 మార్క్ ను అధిగమించింది. నిఫ్టీ కూడా 4700 పాయింట్లను చేరింది.

17,000 – సెప్టెంబరు 26, 2007న సెన్సెక్స్ 17,000 పాయింట్లను అధిగమించింది.

18,000 – అక్టోబర్ 9, 2007న సెన్సెక్స్ 18,000 మార్కును దాటింది.

19,000 – అక్టోబర్ 15, 2007న సెన్సెక్స్ 19,000 మార్కును అధిగమించింది.

20,000 – అక్టోబరు 29, 2007న సెన్సెక్స్ 20,000 పాయింట్లను అధిగమించింది. యన్‌యస్.ఇ. నిఫ్టీ కూడా 5,922 పాయింట్స్‌కు చేరుకుంది.

21,000 – జనవరి 8, 2008న సెన్సెక్స్21,000 మార్కును దాటింది. FIIs ప్రాఫిట్ బుక్ చేసుకోవడంతో మరల 21,000 మార్క్ కిందకు పడిపోయింది.

మంచి పోర్ట్ ఫోలియో అంటే!

ఒక ఇన్‌వెస్టర్ తన దగ్గరయున్న పరిమితమైన డబ్బుతో ఏఏ కంపెనీల షేర్స్ ఎంచుకోవాలో, ఎన్ని షేర్‌లు కొనుగోలు చేసి ఉంచుకోవాలో జాగ్రత్తగా ఆలోచించి చేసే ప్రక్రియను పోర్ట్ ఫోలియో ఏర్పరుచుకోవడం అంటారు.

మంచి ఇన్‌వెస్టర్ ఎప్పుడూ తన వద్ద ఏఏ షేర్స్ ఎంతకాలం, తన దగ్గర ఉంచుకోవాలో నిర్ణయించుకోగలుగుతాడు.

మంచి పోర్ట్ ఫోలియో యొక్క లక్షణాలు ఏమిటంటే అ పెట్టే పెట్టుబడిని సురక్షితంగా ఉంచగలగాలి. బేది మార్కెట్‌లో కూడా మన పెట్టుబడికి ఢోకా ఉండదు అన్న భరోసా ఇవ్వగలగాలి. అంతేకాక అది డివిడెండ్ రూపంలో ఆదాయాన్ని ఆర్జించగలగాలి. వాల్యూమ్స్ ఎక్కువగా యుండే విధంగా వుందని అందువలన ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదుగా మార్చుకునే అవకాశం యుంటుంది. వీటితోపాటు మన పెట్టుబడి వృద్ధి జరగాలి. ఈ లక్షణాలన్నీ యున్న మంచి పోర్ట్‌ఫోలియోను మనం రూపొందించాలంటే మనం కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసి యుంటుంది. అవి

1. ఫండమెంటల్స్ స్ట్రాంగ్‌గా ఉన్న కంపెనీలను మాత్రమే ఎంచుకోండి. ఫండమెంటల్స్ స్ట్రాంగ్‌గా లేని షేర్స్ జోలికి వెళ్ళకపోవడమే మంచిది.
2. అత్యాశ పనికి రాదు. ఒక కంపెనీ యొక్క షేర్‌లలో 50 లేదా 100 శాతంపైన లాభం రాగానే దానిని అమ్మివేసి లాభం పొందండి.

3. ఒకే రంగానికి చెందిన షేర్లలో మొత్తం పెట్టుబడిని పెట్టకండి. అదేవిధంగా విభిన్న పరిశ్రమలను ఎంచుకోండి.
4. దీర్ఘకాల దృష్టితో షేర్లను కొనుగోలు చేయండి. స్పెక్యులేషన్ ఆధారంగా చేసుకుని షేర్లను కొనుగోలు చేయకండి.
5. ఏ కంపెనీ షేర్‌ను అయినా మార్కెట్ పరిస్థితుల ప్రకారం బలహీన పడితే దానిని వదిలించుకోండి, సెంటిమెంట్ పేరుతో దానిని మీ దగ్గరే ఉంచుకోకండి.
6. వృద్ధిలోకి వచ్చే కంపెనీ షేర్స్‌లలో పెట్టుబడి పెట్టండి.
7. పోర్ట్‌ఫోలియోలో మీ పెట్టుబడిని బట్టి 8 నుంచి 12 కంపెనీల షేర్‌లు ఉంచుకోండి.

పోర్ట్‌ఫోలియోలో షేర్స్‌కు ఉండాల్సిన లక్షణాలు :

బోనస్ ఇచ్చే కంపెనీలను తెలుసుకోవడం :

బోనస్ షేర్లంటే ప్రస్తుతం ఉన్న షేర్‌లకు అదనంగా మరికొన్ని షేర్లను కంపెనీ తన ఇన్వెస్టర్స్‌కు ఉచితంగా అందచేయడం జరుగుతుంది. బోనస్ షేర్‌లను కంపెనీ ఇస్తుందన్న వార్తలు రాగానే ఆ షేర్ యొక్క విలువ పెరగడం గమనించవచ్చు. ఈ బోనస్‌లను కంపెనీ ఉచితంగా ఎందుకు అందచేస్తుందో ముందుగా తెలుసుకుందాం.

కంపెనీ తనకు వచ్చిన లాభాలలో కొంత లాభాన్ని డివిడెండ్ రూపంలో వాటాదారులకు పంచి మిగిలిన దానిని తన రిజర్వులలో ఉంచుతుందని ఇంతకుముందు తెలుసుకున్నాం. అలా ఉంచబడిన రిజర్వులలో కొంతభాగాన్ని అదనపు షేర్‌ల రూపంలో ఉచితంగా అందచేస్తుంది. అలా ఉచితంగా ఇచ్చేటటువంటి షేర్‌లను బోనస్ షేర్లు అంటారు. ఒక కంపెనీ బోనస్ ఇవ్వాలా వద్దా, ఇస్తే ఏ నిష్పత్తిని ఆధారంగా ఇవ్వాలనేది ఆ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ యొక్క నిర్ణయం మీద ఆధారపడి యుంటుంది. బోనస్ ఇచ్చే కంపెనీలను ఈ క్రింది అంశాలను ఆధారంగా చేసుకుని గుర్తించవచ్చు. అవి

1. కంపెనీ గత సంవత్సర కాలంలో వాటాదారులకు రైట్స్ ఇచ్చి ఉండకూడదు, అదేవిధంగా సంవత్సరం ముందు పబ్లిక్ ఇష్యూకు వచ్చి ఉండకూడదు. SEBI నిబంధనలను ఈ విషయంలో పాటించవలసియుంటుంది.
2. ఆ కంపెనీ బుక్ వాల్యూ కనీసం 30 లేదా అంతకన్నా ఎక్కువ ఉండాలి.
3. కంపెనీ లాభాలు బాగా పెరుగుతూ ఉండాలి.
4. కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌కు బోనస్ ఇవ్వాలన్నా ఆలోచన యుండాలి. కంపెనీ వద్ద ఎన్ని రిజర్వ్స్ ఉన్నా, లాభాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ బోనస్ ఇవ్వాలన్నా ఉద్దేశ్యం ఉండకపోవచ్చు. దీన్ని తెలుసుకోవాలంటే ఆ కంపెనీ గతంలో ఎన్ని సంవత్సరాలకు ఒకసారి బోనస్ ఇచ్చిందో కంపెనీ యొక్క వార్షిక రిపోర్టులు, స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన డేటాను చూస్తే తెలుస్తుంది. అని వెబ్‌సైట్‌లలో లభిస్తాయి.

బోనసు వాటాల జారీకి కావలసిన శాసనాత్మక ఆవశ్యకతలు :

బోనస్ వాటాలను జారీచేసేముందు కంపెనీ క్రింది అంశాలను జాగ్రత్తగా గమనించాలి.

(1) కంపెనీయదు తగినన్ని పంపిణీ చేయని లాభాలు ఉండాలి.

(2) కంపెనీ నియమావళి బోనస్ వాటాల జారీని అనుమతించాలి.

(3) బోనస్ వాటాల జారీని పరిశీలించే డైరక్టర్ల సమావేశం కంటే కనీసం 7 రోజుల ముందు బోనస్ వాటాల ప్రకటనకు సంబంధించిన సమాచారాన్ని కంపెనీ వాటాల జాబితాలో చేర్చబడిన ప్రతి స్టాక్ ఎక్స్ఛేంజి నోటీసు అందజేయాలి.

(4) బోనస్ నిష్పత్తి, రికార్డు తేదీ నిర్ణయం లేదా పుస్తకాల మూసివేత నోటీసు, మొదలైన అంశాలను ఆమోదించడానికి బోర్డు సమావేశంలో తీర్మానం చేసియుండాలి.

(5) బోర్డు సమావేశం తర్వాత వెంటనే తీసుకున్న నిర్ణయాల గురించి అదే రోజున స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు మార్కెట్ సమయాల తర్వాత సమాచారం పంపాలి.

(6) బోనస్ వాటాల జారీకి సంబంధించి వాటాదార్ల రిజిష్టరు మూసివేతకు సంబంధించిన లేదా రికార్డు తేదీకి సంబంధించిన సమాచారాన్ని కనీసం 42 రోజుల ముందే వాటాదార్లకు సమాచారాన్ని పంపాలి.

(7) సాధారణ సమావేశానికి సంబంధించి వాటాదార్లందరికి కనీసం 21 రోజుల ముందే నోటీసును పంపాలి.

(8) అధీకృత మూలధనాన్ని పెంచడానికి, రిజర్వులనుమూలధనీకరించడానికి సంబంధించి స్థాపన పత్రం, నియమావళిని సవరించడానికి సాధారణ సమావేశాలను జరిపించాలి.

(9) స్థాపన పత్రం, నియమావళికి చేసిన సవరణలను, చేసిన తీర్మానాలు, వివరణ నివేదికల నిజ ప్రతులు నిర్దేశించిన ఫీజుతో సహా ఫారం 23ని కంపెనీల రిజిస్ట్రారుకు అందజేయాలి.

(10) పుస్తకాల మూసివేతకు లేదా రికార్డు తేదీకి ముందే వచ్చిన బదిలీలను పర్తి చేసియుండాలి.

(11) బోనస్ వాటా సర్టిఫికేట్లను జారిచేసిన తర్వాత ఫారం 2ని వాటాదార్ల జాబితాతో కంపెనీల రిజిస్ట్రారుకు సమర్పించాలి.

బోనస్‌ను ప్రకటించిన బోర్డు సమావేశ తేదీ నుండి 6 నెలల లోపల బోనస్ వాటాలను జారీచేయాల్సి వుంటుంది.

బోనసు వాటాల జారీవల్ల కంపెనీకి మరియు వాటాదారులకు కలిగే నష్టాలు:

(1) బోనస్ వాటాలు జారీ చేస్తున్నప్పుడు కంపెనీ సంపాదనశక్తి ఏ మేరకు పెరుగుతుంది, అసలు పెరుగుదల ఉంటుందా లేదా అనే అంశాలను క్షుప్తంగా పరిశీలించాలి. ఎట్టి పెరుగుదల లేదని అర్థం చేసుకొన్నట్లైతే బోనస్ వాటాల జారీ కంపెనీకి న్యాయం చేకూర్చదు. భవిష్యత్తులో కంపెనీపై డివిడెండ్లను ప్రకటించే బాధ్యత ఉంటుంది. ఇది కూడా ఒక విధమైన ఋణబాధ్యతయే.

(2) నగదు డివిడెండును అమలు పరచుటకంటే బోనస్ వాటాలను కార్యరూపంలోకి తీసుకొనిరావడం వ్యయంతో కూడుకున్నపని.

(3) మూలధన మార్కెట్‌లో కంపెనీ వాటాల ధరలు, బోనస్ వాటాల జారీవల్ల,

పడిపోతాయని తెలుసుకున్నాం. అందువల్ల వాటాలను కొనేందుకు అనేకమంది పెట్టుబడిదార్లు ముందుకు వచ్చి వాటాలను కొంటారు. తత్ఫలితంగా కొత్త వాటాదారుల ప్రవేశం జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న వాటాదారుల అధికారం సన్నగిల్లిపోతుంది.

(4) చిన్న చిన్న విలువలతో బోనస్ వాటాలను జారీ చేసినట్లైతే భవిష్యత్తులో కంపెనీకి వచ్చే ఆర్థికాభివృద్ధికి అఘాతం కలుగుతుంది.

(5) **స్టాంపు డ్యూటీ :** ముద్రణ, స్టేషనరీ మొదలైన వ్యయాలను భరించాల్సి యుంటుంది.

బోనస్ వాటాల వలన వాటాదార్లకు జరిగే నష్టం :

(1) బోనస్ వాటాల జారీ తర్వాత వాటా ఒక్కింటికి చెల్లించే లాభార్జనను సర్దుబాటు చేయవలె. అట్లాకాకపోతే వాటాదారుల ఆదాయం రాశిలో పెరిగినప్పటికీ, వాటా ఒక్కింటికి లభించే లాభంలో కల్పించదు.

(2) నగదు డివిడెండును పొందుదామనే ఆసక్తి ఉన్న వాటాదారులకు బోనస్ వాటాల జారీ నిరాశను కన్పిస్తుంది.

స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన విషయ సేకరణ :

షేర్ మార్కెట్‌లో విజయం సాధించాలంటే దానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి తెలుసుకోవలసి యుంటుంది. సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి అందుకు తగిన విధంగా నిర్ణయాలు తీసుకోవలసి యుంటుంది. కాని చాలా మంది సాధారణ ఇన్‌వెస్టర్స్ బ్రోకర్ చెప్పాడనో, లేక ఇంకొందరు చెప్పారని విశ్లేషణ చేయకుండానే ఆయా కంపెనీల షేర్‌లను కొనుగోలు చేయడం వలన వారికి తగినంత లాభం రాకపోవడమో లేక నష్టాల బారిన పడటమో జరుగుతుంది.

ఈ రోజులలో స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన ప్రత్యేక న్యూస్ పేపర్, న్యూస్ ఛానల్స్ ఉన్నాయి. కాబట్టి సమాచారం సేకరించడం పెద్ద కష్టమైన పనేం కాదనే చెప్పవచ్చు. కావలసిందల్లా కొంత సమయాన్ని కేటాయించగలగడమే. ఇంతకుముందు స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేసే అంశాల గురించి విపులంగా

పర్చుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా మనం గమనించవలసిన విషయం ఏమిటంటే దేశ ఆర్థిక రంగం యొక్క ద్రవ్యోల్బణం, ఎగుమతుల దిగుమతులకు సంబంధించి ప్రభుత్వ విధివిధానాలు, అభివృద్ధి రేటు, డాలరుతో పోలిస్తే రూపాయి యొక్క విలువ, కంపెనీ యొక్క ఉత్పత్తులకు ఉన్న డిమాండ్, కంపెనీ యొక్క లాభదాయకత, ఫండమెంటల్స్, షేర్‌లయొక్క ధరలలో మార్పులు, వాటి లావాదేవీలు వంటి ఎన్నో విషయాను జాగ్రత్తగా గమనించవలసి యుంటుంది. ఈ పుస్తకం చివర్లో వాటికి సంబంధించిన ఇంటర్‌నెట్ సైట్స్, పేపర్ పేర్లు ఇవ్వబడ్డాయి. గమనించగలరు.

షేర్స్ - విశ్లేషణ :

ఒక కంపెనీ యొక్క షేర్స్ కొనుగోలు చేసేముందు రెండు రకాలుగా విశ్లేషించి అప్పుడు ఒక నిర్ణయానికి రావాలి. అవి

1. ఫండమెంటల్స్ ప్రకారం చేసే విశ్లేషణ
2. టెక్నికల్ ప్రకారం చేసే విశ్లేషణ

ఫండమెంటల్స్ విశ్లేషణ గురించి ముందుగా తెలుసుకుందాం.

షేర్‌లను కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

1. షేర్స్‌ను యావరేజ్ ద్వారా కొనండి. ఏదయినా కంపెనీ అద్భుతంగా పనిచేస్తోందని, ఆ కంపెనీ త్వరలో డివిడెండ్ ప్రకటిస్తున్నదని తెలియగానే ఒకేసారి అన్ని షేర్స్‌ను కొనుగోలు చేయకుండా కొన్ని కొన్ని షేర్స్ రేట్ తక్కువ ఉన్నప్పుడు కొంటూ యావరేజ్ చేసుకోండి.

2. నష్టాన్ని యావరేజ్ చేసుకోండి : ఒక కంపెనీ షేర్‌ను ఒక రేటు వద్ద కొన్న తరువాత అది మరింత తగ్గితే ఆ ప్రయిస్ వద్ద కొని షేర్ ధరను యావరేజ్ చేసుకోవచ్చు. ఇలా యావరేజ్ చేయడం వలన పెరిగే షేర్‌లలో లాభం వచ్చే అవకాశం ఉంటుంది. ఆ షేర్ బాగా తగ్గిపోతుంటే యావరేజ్ చేసుకోకుండా కొంత నష్టానికయినా వదిలించుకోవడం మంచిది. అందువలన యావరేజింగ్ ద్వారా ఒక దశలో లాభం వచ్చినా ఆ తరువాత అదేపనిగా యావరేజ్ చేయడం వలన నష్టం వచ్చే అవకాశం ఎక్కువగా యుంటుంది.

3. స్టాప్ - లాస్‌ను నిర్ణయించుకోవడం :

షేర్ మార్కెట్‌లో ఎప్పుడు ఏ షేర్ ఎంతవరకు పెరగవచ్చో ఎంతమేరకు దాని ధర పడిపోవచ్చో ఎవరూ చెప్పలేరు. అందువలన స్టాప్ - లాస్‌ను నిర్ణయించుకోవడం మంచిది. స్టాప్ - లాస్ అంటే ఒక కంపెనీ యొక్క షేర్ మనం అనుకున్న ధరకు రాగానే అమ్మమని లేదా కొనుగోలు చేయమని బ్రోకర్‌కు తెలియచేయడం.

స్టాప్ - లాస్ నిర్ణయించుకున్న తరువాత మార్కెట్ ఇంకా పెరుగుతుందేమో ఇంకా లాభం వస్తుందేమో అని ఆలోచించకండి.మీరు అనుకున్న ధరకే అమ్మివేయండి, అదేవిధంగా లాస్ వచ్చినపుడు కూడా అలాగే చేయండి. ఆ తరువాత మార్కెట్ పెరిగినా తగ్గినా మీరు పట్టించుకోకండి. అందువలన మీకు లాభాలు ఎక్కువగా రాకపోయినా నష్టం మాత్రం చాలా తక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రైమరీ మార్కెట్ గురించి విశ్లేషణ

మనము ఏదైనా వ్యాపారము చేయాలి అంటే మనకు కొంత మూల ధనం అవసరం ఉంటుంది. అలా కాకుండా ఒక కంపెనీని స్థాపించాలి అంటే అధిక మొత్తంలో మూలధనం కావాలి. సుమారుగా కొన్ని వేలకోట్లు అవసరమవుతాయి. అంత మొత్తము ఏ వ్యక్తి దగ్గర ఉండవు. ఉన్నా మొత్తం అతనే పెట్టుబడి పెట్టడు. సాధారణంగా అతని దగ్గర ఉన్న మూలధనంను వెచ్చించి కంపెనీని మొదలుపెడతాడు. మిగతా మూలధనం కోసం బ్యాంకుల నుండి గాని ఫైనాన్స్ సంస్థల నుండి గాని అప్పుతీసుకొని వస్తాడు. కాని దీనికి చాలా లావాదేవీలు బ్యాంకు వారికి చూపించాల్సి వస్తుంది. అలాగే చాలా వ్యవహారం ఉంటుంది. అందువల్ల పెట్టుబడిదారుడు సెబీ దగ్గర అనుమతి తీసుకొని ప్రజలనుండి పెట్టుబడులను తీసుకొంటాడు. అది ఎలా అంటే సెబీ నుండి ఎంత మొత్తానికి అనుమతి పొందాడో అంతమొత్తాన్ని కంపెనీ యొక్క విలువను బట్టి షేర్ ధరను నిర్ణయిస్తాడు. సాధారణంగా 1 యూనిట్ అంటే 1 షేర్ ధర రూ. 10/-లుగా నిర్ణయిస్తారు. అదే కంపెనీ యొక్క చరిత్ర చాలా బాగుంటే షేర్ ధరకి ఎంతో కొంత ప్రీమియమ్ కలిపి షేర్ ధరని నిర్ణయిస్తారు. కాకపోతే ఈ షేర్స్‌ని ఎవ్వరయినా అప్లయి చేసుకోవచ్చు. అలాగే షేర్స్‌లో కొంత భాగాన్ని

యన్.ఆర్.ఐ.లకి అని, కొంతభాగాన్ని పెద్ద పెద్ద లిమిటెడ్ కంపెనీలకి ఇవ్వడం జరుగుతుంది. అయితే ఇక్కడ ఒక విషయం జాగ్రత్తగా పరిశీలించాలి. షేర్స్ అప్లయిచేసిన ప్రతివారికి షేర్స్‌ని ఇవ్వడం జరగదు.

అందువల్ల అప్లయి చేసిన వారందరికి అప్లయి చేసిన షేర్స్‌ని బట్టి విడగొట్టి ఒక పద్ధతి ప్రకారం షేర్స్‌ని ఎలాట్ చేయడం జరుగుతుంది. షేర్స్ రానివారికి డబ్బును తిరిగి పంపడం జరుగుతంది. ఈ షేర్స్ అప్లికేషన్స్‌ని, డబ్బులును కట్టించుకోడానికి కొంతమంది బ్యాంకుల ప్రమోటర్స్‌ని, రిజిస్ట్రార్స్‌ని ఏర్పాటు చేసుకొంటారు. అందువల్ల మనము అప్లికేషన్‌ని జాగ్రత్తగా అన్ని కాలమ్స్‌ని నింపి మనకి దగ్గరలో ఉన్న దాంట్లో డబ్బుని జమచేయాలి.

కంపెనీ షేర్స్‌ని ఎలాట్ చేసిన 10 లేక 15 రోజులలో స్టాక్ ఎక్ఛేంజిలో ట్రేడ్ అవుతాయి. దాని రేటు సాధారణంగా కంపెనీ నిర్ణయించిన ధరకంటే ఎక్కువగానే ట్రేడ్ అవుతాయి. అందువల్ల చాలామంది షేర్స్ ఎలాట్ అవ్వని వాళ్ళు ఈ షేర్స్‌ని స్టాక్ ఎక్ఛేంజీలో సెకండరీ మార్కెట్‌లో అధిక ధర చెల్లించి కొనుక్కోవడం జరుగుతుంది. ఎందుకంటే కొనేవారికి అది భవిష్యత్‌లో ఇంకా పెరిగే అవకాశం ఉంటుందని వారి అంచనా. ప్రతిసారీ షేర్స్ కంపెనీ ఇచ్చిన ధరకంటే ఎక్కువ ట్రేడ్ అవ్వాలని రూల్ ఏమీ లేదు! మార్కెట్ ట్రెండ్ బాగుండాలి, కంపెనీ పనితీరు, అది ఉత్పత్తిచేసే సరుకుమీద, కంపెనీకి ఉన్న ప్రాముఖ్యతను బట్టి షేర్‌ధర ఉంటుంది. కంపెనీలు ప్రత సంవత్సరాంతానికి మార్చి, 31కి లాభనాష్టాలను ప్రకటించేవారు. కాని ఇప్పుడు ప్రతి క్వార్టర్ (3 మంత్స్) రిజల్ట్సుని మంచి కంపెనీలు ప్రకటిస్తున్నాయి.

ఉదా : (1) రిలయన్స్ గ్రూపుకు 'ఆర్‌యన్‌ఆర్‌యస్' ప్రైమరీ మార్కెట్‌లో ప్రజలకి సుమారు రూ.65/-లకి ఇచ్చాడు. కాని అది సెకండరీ మార్కెట్ ఒదటిరోజు సుమారు రూ. 230/-లు దగ్గర ట్రేడ్ అయింది. ఆ సమయంలో మార్కెట్ చాలా బాగుంది.

(2) అదే రిలయన్స్ గ్రూపుకు చెందిన రిలయన్స్ పవర్ ప్రైమరీ మార్కెట్‌లో రూ. 455/- లకి ఇచ్చాడు. కాని అ మార్కెట్‌లో రూ.410/- ల దగ్గర ట్రేడ్ అయింది. అందువల్ల మార్కెట్‌లో ధర ఇంత ట్రేడ్ అవుతుంది అని చెప్పలేము. ఎందుకంటే దీని ధర కొనేవారు, అమ్మేవారిమీద ఆధారపడి ఉంటుంది.

స్పెక్యులేషన్

స్పెక్యులేటర్లు, ధరల్లోని మార్పులు లాభార్జనకు అనుకూలంగా ఉన్నప్పుడు అమ్మే ఉద్దేశంతో సెక్యూరిటీలను కొంటారు. వీరు తాముకొన్న సెక్యూరిటీలను పెట్టుబడిదార్లలాగ శాశ్వతంగా తమ దగ్గర వుంచుకోరు. స్పెక్యులేషన్ చేయటం వలన, ఒక వ్యక్తి అధిక నష్టభయాన్ని స్వీకరిస్తాడు. ఎందుకంటే, అతడు పెద్ద మొత్తంలో పెట్టుబడి లాభాలను పొందటానికి, పెట్టుబడి సొమ్ము యొక్క భద్రత గురించి పట్టించుకోడు. లాభాలను ఆశించిన కాల పరిమితి సాధారణంగా చాలా తక్కువగా ఉంటుంది. కాలపరిమితి తగ్గిన కొద్ది, పెట్టుబడి స్పెక్యులేటరి స్వభావం ఎక్కువవుతుంది. అందుచేత, ధరలలోని మార్పులు లాభాలను గడించటానికి అనుకూలంగా ఉన్నపుడు, సెక్యూరిటీలను అమ్మే ఉద్దేశంతో కొనుగోలు చేసే వ్యక్తులు ఒకసారి లేదా రెండుసార్లు వచ్చే డివిడెండు చెక్కులపై ఆసక్తి చూపరు. దానికి బదులుగా, వారి సొమ్ముపై త్వరితంగా లాభాన్ని పొందడానికి యిష్టపడతారు. దీనికోసం వారు అధిక నష్టభయాన్ని స్వీకరించటానికి సిద్ధమవుతారు.

స్పెక్యులేటర్లలో రకాలు :

ఒక నిర్దిష్ట సమయంలో, కొంతమంది స్పెక్యులేటర్లు, కొన్ని సెక్యూరిటీల ధరలలో పెరుగుదలను, కొంతమంది తగ్గుదలను ఊహించవచ్చును. స్పెక్యూలేటర్ల ప్రవర్తన ఆధారంగా వారు బుల్స్ (Bulls) బేర్స్ (Bears), స్టాగ్స్ (Stags), లేమ్‌డక్ (Lame duck)గా వర్గీకరించబడతారు. ఈ నలుగురు స్పెక్యులేటర్ల గూర్చి ఈ క్రింద వివరించడం జరిగింది.

బుల్: బుల్ అంటే, సమీప భవిష్యత్‌లో ధరల పెరుగుదలను ఊహించే స్పెక్యులేటరు. ధరల పెరుగుదల అంచనాల వలన, ఇతడు ప్రస్తుత ధరలకు వాటాలను కొనుగోలు చేస్తాడు

కొని, వాటిని తర్వాత (ధరలు పెరిగినపుడు) లాభానికి అమ్ముతాడు. ఇతను వాటాల ధరలు పెరిగేవిధంగా చర్యలు తీసుకొంటాడు. బుల్స్ చర్యల వలన మార్కెట్‌లో కొనుగోలు భావం పెరిగి, వాటాల ధరలు పెరుగుదలవైపు పయనిస్తాయి. బుల్ పరిస్థితిని దీర్ఘమైన పరిస్థితిగా చెప్పవచ్చు. సాధారణంగా ధరలు పెరుగుతున్న కాలాన్ని, స్టాకు మార్కెట్ సూచీ పెరుగుతున్నస్థితిని సూచించినప్పుడు. ఆ కాలాన్ని "బుల్ సైకిల్"గా చెప్పవచ్చు.

(ఎ) ధరో బ్రెడ్‌బుల్ : ఈ రకపు బుల్స్ సెక్యూరిటీలను స్వీకరించి, వాటిపై సొమ్ము చెల్లించి ఫార్వర్డ్ కొనుగోలు కాంట్రాక్టులలో ప్రవేశించే ఉద్దేశం కలిగి ఉంటారు.

(బి) టైర్డ్ బుల్స్ / అన్ లోడింగ్ బుల్స్ : ధరల పెరుగుదలకు దీర్ఘకాలంపాటు ఆశావాదంలో నిరీక్షించి నీరసించిపోవటం లేదా, ధరలు కొద్దిగా పెరిగినప్పటికీ, అక్కడే కొంత కాలం పాటు నిలిచినపుడు ఈ రకపు బుల్స్ తమ దీర్ఘమైన స్థితిని రద్దుచేసి, ఆన్‌లోడ్ చేయటానకి నిర్ణయిస్తాడు.

ఈ విధంగా బుల్స్ వాస్తవిక పెట్టుబడిదారుల కొనుగోలు ఒత్తిడిని తట్టుకునే విధంగా, వాటాల ధరల దీర్ఘకాలిక పెరుగులకు కారణభూతమవుతారు. అనుకూల ఆర్థిక వృద్ధి, నియంత్రణల రద్దు, రాజకీయ మార్పులు, ఆర్థిక రంగ, ద్రవ్య రంగంలో సంస్కరణలు, ధరల నియంత్రణలను ఎత్తివేయటం కొన్ని బడ్జెట్ సంబంధిత తగ్గింపులు, మొదలగునవి బుల్స్ చేత వెల్లడి చేయబడి. వాటి సహాయంతో వాటాల ధరలు పెరుగుతాయన్న భావంతో కొనుగోలు చేయుటకు సిద్ధపడతారు. ఈ విధముగా బుల్స్, వాటాలను కొనుగోలుచేసి, వాటిని అమ్మకుండా, ధరలు పెరిగినపుడు, వాటిని హెచుచధరకు అమ్ముదామన్న ఆశతో ఎదురు చూసే పెట్టుబడిదార్లకు సహాయపడతారు. అయితే, కొన్ని సందర్భాలలో, బుల్స్ తప్పుడు మార్గంలో వాటాల ధరల పెరుగుదలకు పూనుకుంటూ, ధరల తదుపరి పెరుగుదలను ఆశిస్తూ, వాటాలు కొనుగోలు చేసే పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తారు. మార్కెట్ పరిస్థితి చక్కబడినపుడు, ధరలు తగ్గుముఖం పట్టి, అచేతనంగా వున్న పెట్టుబడిదారులు మోసగించబడతారు.

బేర్ : ఇతడు సమీప భవిష్యత్‌లో ధరల తగ్గుదలను ఊహించి, తక్కువ ధరకు సెక్యూరిటీలనుకొని, ఒప్పందంలో చూసిన ధరకు ఎక్కువ అమ్ముతాడు. దీని వలన అమ్మకాలపై భారం పెరిగి, ధరలు మరింత తగ్గటానిక దారితీస్తుంది. ప్రస్తుతం సెబి స్వల్పకాల అమ్మకాలను అనుమతించటం లేదు. అయితే, ఒక పెట్టుబడిదారుడు దీర్ఘకాలంపాటు అట్టే పెట్టుకునే ఉద్దేశంతో వాటాలను కొనుగోలు చేసి, వాటాల ధరలు తగ్గుతాయన్న భావంతో వాటిని అమ్మటం ప్రారంభిస్తే, దానిని కూడా బేర్ వ్యవహారంగానే చెప్పవచ్చు. స్టాక్ మార్కెట్‌లో విపత్కర వాటాలను బేర్స్ ముందుగానే పసిగడతాడు. ఈ పనిని బేర్స్ సాధారణ పెట్టుబడిదారుల కంటే ముందుగానే చేస్తారు.

స్టాక్ మార్కెట్‌లో బేర్ నిర్వాహకులు ఉన్నకారణంగా, బేర్ హేమరింగ్ ఒక ప్రధాన నష్టంగా ఉన్నది. వారి అవిచ్ఛిన్న అమ్మకాల భారం వలన, వారు వాటాల ధరలను తగ్గిస్తారు.

స్పెక్ టెయిల్ : ఇతడు స్పెక్యులేటరుగాను, వాటాల చిల్లర వర్తక డీలరుగాను వ్యవహరిస్తాడు. ఇతడు ప్రధానంగా ఒక బ్రోకరుగా, తన చిల్లర వర్తక క్లయింటు ఖాతాలను నిర్వహిస్తాడు. కాని, తనస్వంత ఖాతాపై స్పెక్యులేటివ్ వ్యాపారాన్ని చేపట్టడమే, అతని ప్రధాన వృత్తిగా ఉంటుంది. ఇతడు సాధారణంగా "టెయిల్ గేటింగ్" నిర్వహిస్తాడు. అంటే, ప్రత్యేక సమాచారాన్ని పొంది వున్నట్లు భావించిన, ఒక క్లయింట్, ఆర్డరు తదుపరి, ఒక బ్రోకరు, తన స్వంత ఖాతాపై వాటాలను కొనటం లేదా అమ్మటం, కొన్ని సందర్భాలలో, క్లయింట్ ఇచ్చిన ఆర్డరు పరిమాణం, బ్రోకరును "టెయిల్ గేటింగ్" జరపటానికి ప్రోత్సహిస్తుంది.

ఉల్స్ : స్టాక్ మార్కెట్ మరణించేటట్లు చేసే ఒక విజయవంతమైన స్పెక్యులేటరు.

లేమ్‌డక్ : ఇతడు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఒక సభ్యునిగా, స్పెక్యులేషన్ వ్యాపారంలో విఫలుడై, తన బాధ్యతలను నెరవేర్చలేని స్పెక్యులేటరు.

ల్యాంబ్స్ : వీరు అధిక భాగం పెట్టుబడిదారులుగా, కృత్రిమ ప్రయోజనాల కొరకు, ఒకప్పుడు స్టాక్ మార్కెట్‌లో వ్యవహారాలు నిర్వహించిన స్పెక్యులేటర్లు.

స్టాగ్ : ఇతడు కొత్త జారీలకు దరఖాస్తుదారుడు. ప్రీమియంకు అమ్మే ఉద్దేశంతో కొత్తగా జారీచేయబడిన వాటాల చందాకు దరఖాస్తు చేస్తాడు. ఇతడు కొత్త జారీలను భారీ మొత్తంలో కొని పెరిగినపుడు, వాటిని లాభానికి అమ్ముతాడు.

స్పెక్యులేషన్ యొక్క ఆర్థిక ప్రాముఖ్యత

స్పెక్యులేషన్ ఆర్థిక ప్రాముఖ్యత :

(1) స్వల్పకాలంలో సెక్యూరిటీల ధరలలో భవిష్యత్ కాలంలో వచ్చే ధరల మార్పులను, చక్కగా ఆలోచించి, ఊహించిన విషయాలు స్పెక్యులేషన్‌లో ఇమిడి ఉంటాయి. సాధారణ వర్తక, వాణిజ్యం, పరిశ్రమలో, సెక్యూరిటీల ధరలలో సంభవించే హెచ్చు తగ్గులను స్పెక్యులేటర్లు గమనించిన విధంగా సూచించును.

(2) పెట్టుబడిదార్లకు ఇది సిద్ధమైన మార్కెట్‌ను అందించును. కాబట్టివారు పోటీతో కూడిన నియమాలపై సెక్యూరిటీను కొనుగోలు చేయవచ్చు.

(3) ఇది మార్కెట్‌లో డిమాండ్, సప్లయ్‌ల మధ్య సమతౌల్యాన్ని సాధించును. కావున సెక్యూరిటీల విలువలలో స్థిరత్వాన్ని పెంపొందించును. అందుచేత, సెక్యూరిటీల ధరలలో తీవ్రమైన హెచ్చుతగ్గులను తొలగించి, పెట్టుబడి దారులకు విశ్వాసాన్ని కలిగించును.

(4) స్పెక్యులేటర్ల వ్యాపారం లేనట్లయితే, స్టాక్ ఎక్స్ఛేంజ్ వ్యాపారం అంతా ఎక్కువగా ఉండదు. స్పెక్యులేటర్ల కొనుగోలు, అమ్మకాల కార్యకలాపాల వల్లనే, స్టాక్ మార్కెట్ చురుకుగా ఉంటుంది.

సెకండరీ మార్కెట్‌లో దీర్ఘకాలం షేర్స్‌ని కొని ఉంచుకొనే వారే కాకుండా కొద్దిరోజులలో ఎక్కువ లాభం సంపాదించుకోవాలి అని అనుకొనేవారు కూడా ఉంటారు. వీరు కొన్ని షేర్స్‌ని కొని, అమ్మడం చేస్తుంటారు. ఇలా చేయడాన్ని స్పెక్యులేషన్ అని, ఇలా చేసేవారిని స్పెక్యులేటర్స్ అంటారు. వారు సెకండరీ మార్కెట్‌లో కొన్న షేర్స్‌ని ఎంచుకొని వాటి మార్పులకు అనుగుణంగా

అమ్మడం, కొనడం విపరీతంగా చేస్తారు. ఇలాంటివారు కంపెనీగురించిగాని, ధరను గురించి అస్సలు ఆలోచించరు. కేవలం షేర్స్ యొక్క తేడాలనుబట్టి వారు లాభాలను సంపాదించుకోవాలనుకొంటారు. కాని ఇది సరియైన వ్యాపారం కాదనే చెప్పవచ్చు. ఎందుకంటే లాభనష్టాలు దైవాదీనం. స్టాక్ ఎక్ఛేంజీలు ఈ రకమైన ట్రేడింగ్‌ను అనుమతిస్తారు. ఎందువల్ల అంటే స్పెక్యులేషన్ వల్ల లిక్విడిటీ పెరిగి వ్యాపార పెట్టుబడులు బాగా పెరుగుతాయి. సరి అయిన అవగాహన లేకుండా ఈ స్పెక్యులేషన్ చేయడం అంత మంచిదికాదు.

షేర్ మార్కెట్‌లోని ప్రైమరీ మార్కెట్టులో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. ఎందువల అంటే మనము పెట్టిన పెట్టుబడికి నష్టం వచ్చే అవకాశం చాలా తక్కువ. అలాగే రిస్క్ కూడా చాలా తక్కువ.

అదే సెకండరీ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలని అనుకొనేవారు రోజులో కనీసం 3 లేక 4 గంటలు కేటాయించగలగాలి. అలా కాకుండా ఈ రోజు షేర్స్ కొన్నాము మనకు డబ్బులు అవసరమైనపుడు అమ్ముకొందాము అని అనుకొనేవారు కొంచెం ఆలోచించి కొనుక్కోవాలి! ఏదైనా మంచి జీతంతో ఉద్యోగం చేస్తూ మనకు వచ్చే జీతంలో కొంత భాగాన్నే నిల్వ చేస్తాము కదా! దానిలో కొంతభాగాన్ని అదీ మనకు ఇపుడు అవసరం లేదు అనుకొనే డబ్బును ఈ షేర్ మార్కెట్‌లో పెట్టవచ్చు. వ్యాపారంలో వచ్చిన లాభంలో కొంతభాగాన్ని ఈ సెకండరీ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. అలాగే పదవీ విరమణ చేసిన వారిలో కొంతమందికి ఏ బాదరబందీ లేకుండా పెన్షన్ చాలా ఎక్కువ వస్తుంది అనిఅనుకోండి. అలాంటివారు ఈ సెకండరీ మార్కెట్‌కి వెళ్ళి మార్కెట్‌ని జాగ్రత్తగా పరిశీలిస్తూ కొంత డబ్బును ఈ మార్కెట్‌లో పెడితే వారికి రోజు సమయం కేటాయించడానికి చాలా అవకాశం ఉంటుంది, అలాగే మార్కెట్‌కి అనుగుణంగా స్పందించడం జరుగుతుంది. ఎందుకంటే అప్పటి వరకు ఉద్యోగం చేసినవారికి ఏదో ఒక వ్యాపకం ఉండాలికాబట్టి అలాంటివారు ఈ మార్కెట్‌ని బాగా పరిశీలించగలుగుతారు... అంతేగాని మనము ఎవరో చెప్పారు స్టాక్ మార్కెట్‌లో డబ్బులు పెడితే చాలా లాభాలు వస్తాయి అని వడ్డీకి డబ్బులు తెచ్చి ఈ వ్యాపారం చేయవద్దు. ఎందుకంటే మనము కొన్న షేర్స్ పొరబాటున ధర తగ్గింది అనుకోండి,

మనకు మనము కట్టాల్సిన వడ్డీ గుర్తువచ్చి మనము సరి అయిన నిర్ణయం తీసుకోలేక నష్టపోవడానికి అవకాశం ఎక్కువ. అలాగే మనింట్లో త్వరలో వచ్చే ఫంక్షన్‌కి డబ్బులు దాచినవి ఎవరో చెప్పారు కదా బ్యాంకు వడ్డీకన్నా ఎక్కువ వస్తుందని ఎపుడూ కూడా ఈ మార్కెట్‌లో పెట్టవద్దు. ఎవరైనా సెకండరీ మార్కెట్ ఫండమెంటల్స్ బాగా ఉన్న బ్లూ చిప్ కంపెనీలు మాత్రమే కొనుక్కోండి.

సెకండరీ మార్కెట్‌లో ఒకసారి ప్రవేశించిన తర్వాత పక్కన ఉన్నవాళ్ళని చూసి మనము ఆవేశం చెందే అవకాశం ఎక్కువ అందువల్ల సెకండరీ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలి అని అనుకొనేవారు ముందే ఆ పెట్టుబడి గురించి ఒక నిర్ణయం తీసుకోండి. అంతేకాని కొంతడబ్బును తీసుకొనివెళ్ళి తర్వాత మనము కొన్న షేర్స్ ధర తగ్గాయని బయటనుండి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చి మార్కెట్‌లో పెట్టి నష్టపోవద్దు. మనము నిర్ణయించుకొన్న పెట్టుబడిలో నుండి ముందుగా కొంత మొత్తాన్ని మాత్రమే ఇన్వెష్టుచేసి షేర్స్‌ని కొనాలి. ఒకవేళ మనము కొన్న షేర్స్ ధర బాగా తగ్గితే అవే మరికొన్ని కొని మన షేర్స్ ధరని ఏవరేజ్ చేసుకోవాలి. అలాగే మనము మన పెట్టుబడికి బ్యాంకు వడ్డీకన్నా ఎక్కువ వస్తే చాలు అనుకొని ఒక ధర దగ్గర మనము లాభాన్ని స్వీకరించాలి గాని అధిక లాభాన్ని, అత్యాశకు పోరాదు! పెట్టుబడిని ఒకే షేర్ మీద కాకుండా 4 లేక 5 రకాల కంపెనీల మీద ఇన్వెష్ట చేస్తే ఒక దానిలో కాకపోయినా మరొక దానిలోనయినా లాభం వస్తుంది!

జాబర్, బ్రోకర్

స్టాక్ ఎక్స్ఛేంజ్ వ్యవహారాలు కేవలం సభ్యులకు మాత్రమే పరిమితమై ఉంటాయి. ఒక సభ్యుడి ద్వారా, మరో సభ్యత్వం లేని వ్యక్తి, సెక్యూరిటీల క్రయ విక్రయాలు చేయవచ్చును. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సభ్యుడు కాదల్చుకున్న వ్యక్తి, మంచి ఆర్థిక స్థితిని, ఈ రంగంలో తగినంత అనుభవాన్ని కలిగి ఉండాలి. సభ్యులను చేర్చుకునే విషయంలో ప్రతీ స్టాక్ ఎక్స్ఛేంజ్ తమదైన సొంత నియమావళిని కలిగి ఉంటుంది. సాధారణంగా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సభ్యుడుకాదలచుకొన్న వ్యక్తి ప్రవేశరుసుమును, సభ్యత్వ డిపాజిట్‌ను, వార్షిక చందాను చెల్లించవలసి ఉంటుంది. కార్పొరేట్ సభ్యులు కూడా ప్రవేశాన్ని పొందవచ్చు. స్టాక్ ఎక్స్ఛేంజ్ సభ్యులు

"జాబర్లు"గాని, "బ్రోకర్లు" గాని అయి ఉండవచ్చు. ఏ సభ్యుడైన "జాబర్"గా, లేదా 'బ్రోకర్'గా వ్యవహరించవచ్చు. అయితే, ఏక కాలంలో ఒకే సభ్యుడు జాబర్‌గానూ బ్రోకరుగాను వ్యవహరించరాదు.

జాబర్లు : వీరు తమ స్వంత ఖాతాపై, స్వతంత్రంగా వాటాలు, డిబెంచర్లు, మొదలైన వాటిని కొని, అమ్మే వర్తకులు, వీరు ధరలలో వచ్చే మార్పుల ద్వారా లాభాన్ని ఆర్జించుటకు, సెక్యూరిటీల కొనుగోలు, అమ్మకాలను సాగిస్తారు. వీరు మార్కెట్‌లో కీలకమైన స్థానాన్ని ఆక్రమిస్తారు. వీరు యజమానులుగా సెక్యూరిటీలను కొని, లాభానికి అమ్మటానికి, సాధ్యమైనంత తక్కువ కాం తమ దగ్గర ఉంచుకుంటారు. దీనినే "జాబర్స్ రిటర్న్" అంటారు. అందువలన, జాబర్ సెక్యూరిటీల విలువను నిర్ణయించుటకు ప్రత్యేకతను కలిగి ఉండి, ధరల మార్పులను సరిగా ఊహిస్తాడు. వీరు తొందరగా ఆదాయ ఆర్జనకు పాటు పడతారు. కాబట్టి వీరిని "మార్కెట్ మేకర్స్" అంటారు.

బ్రోకర్లు : బ్రోకర్లు లేదా కమీషన్ ఏజెంట్లు, సెక్యూరిటీల కొనుగోలు, అమ్మకందారులకు మధ్యవర్తులుగా పనిచేస్తారు. జాబర్ల వలె, వీరు సెక్యూరిటీలను తమ స్వంత ఖాతాపై కొనుగోలు చేయరు. వీరు సెక్యూరిటీల కొనుగోలుదార్ల, అమ్మకందార్లు మధ్య బేరమాడుటకు మధ్యవర్తులుగా పనిచేస్తారు. ఈ మధ్యవర్తిత్వానికి, వారు ఎవరి తరపున ఏజెంట్లుగా పనిచేస్తారో, వారి నుండి కమీషన్ పొందుతారు. సెక్యూరిటీల గురించి గాని స్టాక్ ఎక్స్ఛేంజ్ వ్యవహారాల గురించి గాని, సరైన పరిజ్ఞానం లేని పెట్టుబడిదార్లు, ఈ బ్రోకర్లు అనుభవంపై ఆధారపడతారు.

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా :

దీనినే సెబీ అంటారు. మనదేశంలో ఉన్న అన్ని స్టాక్ ఎక్స్ఛేంజిలు ఈ సెబీ ఆదేశాలకనుగుణంగా పనిచేయాల్సి ఉంటుంది. మనకు ఈ షేర్ మార్కెట్‌లో ఏ సమస్య వచ్చినా ఈ సెబీ ద్వారా పరిష్కరించుకోగలుగుతాయి. సాధారణంగా ఈ సెబీ షేర్స్ ధరల యొక్క హెచ్చుతగ్గుదలల మీద, బ్రోకర్ల కమీషన్లు, డీల్స్, స్పెక్యులేషన్స్... మొదలైన వాటిని నిరంతరం పరిశీలిస్తూనే ఉంటుంది.

స్టాక్ ఎక్సేంజి గురించి ఇపుడు మనము విపులంగా తెలుసుకొందాము. స్టాక్ ఎక్సేంజి అంటే ప్రపంచవ్యాప్తంగా ఎక్కడయితే షేర్స్ కార్యకలాపాలు అంటే అమ్ముడం, కొనడంగాని, స్పెక్యులేషన్‌గాని, ఫ్యూచర్ ఆప్షన్స్ వంటివి జరిగే ప్రదేశాన్నే స్టాక్ ఎక్సేంజి అని అంటారు. ఇంకా షేర్స్ కొనడం అమ్మడం ఇపుడు ఆన్‌లైన్‌లో మన ఇంటి దగ్గర నుండే చేసుకొనేందుకు కొన్ని బ్యాంకులు, కన్సల్‌టెంట్స్ మన దగ్గర కొంత మొత్తంలో డబ్బును తీసుకొని మనము స్వయంగా చేసుకొనే ఏర్పాటును కలుగచేస్తున్నారు. కాకపోతే స్పెక్యులేషన్, ఫ్యూచర్ ఆప్షన్స్ చేసేవారు తప్పనిసరిగా ఎక్సేంజికి వెళితే చాలా ఉపయోగము. ఎందుకంటే అక్కడ చాలామంది ఖాతాదారులు ఉంటారు. కాబట్టి మనకు మన షేర్స్ గురించి కొంత అవగాహన వస్తుంది. అలాగే ఎప్పటికపుడు షేర్స్‌యొక్క ధరలను తెలుసుకొనే అవకాశం ఉంటుంది. ఈ స్టాక్ మార్కెట్‌లో ప్రైమరీ షేర్స్ కొనడానికి వీలుపడదు. ఇక్కడ ఒకసారి కంపెనీవారు ఎలాట్ చేసిన షేర్స్‌ని మనము వేరొకరికి అమ్మడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అలాగే మనకి, నచ్చిన షేర్స్ మనకు ప్రైమరీలో ఎలాట్ అవ్వనివాటిని ఈ సెకండరీ మార్కెట్‌లో కొనుక్కోవడానికి ఉపయోగపడుతుంది. ఈ స్టాక్ మార్కెట్‌లో చాలా మంది సభ్యులు సభ్యత్వము తీసుకొని ఉంటారు. వారిలో కొంతమంది వారు తమ స్వంతముగా లావాదేవీలను నిర్వహించుకొంటారు. కాని కొంతమంది సభ్యత్వం తీసుకోలేనివారికి ఈ వ్యక్తులు వారికి కావలసిన షేర్స్‌ని అమ్మడం, కొనడం చేస్తారు. దానికి గాను వారు వారి వద్ద నుండి కొంత కమీషన్‌ని తీసుకొంటారు. అది 0.1 నుండి 1% వరకు ఉంటుంది. ఈ స్టాక్ మార్కెట్‌లో మామూలు మార్కెట్‌లో లాగా ముడి సరుకును తెచ్చి, వచ్చిన సరుకును బట్టి ధరను నిర్ణయించే పద్ధతి ఈ స్టాక్ మార్కెట్‌లో ఉండదు. కాని షేర్ యొక్క అవసరం కొనేవారి సంఖ్యను బట్టి షేర్ ధరలలో మార్పు ఉంటుంది. కాని ఈ స్టాక్ మార్కెట్‌లో బ్రోకర్ల ద్వారా కొనేవారు కొన్ని విషయాలను గుర్తుంచుకొనవలసి ఉంటుంది.

1. స్టాక్ ఎక్సేంజీలో బ్రోకర్ యొక్క సభ్యత్వ నెంబరు తెలుసుకొని ఉండాలి.
2. అలాగే మన డిమాట్ ఎకౌంట్ నెంబరును బ్రోకర్‌కి తెలియచేయాలి.
3. షేర్స్ కొన్న 15 రో॥ లేక 20 రో॥ లోపల షేర్స్ మన ఖాతాలో జమ అయ్యాయో లేదా తెలుసుకోవాలి.

4. షేర్స్ అమ్మిన తర్వాత కూడా మనకి బ్రోకర్ డబ్బులను 15 రో॥లలో ఇవ్వాలి.
5. బ్రోకర్ చెప్పిన షేర్లను గుడ్డిగా నమ్మి కొనవద్దు. కాని అతను ఇచ్చే సలహాలను, సూచనలను అనుసరిస్తూ షేర్స్‌ని కొనండి.
6. బ్రోకర్స్‌ను నమ్మి మన దగ్గర ఉన్న షేర్స్ పెట్టుబడిని ఒక్కసారిగా ఇవ్వవద్దు. ఏ షేర్స్‌కి ఎంత ఎమౌంట్ అవుతుందో లెక్క చూసి ఇవ్వండి.
7. షేర్స్ కొన్నపుడు గాని, అమ్మినపుడుగాని, డబ్బులు ఇచ్చేటపుడుగానీ తీసుకొనేటపుడు గాని బ్రోకర్స్ దగ్గర నుండి రిసిట్స్‌ని తీసుకోవాలి.
8. అలాగే షేర్ మార్కెట్ నియమ నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలి. షేర్స్‌ని మనము చెప్పిన ధరకే అమ్మేవిధంగా, కొనేవిధంగా జాగ్రత్త తీసుకోవాలి.

షేర్ మార్కెట్ మనదేశంలో ఉదయం గం.9.55 ని॥ల నుండి సాయంత్రం 3.30 ని॥ల వరకు మాత్రమే జరుగుతుంది. ఈ షేర్ మార్కెట్ వారానికి 5 రోజులు మాత్రమే జరుగుతుంది. సోమవారము నుండి శుక్రవారము వరకు మాత్రమే జరుగుతుంది. వాటి నిర్వహణ అంతా సెబీకి లోబడి జరుగుతుంది.

ఒకపుడు బొంబాయి స్టాక్ ఎక్సేంజి ఉండేది. దానితోపాటు చాలా చోట్ల అంటే కలకత్తా, హైద్రాబాద్, విజయవాడలలో కూడా స్టాక్ ఎక్సేంజీల్లో అంటే సుమారుగా 10 ఏళ్ళ క్రితం చాలా ఎక్కువ టర్నోవర్ రిగ్గింగ్‌లకు పాల్పడడం వల్ల ఆ స్టాక్ ఎక్సేంజీలను సెబి రద్దు చేసినది. ఇపుడు దాదాపుగా అందరూ షేర్స్‌ని బొంబే స్టాక్ ఎక్సేంజి లేదా నేషనల్ స్టాక్ ఎక్సేంజీల ద్వారా మాత్రమే చేస్తున్నారు. ఎందుకంటే అవి వాటి బ్రాంచీలను అన్ని ప్రధాన నగరాలలో ఏర్పాటు చేస్తున్నాయి. ఒకపుడు బాంబే స్టాక్ ఎక్సేంజిలో ఎక్కువ లావాదేవీలు జరిగేవి. కాకపోతే ఈ ఎక్సేంజి ద్వారా షేర్స్ కొన్నపుడుగాని, అమ్మినపుడు గాని బ్రోకర్ కమీషన్ ఎక్కువ ఉంటుంది. ఎందుకంటే బియస్ఇ డైరక్టుగా ఎవరితో ట్రాన్స్‌క్షన్ చేయదు. కనీసం 2 లేక ముగ్గురు బ్రోకర్స్ ద్వారా జరుగుతుంది. నేషనల్ స్టాక్ ఎక్సేంజి ద్వారా అయితే సభ్యత్వమును డైరక్టుగా ఏ ప్రదేశంలో వారికి కావలన్నా డైరక్టుగా ఇస్తుంది. అందువల్ల ఎగ్గుపు

మంది నేషనల్ స్టాక్ ఎక్సేంజి ద్వారా మాత్రమే చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. అన్ని కంపెనీల షేర్లు ఈ రెండు ఎక్సేంజీలలో తప్పనిసరిగా ట్రేడ్ అవుతాయి. అలా లిస్టయిన అన్ని కంపెనీలు ఎప్పటికపుడు కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని ఎక్సేంజిలకు విడిగా తెలియపరచాల్సి ఉంటుంది. ముఖ్యంగా కంపెనీ వార్షిక మీటింగు తేదీని, ఒకవేళ కంపెనీకి లాభంవస్తే అది ఇచ్చే డివిడెంటును, కంపెనీ యొక్క వార్షిక త్రైమాసిక ఫలితాలను, కంపెనీలో ఏదైనా కొత్తగా ప్రారంభించినా, బోనస్‌లను గాని, రైట్స్‌ను గాని ప్రకటించినపుడు వాటికి సంబందించిన రికార్డు తేదీని, కంపెనీలో ఏదైనా కొత్తగా పెట్టుబడిని పెంచిన, వాటి గురించి తప్పనిసరిగా సమాచారాన్ని ఎక్సేంజీలకు తెలియచేయాలి. అలాగే కంపెనీ యొక్క రిజిస్ట్రార్స్ మార్చుచేసినా అదికూడా స్టాక్ ఎక్సేంజిలకు తెలియచేయాలి. ఈ విధంగా లిస్టు అవడం వలన కంపెనీ గురించి అందరికి తెలుస్తుంది. అలాగే షేర్ హోల్డర్స్‌కి వారి దగ్గర ఉన్న షేర్స్ ఏ విధంగా ఎంత పరిమాణంలో లావాదేవీలు జరుగుతున్నాయో తెలుస్తుంది. దానిని బట్టి కూడా మనము షేర్స్‌ని అమ్మాలా, కొనాలో అనే నిర్ణయం తీసుకొనడానికి ఒక అవకాశం ఉంటుంది. అలాగే లిస్టెడ్ కంపెనీ షేర్స్‌మీద ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు ఋణాలు ఇవ్వడానికి దోహదం చేస్తాయి.

షేర్ మార్కెట్‌లో లావాదేవీలు :

ఇప్పటి దాకా స్టాక్ ఎక్సేంజీ అంటే ఏమిటో తెలుసుకొన్నాము కదా! కాని స్టాక్ ఎక్సేంజీలో లావాదేవీలు ఎలా జరుగుతాయో తెలుసుకొందాము! షేర్ మార్కెట్‌లో మిగతా మార్కెట్స్‌లో లాగా జనాలు గుమిగూడటం గలాటా చేయడం వంటివి ఏమి ఉండవు. షేర్ మార్కెట్‌లో సభ్యత్వం ఉన్న ప్రతి బ్రోకర్‌కి విధిగా కంప్యూటర్స్ ద్వారా అన్ని సంబంధిత స్టాక్ ఎక్సేంజీకి శాటిలైట్ ద్వారా అనుసంధానించబడి ఉంటాయి. ఈ కంప్యూటర్స్ అన్ని ప్రధాన స్టాక్ ఎక్సేంజి యొక్క సర్వర్‌కి అనుసంధానం చేయబడి ఉంటాయి. అంటే ఎక్కడ నుండి సమాచారం అయిన ప్రధాన స్టాక్ ఎక్సేంజి సర్వర్ దగ్గరకి వచ్చి తిరిగి అది ఎక్కడకు వెళ్ళాలో అక్కడకి వెళుతుంది. అలా ఎందుకు అంటే ఒక బ్రోకర్‌కి ఒక బ్రోకర్‌కి సంబంధం ఉండదు కదా! ఎవరు ఎంతరేటు పెడితే అంత రేటుకు దేశంలో ఎవరు అమ్మడానికి సిద్ధమైనా ఆ రెండు ధరలు

సరిపోతే ఆ ట్రాన్సాక్షన్ జరుగుతుంది. అందువల్ల ప్రతి బ్రోకర్ తమ షేర్స్‌ని కొనాలన్నా, అమ్మాలన్నా వారి యొక్క నిర్ణయపు ధరను కంప్యూటర్‌లో ఫీడ్ చేసి ఉంచుతాడు. ఆ ధర కంప్యూటర్‌లో ఏ ప్రదేశంలో అయితే ఉంటుందో దానిని మన కంప్యూటర్ వెదికి మనకి ఆ షేర్స్‌ని ఫిక్స్ చేస్తుంది. అంతా ఈ కంప్టూర్ ద్వారా మాత్రమే జరుగుతుంది. షేర్స్ హోల్డర్స్ బ్రోకర్‌కి వారి యొక్క ఆఫర్ ధరను తెలియచేస్తారు. బ్రోకర్ ఆ ఆఫర్ ధరను కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా కంప్యూటర్‌లో ఉంచడం జరుగుతుంది. లేకపోతే మనము ధర వచ్చిన తర్వాత చూద్దాము అని అనుకొని అపుడు మనము చెప్పి చేసేసరికి ఆఫర్ ఉండవచ్చు లేకపోవచ్చు. అందువల్ల ముందే కంప్యూటర్‌లో ఫీడ్ చేసి ఉంచడం మంచిది. ఈ కంప్యూటర్స్‌ని అనుసంధానం చేసి ఉంచడం వల్ల ఎక్సేంజీలో లిస్టయిన కంపెనీలు అన్ని డిస్‌ప్లే అవుతాయి.

షేర్స్ కొన్నా, అమ్మినా మనము డబ్బులు కట్టడమో, తీసుకోవడమో జరుగుతుంది. దానికి కూడా సెబి కొన్ని నిబంధనలు పెట్టింది. అవి ఏమిటంటే ప్రతి ఎక్సేంజీకి వారంలో ఒక రోజును డబ్బును ఇచ్చే రోజుగా (పే-ఇన్), ఒక రోజును మనకు డబ్బులు చెల్లించే రోజు (పే- అవుట్)గా నిర్ణయిస్తారు. మన యొక్క లావాదేవీలను బట్టి నిర్ణీత రోజుకు ముందే డబ్బులుగాని, షేర్ డెబిట్ స్లిప్స్‌ని గాని ఇవ్వాలి. వాటిని బ్రోకర్ విధిగా స్టాక్ ఎక్సేంజికి చెల్లించాలి. అలాగే బ్రోకర్ కూడా మన లావాదేవీలను బట్టి నిర్ణీత సమయంలో డబ్బులు చెల్లించడం, మన ఖాతాకి షేర్స్‌ని జమ చేయడం జరుగుతుంది. షేర్స్ లావాదేవీల చేయాలనుకొనేవారు విధిగా డిమాంట్ ఎకౌంట్ ఓపెన్ చేసుకోవాలి అంతేకాని మనము బ్రోకర్ ఎకౌంట్ ద్వారా చేద్దాములే అని అనుకోవడం తప్పు. ఎందుకంటే షేర్స్ ఉన్నయో అతను అమ్ముకొన్నాడో కూడా తెలియదు. ఎందుకంటే షేర్స్ డబ్బుతో సమానము! ఉదా: కరీంనగర్‌లో ఒకరు ఒక బ్రోకర్‌ని నమ్మి వారి దగ్గర ఉన్న 4 లక్షల షేర్స్‌ని కొనమని ఇచ్చారు. అలాగే ఆ షేర్స్‌ని బ్రోకర్ దగ్గరే ఉంచికొన్ని నెలలు కొన్ని లావాదేవీలు చేసాడు. తర్వాత ఆ వ్యక్తికి డబ్బులు అవసరమై బ్రోకర్‌ని షేర్స్‌ని అమ్మి డబ్బులు ఇవ్వమనగా ఇదిగో ఇస్తాను, అదిగో ఇస్తాను అని ఆ ఇన్వెస్టర్‌ని తిప్పుకొని ఒక రోజు ఎవరికి తెలియకుండా ఆ బ్రోకర్ ఊరు వదిలి వెళ్ళిపోయాడు. అందువల్ల ఇన్వెస్టర్ సరియైన బ్రోకర్‌ని ఎంచుకొని సొంత డీమాట్ ఎకౌంట్ ద్వారా షేర్స్

లావాదేవీలను నిర్వహించడం చాలా మంచిది. మనకు బ్రోకర్‌తో ఏవిధమైన సమస్య వచ్చినట్లయితే మన దగ్గర ఉన్న లావాదేవీలకు సంబంధించిన బ్రోకర్ ఇచ్చిన రాగితాలను తీసుకొని సెబీ దగ్గర వివరించి కంప్లైంట్ చేస్తే మనకు తగిన విధంగా పరిష్కారం చేయగలరు. అలాగే షేర్స్ కొనేటపుడు ప్రతి ఇన్వెస్టర్ మనము కొనే షేర్ ఫేస్ వాల్యూ రూ. 1/-, రూ.10/-, రూ.100/- లు తెలుసుకొని కొనాలి. ఎందుకంటే ఒక్కొక్క కంపెనీ ఒక్కొక్క విధంగా ఇచ్చి ఉండవచ్చు. తర్వాత అదే కంపెనీ ఆ షేర్స్‌ని స్ప్లిట్ చేసి ఉండవచ్చు. ఎందుకంటే మనకు తెలియక స్ప్లిట్ అయిన షేర్ ధరను చూసి బాగా తగ్గింది అని భ్రమపడి కొనే అవకాశం ఉంది. అందువల్ల విలువ తెలుసుకొని కొనడం చాలా మంచిది.

ఇన్వెస్టర్స్ తప్పనిసరిగా షేర్స్‌ని స్టాక్ మార్కెట్‌లో ఎపుడు అమ్మాలి,ఎపుడు కొనాలి, ఎన్ని రోజులు ఉంచుకోవాలి అనే విషయాల గురించి ఒక అవగాహన కలిగి ఉండటం చాలా అవసరము. ముందుగా మనము ఏ కంపెనీ షేర్స్‌ని కొనాలని అనుకొన్నామో అలాంటి వాటిని కొన్నింటిని సెలక్టుచేసుకోవాలి! ఆ తర్వాత ఆ కంపెనీ యొక్క వివరాలు అంటే కంపెనీ ప్రొడక్షన్ చేస్తుందా, లేదా కన్‌స్ట్రక్షన్ స్టేజీలో ఉందా, ఇపియస్, పి/ఇ నిష్పత్తి, బుక్ వాల్యూ ఎంత, ఎంత కిచ్చాడు, ఎంత వరకు వెళ్ళింది, అలాగే ఆ షేర్ యొక్క తక్కువ ధర ఎంత, అవి ఏ మార్కెట్ ఉన్నపుడు వచ్చాయి, ఎంత పరిమాణంలో లావాదేవీలు జరుగుతున్నాయి. ఒక సంవత్సరం క్రితం ఎంత డివిడెండ్ ఇచ్చింది. బోనస్‌గాని, రైట్స్‌గాని ఇచ్చిందా, అలాగే దాని ధర గత 3 నెలలుగా ఎలా ఉంటుంది అనే విషయాలను తెలుసుకోవాలి.

పెట్టుబడి గురించి ముందే ఒక అవగాహన :

మనము షేర్స్‌లో పెట్టుబడి పెట్టాలి అని అనుకొన్నపుడు ఎంతకాలం పెట్టుబడి ఉంచాలో ముందుగా ఒక నిర్ణయం తీసుకోవాలి. డబ్బులతో ఇప్పట్లో అవసరం లేదు అని అనుకొంటే ఒక విధమైన షేర్స్‌ను కొనాలి అలా కాకుండా తక్కువ కాలంలో కావాలి అంటే ఒక రకమైన షేర్స్‌లో పెట్టుబడి పెట్టాలి. ఎక్కువకాలం ఉంచాలి అను అనుకన్నపుడు షేర్ మార్కెట్ బాగా పతనం అయినపుడు బ్లూచిప్ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం మంచిది. బ్లూచిప్ కంపెనీలు అంటే ACC, BEL,

CIPLA, Dr. Reddy, Grasim, HDFC, ICICI, ITC, L&T, NTPC, Reliance, SBI, TCS, Wipro, ... ఇలా చాలా ఉన్నాయి. ఎందుకంటే వీటిలో పెట్టబడి పెట్టి ఒక సంవత్సరం వేచి ఉండగలిగితే మన పెట్టుబడికి తగిన లాభం తప్పనిసరిగా వస్తుంది. అలాగే వాటి గురించి అధైర్యపడకుండా ఉండగలము.

ఈ బ్లూ చిప్ కంపెనీలు అన్ని న్యూస్ పేపర్లలో షేర్ కాలమ్‌లో మొదటనే ఉంటాయి. అలా కాకుండా తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించుకోవాలి అని అనుకొంటే అపుడు కొన్ని రకాల స్పెక్యులేటివ్ షేర్స్‌లో పెట్టుబడి పెట్టాలి. ఎందుకంటే ఈ షేర్స్ మార్కెట్‌ను బట్టి పెరగడం తగ్గడం జరుగుతుంది. ఉదా : రిలయన్స్ గ్రూపు కాకపోతే ఇలాంటి షేర్స్ మీద పెట్టుబడి పెట్టి లాభం వస్తుంది అని గ్యారంటీగా చెప్పలేము. ఎందుకంటే ఏ రోజు మార్కెట్ ఎలా ఉంటుందో ఎవరూ అంచనా వేయలేరు కాబట్టి, ఇలాంటి స్పెక్యులేషన్‌లో డబ్బులకు రిస్క్ చాలా ఉంటుంది. కాని కంగారు పడకుండా ఒక ప్లాన్ ప్రకారం చేస్తే గ్యారంటీగా లాభంను తక్కువ సమయంలో సంపాదించగల అవకాశం లేకపోలేదు. ఈ స్పెక్యులేషన్ చేసేటపుడు కొంచెం లాభం వచ్చినా ఎక్కువ లాభం కావాలని ఆలోచించవద్దు. మనము మన పెట్టుబడి నష్టపోకుండా లాభం చూసినవాళ్ళము అవుతాము. కొంతమంది షేర్స్ కొన్న తర్వాత ఆ షేర్స్ పెరుగుతూ ఉంటే వాటిని ఇంకా పెరుగుతాయి అని అమ్మకుండా అలానే ఉంచుకుంటారు. కాని వారు నిర్ణయం తీసుకొనే సరికి మార్కెట్ పడిపోయ ఆ షేర్ ధర వారు కొన్న ధరకన్నా తక్కువకి వచ్చే అవకాశం ఉంది. ఈ తక్కువ కాలంలో పెట్టుబడి పెట్టే వారు వారు కొనే షేర్స్‌ని చాలా నిశితంగా పరిశీలించాలి. న్యూస్‌పేపర్స్‌లో సాధారణంగా ఇంగ్లీష్ న్యూస్ పేపర్స్‌లో ఏ షేర్స్ ఎక్కువ ట్రేడ్ అవుతాయి, ఏ ధరలు పెరిగాయి, ఏవి తగ్గాయి, అలాగే ఏ షేర్ అత్యధిక ధరకు వచ్చింది, ఏది తక్కువ ధరకి వచ్చింది అనే విషయాలు తప్పక ప్రచురిస్తాయి. వాటిని జాగ్రత్తగా అనుసరించి కూడా లాభమును సంపాదించే వీలుంటుంది. ఫండమెంటల్స్ బాగా ఉన్న వాటిమీద పెట్టుబడి పెడితే ఎక్కువ నష్టం వచ్చే అవకాశము తక్కువగా ఉంటుంది. ఏదైనా కంపెనీ యొక్క సమాచారం ముందే తెలిస్తే దానిని కంపెనీ న్యూస్‌ను బట్టి వాటిని కొనడమో, అమ్మడమో చేయాలి. కొన్ని రంగాలకి చెందిన షేర్స్‌లో పెట్టుబడి పెట్టడం చాలా మంచిది. ఐరన్, ఫార్మా, సిమెంట్ రంగాలలో పెట్టుబడి పెట్టడం చాలా మంచిది.

లిక్విడిటీ : షేర్ మార్కెట్‌లో షేర్స్ అమ్మకాలు, కొనుగోళ్ళు జరుగుతాయి కదా! షేర్స్ యొక్క పరిమాణాన్ని లిక్విడిటీ అని అంటారు. ప్రతి షేర్స్‌లో ఎంత పరిమాణం జరిగిందో పేపర్‌లో షేర్ కొటేషన్ ప్రక్కన వేస్తారు. ఈ లిక్విడిటీ ఎంత ఎక్కువ ఉంటే ఆ షేర్ అంత ఎక్కువ లిక్విడిటీ ఉన్నట్లు. ఒక కంపెనీ షేర్స్ రోజుకి 25,000 ట్రాన్సాక్షన్స్ జరిగితే అది మామూలు లిక్విడిటీ అని చెప్పవచ్చు. అదే 70,000లు ఉంటే సాటిస్‌ఫేక్టరీ అనీ చెప్పవచ్చు. అదే ఒక లక్షపైన ఉంటే చాలా మంచి లిక్విడిటీ అని చెప్పవచ్చు. అంటే ఈ లిక్విడిటీని బట్టి కూడా మనము ఎంచుకొన్న షేర్ ఎపుడయినా మార్కెట్‌లో అమ్ముకోవచ్చు అనే భావన కలుగుతుంది. మార్కెట్ మంచి స్థితిలో ఉన్నపుడు లక్షపైన లావాదేవీలు ఉండి మార్కెట్ తగ్గినపుడు కూడా 20000 ట్రాన్సాక్షన్స్ జరిగితే ఆ లిక్విడిటీ ఉన్న షేర్‌లో మరే ఇతర ఆలోచన లేకుండా తీసుకోవచ్చు ఎందుకంటే మార్కెట్ తగ్గినపుడు కొంటే గ్యారంటీగా మార్కెట్ పెరిగినపుడు కూడా తప్పనిసరిగా ఆ కంపెనీ షేర్ ధర, లిక్విడిటీ రెండు పెరిగి మనకు లాభాలు ఎక్కువ వచ్చే అవకాశము కలదు. మనము కొనుక్కొనే షేర్ మన లోకల్ మార్కెట్‌లోనే కాకుండా BSE, NSEలో కూడా తప్పనిసరిగా లిస్టయి ఉండాలి. ఎందుకంటే NSE, BSEలో లిస్టు అవ్వాలంటే ప్రతి కంపెనీ కొన్ని నియమ నిబంధనలు అనుసరించాలి. అలాంటివి పాటించని యెడల సెబి ఆ కంపెనీ షేర్సుని లిస్టింగునుండి తొలగించే అవకాశం ఉంటుంది.

మార్కెట్ పరిస్థితులు :

ప్రతి మార్కెట్‌కి ఒక సీజన్ ఒక అన్‌సీజన్ అనేవి రెండూ ఉంటాయి. అన్‌సీజన్‌లో ధర తక్కువగా ఉంటుంది. అదే సీజన్‌లో ధర ఎక్కువగా ఉంటుంది. అదే ఈ మార్కెట్‌లో మార్కెట్ ఎపుడు పెరుగుతుంది, ఎపుడు తగ్గుతుందో చెప్పడం కష్టము కాని ఈ షేర్ మార్కెట్‌లో కూడా పెరగడం, తగ్గడం జరుగుతుంది. లేకపోతే లావా దేవీలు నిర్వహించడం కష్టం. అందువల్ల మార్కెట్ బూమ్‌లో ఉన్నపుడు మన దగ్గర ఉన్న షేర్లను అమ్ముకోవాలి. అదే మార్కెట్ తగ్గినపుడు (క్రాష్) షేర్స్‌ని కొనుక్కోవడం చేస్తే మంచిది. బూమ్ ఉన్నపుడు షేర్ ధరలు ఎక్కువగా ఉంటాయి. అదే క్రాష్ టైములో షేర్స్ యొక్క ధరలు బాగా పతనం అవుతాయి. కాని బ్లూ చిప్

కంపెనీలు మాత్రము క్రాష్ టైమ్‌లో అంత పడిపోవు. కాని స్పెక్యులేటివ్ షేర్స్‌లో ఈ తడా బాగా కనిపిస్తుంది. క్రాష్ మార్కెట్‌లో షేర్స్‌ను కొనేటపుడు ఆ షేర్ కంపెనీ వివరాలు తెలుసుకొని, క్రాష్ మార్కెట్ అని పడిందా లేదా మరేదోకారణం వల్ల తగ్గిందాఅని జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

ఒకసారి ఏదైనా కంపెనీ షేర్ కొన్న తర్వాత దాని గురించి ఆలోచించండి. ఎఎందువల్ల అంటే మంచి షేర్స్ కొన్న తర్వాత కంపెనీ లాస్‌లు వచ్చి కూడా తగ్గవచ్చు. కొంతమంది మన దగ్గర ఎక్సెస్ డబ్బులు - ఉన్నాయి వాటిని బాంకులో పెడితే తక్కువ వడ్డీ వస్తుంది, అదే షేర్స్‌లో పెడితే లాభం వస్తుంది అని పెట్టుబడి పెట్టే వారు వాటిని జాగ్రత్తగా చూస్తుండాలి. అంతేకాని కొన్నాము ఒక సం॥ తర్వాత చూద్దాము అని అనుకొంటే ఆ షేర్ సంగతి ఇంతే. ఉదాహరణకి మార్కెట్‌లో యస్.బి.ఐ. 1950 ఉన్నపుడు 1:2 నిష్పత్తిలో రైట్స్ 1650కి ఇస్తామని ప్రకటించారు. ఆ సమయంలో చాలా మంది కొని దాని గురించి వదిలేశారు. కాని అవి అనూహ్యంగా మార్కెట్ బూమ్‌లో ఉండి 2550 దాకా వెళ్ళింది. ఆ సమయంలో అమ్ముకొంటే 100 షేర్స్‌కి 60,000 లాభం వచ్చేది. ఆ ధర కూడా ఒక 15 రో॥లలోనే పెరిగింది.కాని అది 3000 దాకా వెళుతుందని చాలా మంది దానిని అమ్ముకోలేదు. కాని మార్కెట్ క్రాష్ అవడం వల్ల ఇష్యూ డేట్‌కి 1900కి వచ్చింది. అయినా అమ్మలేదు. తర్వాత మార్కెట్ పూర్తిగా ద్రవ్యోల్బణం, ముడిచమురు ధరలు, ఫారిన్ మార్కెట్‌లో పెరగడం వంటి వాటివల్ల మార్కెట్ బాగా క్రాష్ అయింది. ఆ మార్కెట్‌లో రైట్స్ ఇష్యూడేట్ తర్వాత యస్.బి.ఐ., తగ్గి 1100 లకు చేరింది. అంటే రైట్స్ ధరకన్నా తక్కువకు పడిపోయింది. ఇక్కడ చూడండి కంపెనీ రిజల్ట్సు అన్నీ బాగుండి కూడా మార్కెట్ క్రాష్ వల్ల అది అంత ధరకి తగ్గిపోయింది. తర్వాత మన పాలకపక్షం అవిశ్వాసతీర్మానంలో గెలవగానే దాని ధర మరల పెరుగుతూ వచ్చి ఆగష్టు మొదటి వారంలో రైట్స్ ఇష్యూ ధరకి దగ్గరగా వచ్చింది. కాబట్టి మార్కెట్‌లో షేర్స్ కొనాలనుకొనేవారు జాగ్రత్తగా మార్కెట్‌ను పరిశీలించి మనకు దొరకని షేర్స్‌ని కూడా క్రాష్ మార్కెట్‌లో కొనుక్కొనవచ్చు. షేర్స్‌ని కొని గాలిలో రెక్కలు కట్టి కలల్లో ఇల్లు కట్టరాదు. ఎందుకంటే మనదగ్గర ఉన్న షేర్ మార్కెట్‌లో పెరిగినపుడు అమ్మి డబ్బులు తీసుకొంటేనే లాభం వచ్చినట్లు. అలా కాకుండా మన షేర్ మనదగ్గరే ఉంచుకొని ధరని చూసి గాలిలో మేడలు ఎపుడూ కట్టవద్దని మనకి అర్థమవుతుంది.

ఇంకా కొంతమంది ఇన్వెష్టర్లు ఉంటారు. వారు బ్లూచిప్ షేర్స్‌ని మాత్రమే కొంటారు. వారు రోజూ షేర్స్‌ని, వాటి ధరని, మార్కెట్‌ని రోజూ చూస్తుంటారు. వారు కొన్న షేర్స్ ధరలు పెరిగితే తెగ సంబరపడిపోతారు. అపుడు తమ షేర్లకు వచ్చిన లాభాలను ఊహించుకొని గాలిలోనే మేడ కడతారు. అదే మార్కెట్ క్రాష్ అయినపుడు వాటి ధరలు పతనమైనపుడు వారికి బోల్డంత నష్టము వచ్చిందని తెగ బాధ పడిపోతారు. మళ్ళీ పెరుగుతాయిలే అని అనుకొంటారు.కాని అలాంటివారు కూడా షేర్స్‌ని తమ వద్ద శాశ్వతంగా ఉంచుకోవద్దని మనవి. ఎందుకంటే పెరిగినపుడు అమ్మి తగ్గినపుడు కొంటుంటేనే కదా, మనకి లాభం వచ్చేది. అలా కాకుండా షేర్స్‌ని మన దగ్గరే ఉంచుకొని పెరిగినపుడు ఆనందపడి, తగ్గినపుడు బాధపడి ప్రయోజనం లేదు, అలా కాకుండా షేర్స్ లావాదేవీలను జరిపినపుడు మన చేతికి లాభము వచ్చినపుడే కదా మనకి ఆనందము. అలాంటివారికి ఇంకొక సూచన. వారి ఆ షేర్స్‌ని అమ్మి డబ్బులు తీసుకువస్తే ఆ డబ్బులు ఖర్చు అయి పోతాయోమోనని అనుకొనేవారు వారు కొన్న షేర్స్‌ని ఎక్కువ ధరకి అమ్మిన తర్వాత వచ్చిన డబ్బుతో వేరొక మంచి షేర్స్‌ని కొనండి. లేదా కొన్న రోజులు ఆగి వారు ఏది అయితే అమ్మరో అదే షేర్స్‌ని ఎక్కువ కొనండి. అంతేగాని షేర్స్‌ని శాశ్వతంగా మీ దగ్గర ఉంచుకొనవద్దని మనవి. నిజమైన షేర్స్ వ్యాపారం చేసేటపుడు ఏ ఒక్క షేర్లును తన దగ్గర ఎక్కువ కాలం ఉంచుకోడు. ఇలాంటి వారు ఎపుడు షేర్స్‌ని అమ్మడం, కొనడం చేస్తూనే ఉంటాడు. ఇంకొంతమంది షేర్స్‌ని ఎవరో చెప్పారని చాలా ఎక్కువ ధరలో కొంటారు. కాని వారి దురదృష్టం కొద్దీ వారు కొన్న తర్వాత రోజునుండి పడిపోవడం మొదలు పెట్టింది అనుకోండి. వెంటనే మన దగ్గర డబ్బులు ఉంటే తగ్గుతున్నపుడు కూడా షేర్స్‌ని కొని ఏవరేజి చేయండి. అలా డబ్బులు లేవు అని అనుకొన్నపుడు రోజు తగ్గుతున్నపుడు 1 రోజు లేక 2 రోజుల్లో దానిని అమ్మివేస్తే వచ్చే నష్టము తక్కువ. కాని అందరూ మళ్ళీ పెరుగుతుందిలే అని అలా చూస్తూ ఉంటారు. పూర్తిగా తగ్గిన తర్వాత ఏమీ చేయలేరు. ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే ఏ షేర్ ఎంత తగ్గుతుంది, ఎపుడ ఎంత పెరుగుతుందో అంచనా వేయడం చాలా కష్టము. ప్రస్తుత ఉన్న మార్కెట్‌లో స్వల్ప కాలంలో డబ్బులు సంపాదించాలి అంటే రిలయన్స్ గ్రూపుమీద పెట్టండి. ఎందువల్ల

మార్కెట్‌లో రిలయన్స్‌పై ఎక్కువ లావాదేవీలు జరుగుతున్నాయి ఎందుకంటే విదేశీ మార్కెట్‌లో చమురు ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. అందువల్ల ఈ రిలయన్స్ షేర్స్‌మీద స్వల్పకాలంలో డబ్బులు బాగా సంపాదించిన వాళ్ళు చాలామంది ఉన్నారు. వీలైనంత వరకు బూమ్ మార్కెట్‌లో షేర్స్ లావాదేవీలు జాగ్రత్త.

బేర్ మార్కెట్‌లో డబ్బు ఏవిధంగా ఇన్వెస్ట్ చేయాలి :

క్రాష్ మార్కెట్‌లో మన మనస్సుకు నచ్చిన ఒక షేర్ మనకు కావలసిన ధరకు వచ్చిందనుకోండి, వెంటనే మన దగ్గర ఉన్న మొత్తం డబ్బును పెట్టి ఒకేసారి కొనవద్దు. ఎందుకంటే మార్కెట్ ఇంకా క్రాష్ అయితే ఇంక తగ్గవచ్చు. లేదా పెరగవచ్చు. అందువల్ల ఉదా: ఒకషేర్ 50/లు చొప్పును 50 కొన్నామనుకోండి, తర్వాత రోజు అదే షేర్ రూ. 40/లకు పడిపోయినపుడు మళ్ళీ ఇంకకొ 50 షేర్లు కొని ఏవరేజ్ చేయండి. అందువల్ల మనము కొన్న షేర్ ధర 50+40 / 2 = 45/- లు అవుతుంది. ఇలా ఏవరేజ్ చేస్తూ కొంటే మంచిది. ఇలాంటివి అన్నీ ఎక్కువకాలం కోసం అని అనుకొని మాత్రమే కొనాలి. ఎందుకంటే క్రాష్ అయిన మార్కెట్ ఎప్పుడు పెరుగుతుందో అంచనా వేయలేము కదా, అందువల్ల ఏవరేజ్ జాగ్రత్తగా చేస్తే మన షేర్స్‌కి నష్టం అంత ఎక్కువ ఉండదు. ఎప్పుడయినా మనము షేర్స్‌ని కొన్నపుడు మనకు కొంచెం లాభం వస్తే అమ్మేసే విధంగా ఉండాలి.

షేర్స్ కొనడానికి గాని, షేర్స్ అమ్మడానికి గాని మార్కెట్‌కి వెళ్ళినపుడు అక్కడ ఉన్న ఇతరుల సలహాలను, పుకార్లను అస్సలు నమ్మవద్దు. ఎందుకంటే మనము మార్కెట్‌కి వెళ్ళే ముందే ఒక గట్టి నిర్ణయం తీసుకొని వెళితే మంచిది. అంతేగాని అక్కడకి, వెళ్ళిన తర్వాత చూద్దామంటే అని అనుకోవద్దు. ఏ ఇన్వెష్టర్ కయినా మేము ఇచ్చే ఒక చిన్న సలహా మార్కెట్‌లో ఏ షేర్ కొన్నా దానికి కొంచెం లాభం వచ్చినా అమ్మేసి ఆ లాభాన్ని ఆనందించండి. అంతేగాని అత్యాసకి పోయి నష్టపోవద్దని మనవి. ఇంకా బాగా లాభం వస్తుందని గట్టి నమ్మకం ఉంటే సగం అన్నా అమ్మి మిగతావి అలా ఉంచుకోండి. దానివల్ల మార్కెట్ పెరిగినా, తగ్గినా మనకు డబ్బుంటు ఉండదు. అంతెందుకు మొన్న లోక్‌సభలో అవిశ్వాసతీర్మానంలో గవర్నమెంటు గ్యారంటీగా పడిపోతుంది మార్కెట్ పడిపోతుందని కొంతమంది అనుకొన్నారు.

ఎందుకంటే ఓటింగురోజు బిజెపి వాళ్ళకి డబ్బులు ఇవ్వచూపారని లోక్‌సభలో గొడవ జరిగింది. అందువల్ల గ్యారంటీగా మార్కెట్ పడిపోతుంది అని అనుకొని చాలా మంది షేర్స్‌ని అమ్మేశారు. కాని మార్కెట్ అయిపోయిన తర్వాత 8 గం॥ల ఓటింగులో కాంగ్రెస్ గెలిచింది. తద్వారా ఉదయానికి మార్కెట్ 500 పాయింట్లు పెరిగి షేర్ ధరలు అనూహ్యంగా పెరిగాయి. అందువల్ల ఈ మార్కెట్ ఒక్కరోజులో ఎలా మారుతుందో ఎవరూ చెప్పలేరు. అందువల్ల మార్కెట్లలో చాలా జాగ్రత్తగా ఉండాలి. షేర్ మార్కెట్‌లో ఉన్న పెద్ద పెద్ద ఆపరేటర్లు వారు కొనే షేర్స్ గురించి ఎవరితోనూ డిస్కస్‌చేయరు. వారు వారికి కావలసిన షేర్స్ ఎవరికి తెలియకుండా మార్కెట్‌లో కొనుక్కుంటూ వెళతారు. మార్కెట్‌లో వారి యొక్క షేర్స్ ధర పెరగగానే వారే రకరకాల పుకార్లు, వదంతులను సృష్టిస్తారు. ఆ షేర్ ధర ఎపుడూ లేని ధరకి వెళుతుంది అని, కంపెనీ బోనస్ ఇస్తుందట.... ఇలాంటి పుకార్లను సృష్టిస్తారు. ఇవి విని సామాన్య ఇన్వెష్టర్ ఆ షేర్స్‌ని కొని నష్టపోతాడు. అందువల్ల ఎవ్వరి సలహాలను పాటించవద్దు. ఎవరైనా ఆపరేటర్ నేను ఫలానా షేర్స్ కొంటున్నాను అని చెప్పాడంటే అతను మనల్ని బోల్తా కొట్టించడానికి మాత్రమే అని గుర్తుంచుకోండి. ఈ పుకార్లు ప్రజలు నమ్మడం కోసం కొన్ని పత్రికలల్లో కూడా న్యూస్ వ్రాయించడం జరుగుతుంది. వీలైనంత వరకు స్టాక్ మార్కెట్‌కి వెళ్ళకుండా ఇంటిదగ్గర ఉండి మీకు కావలసిన షేర్స్‌నికొని, అమ్మండి. ఏదైనా చెక్‌గాని, షేర్స్‌గాని ఇవ్వాల్సివస్తే ట్రేడింగ్ అయిన తర్వాత ఆఫీసుకి వెళ్ళండి ఎవరి మాటలు నమ్మి మీ నిర్ణయాన్ని మార్చుకోవద్దు. మీకు సలహాలు కావాలి అంటే కొంతమంది స్టాక్ మార్కెట్ ఎనలిస్ట్స్ ఉంటారు. వారు ఎపుడూ ఈ మార్కెట్‌ను పరిశీలుస్తూ ఉంటారు. వారు ప్రతి నెలకి కొంత డబ్బును మన దగ్గర నుండి తీసుకొని నెల మొత్తం కూడా మనము ఏ షేర్స్ కొంటే మంచిది, ఏది అమ్మితే మంచిది, మార్కెట్ విశేషాలను ఎప్పటికపుడు యస్.యమ్.యస్. ద్వారా మనకు తెలియచేస్తూ ఉంటారు. వారి సలహాలను జాగ్రత్తగా పరిశీలించి మీ నిర్ణయం మీరు జాగ్రత్తగా తీసుకోవడం మంచిది.

ఎటువంటి వారైనా, ఎంత అనుభవము ఉన్న వారైనా ఈ స్టాక్ మార్కెట్‌లో లాభ నష్టాలను చవి చూడవలసినదే, ఎవరైనా షేర్ మార్కెట్‌లో నాకు నష్టము రాలేదు

అని చెప్పాడంటే అతను మనకు అబద్దము చెప్పాడని అర్థము. ఎందుకంటే జరగబోయేది ఊహించి చెప్పడానికి భగవంతుడు కాదు కదా! కాకపోతే కొంచెం ఆలోచించి మార్కెట్ బాగా కుప్పకూలిపోయినపుడు కొన్ని ఫండమెంటల్స్ ఉన్న షేర్స్‌ని కొని కొంతకాలము మార్కెట్ పెరిగేవరకు వేచి ఉన్నట్లయితే తప్పనిసరిగా లాభము వస్తుంది గాని నష్టము రాదు, అలాగే షేర్స్ కొనేటపుడు గడిచిన 3 సం॥లలో ఆ కంపెనీ షేర్ ధర ఏ విధంగా ఉంది, పి/ఇ విలువ... మొదలైన వటిని పరిగణలోనికి తీసుకొని షేర్స్ కొనవలెను. ఒకసారి కంపెనీ లాభాల్లో ఉన్నప్పటికీ అది కట్టవలసిన అప్పు కంపెనీ ఈక్విటీ కన్నా ఎక్కువ ఉంటే ఆ కంపెనీ తొందరలోనే మూతబడే అవకాశం ఉన్నట్లేనని గమనించాలి. అలాగే ఏదైనా కంపెనీ ప్రతి సంవత్సరం ఇచ్చే లాభాలు పెరుగుతూ ఉన్నట్లయితే అటువంటి షేర్స్‌ని కొనడం కూడా చాలా లాభము. ఇంకా కొంతమంది షేర్ మార్కెట్‌లో ఎంత డబ్బు పోగొట్టుకున్నా కూడా వారు అది బయటకు చెప్పకుండా తమకి లాభాలు వచ్చాయని మనల్ని బోల్తా కొట్టిస్తారు. స్టాక్‌మార్కెట్‌లో నష్టం రానివారు అంటూ ఎవరూ ఉండరు. ఒకవేళ నష్టం వస్తే మళ్ళీ దానిలో ఎలా లాభం సంపాదించాలో ఆలోచించాలి. షేర్ మార్కెట్‌ను బట్టి మన ఆలోచన ఉండాలి కాని మన ఆలోచన ప్రకారం షేర్‌మార్కెట్ ఉండాలి అని అనుకోవడం మన మూర్ఖత్వమే అవుతుంది. ప్రతి ఒక్కరు స్టాక్ మార్కెట్‌లో ఏదో ఒకసారి నష్టపోవడం మామూలే కాని మనముఎందుకు నష్టపడవలసి వచ్చింది అని ఆత్మాలోకన చేసుకొంటే మనము ఎక్కడ తప్పు చేశామో మనకే ఒక ఐడియా వస్తుంది. దానివల్ల అలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోగలుగుతాము. ఎవరైతే చేసిన తప్పును మరల మరల చేయకుండా ఉంటారో వారే ఈ స్టాక్ మార్కెట్‌లో నిజమైన విజేతలుగా మిగులుతారు. షేర్ మార్కెట్‌లో వ్యాపారం చేసేవారికి ఓర్పు, సహనము, చాల చాలా అవసరము. మార్కెట్ ఉన్నంతసేపు మార్కెట్‌ను వీక్షిస్తూ ఉంటే మంచిది. అలాగే ఎక్కువ లాభం రావాలి అనే ఆగకుండా లేకుంటే చాలా మంచిది. ఎందుకంటే "దురాశ దుఃఖమునకు చేటు" అని పెద్దల ఎపుడూ అంటూనే ఉంటారు. మనము పెట్టిన పెట్టుబడి 1000లు అనుకొంటే ఒక రోజుకి 10% పెరిగితే 100లు వస్తే చాలా ఎక్కువ వచ్చినట్లే. అందువల్ల ఎక్కువ లాభం కావాలి అని రోద్దునపడి అప్పులపాలుకావద్దని మనవి అలాగే

మంచి బ్రోకర్ మనము ఏదైనా షేర్ కొని మనము మర్చిపోయినా మన షేర్‌కి లాభము రగానే మనకి ఫోన్ చేసి మరీ గుర్తు చేస్తాడు. అలాంటి మంచి బ్రోకర్స్‌ను ఎపుడూ వదులుకోవద్దు. ఫోన్‌లో షేర్ మార్కెట్ చేసేవారు మాత్రమే ఖచ్చితంగా షేర్‌ని ఫలానా ధరకి కొనమనే, లేదా ఫోన్ చేసినపుడు ఉన్న ధర ఎంతో తెలుసుకొని అపుడే మన ట్రాన్సాక్షన్స్‌ని ముగిస్తే చాల మంచింది. ఇంకొక ముఖ్యవిషయము ఎపుడూ కూడా ఈ షేర్‌మార్కెట్‌ను క్లయింట్ బిజినెస్ చేసే బ్రోకర్ ద్వారా మాత్రమే చేస్తే చాలా మంచిది. ఎందుకంటే మన బ్రోకర్ తన సొంత వ్యాపారము చేసేవాడు అయితే మన మీద అంత కాన్‌సంట్రేట్ చేయలేడు. ఎందుకంటే అతను తన సొంత వ్యాపారంలో ఏదైనా నష్టము వస్తే దాని ప్రభావము మన మీద కూడా ఉంటుంది. ఒకటి మాత్రము ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. అది ఏమిటంటే చదువు అంతగా రానివారు ఈ షేర్ మార్కెట్‌లో వ్యాపారం చేసేటపుడు ఖచ్చితంగా కొనడానికి, అమ్మడానికి బ్రోకర్ ఎంత కమీషన్ తీసుకొంటారు, అదే స్పెక్యులేషన్‌కి ఎంత తీసుకొంటారు, డీమాట్‌లో ఎలా ఆపరేట్ చేయాలి, ఇలాంటి విషయాలను సొంతంగా తెలుసుకొని ఉండాలి. అంతేగాని బ్రోకర్‌మీద ఆధారపడి ఉండకూడదు. ఎందుకంటే మన షేర్స్‌ని వాళ్ళచేతికి అప్పచెప్పినపుడు వారు ఖచ్చితంగా ఏమి చేస్తున్నారనే విషయం మనకు తెలియదు. అంతా అయిపోయాక వాళ్ళు ముందే చెప్పాం మీరు ఓకె అన్న తర్వాతనే చేశాం కదా అని చేతులెత్తే అవకాశము ఎక్కువ. అందువల్ల ఎవరిది వారు చేసుకోవడం ఉత్తమము అలాగే ఏ బ్రోకర్‌కి కూడా మన డీమ్యాట్ స్లిప్స్ సంతకము పెట్టి కంపెనీ పేరు బ్రోకర్‌ని రాసుకోమని ఇవ్వద్దు. తప్పనిసరిగా కంపెనీ పేరువ్రాసి మిగతా ఖాళీలను కొట్టివేయండి.

షేర్ మార్కెట్‌లో బదలా ఎలా చేస్తారు :

ఒకపుడు ఈ బదలా షేర్ మార్కెట్‌లో విపరీతంగా నడిచేది. అంటే మన దగ్గర డబ్బులు లేనపుడు ఎవరో 3వ పార్టీవారు మనకి పెట్టుబడి పెట్టి వారం వారం వడ్డీ వేయడం. ఇది సుమారుగా వారానికి 1.5% నుండి 2% ఉంటుంది. అంటే కొంతమంది ఇన్వెష్టర్లు తమ దగ్గర డబ్బులు లేనపుడు ఈ బదలా ద్వారా వ్యాపారం చేస్తారు. వారు సాధారణంగా మార్కెట్ బూమ్‌లో ఉన్నపుడు మాత్రమే ఈ వ్యాపారం

చేస్తారు. ఎందుకంటే ఈ బూమ్‌లో మార్కెట్ రోజురోజుకి పెరుగుతూ ఉంటే ఇన్వెష్టర్‌కి ఎక్కడి లేని ధైర్యం వస్తుంది. అందువల్ల బయట వ్యక్తి పెట్టుబడి పెట్టడం ద్వారా షేర్స్‌ని కొంటారు. ఉదాహరణకి ఒక షేర్ ధర 10% ఒక వారంలో పెరిగింది అనుకొంటే, పెట్టుబడి కమీషన్ అంతా కలిపి 3% పోయినా 7% లాభం వస్తుంది కదా! అంటే జేబులోనుండి ఒక రూపాయి లేకుండా డబ్బులు సంపాటించుకోవడం అన్నమాట. అదే ఒక్కసారి మార్కెట్ రివర్స్ అయి క్షీణిస్తే అతనికి ఎంత నష్టం వస్తుందో ఆలోచన చేయండి మీకే అర్థమవుతుంది. ఈ విధంగా ఇంతకు ముందు బి.యస్.ఇ.,లో వారం వారం బదలాలు ఉండేయి. దీనిని అడ్డుపెట్టుకొని చాలా ఫైనాన్స్ కంపెనీలు, బ్రోకర్ల లావాదేవీలు నిర్వహిస్తున్నాయి. బి.యస్.ఇ. ఈ విధమైన బదలాయిలను నిషేధించింది. ఇపుడు అదే బదలాని ప్రైవేటు వ్యక్తుల ద్వారా కూడా చేస్తున్నారు. కాని అలాంటి లావాదేవీలకు స్టాక్‌ఎక్సేంజికి, సెబీకి సంబంధము లేదు. మన దగ్గర కొంత డబ్బు ఉండి వ్యాపారం చేయడం మంచిది. అంతేగాని ఎవరో ఏదో ఇస్తున్నారని వ్యాపారం చేసి నష్టపోవద్దు. అలాగే కొన్ని ఆన్‌లైన్ ట్రేడింగ్ చేసే సంస్థలు ఇన్వెష్టర్లు దగ్గర కొంత డబ్బు డిపాజిట్ కట్టించుకొని మనకు మనము కట్టిన దానికి ఒక 5 రెట్లు ఎక్కువ డబ్బులకు లావాదేవీలు చేసుకొనే వీలు కల్పిస్తున్నాయి. వెంటనే ఇన్వెష్టర్ సొంత డబ్బుతో వ్యాపారం మానేసి స్పెక్యులేషన్‌కి మొదలు పెడతాడు. అలా 10 లావాదేవీలు చేసి చూస్తే ఏముంటుంది. మనకు నష్టం తప్ప ఏమీ ఉండదు. ఎందుకంటే మనము స్పెక్యులేషన్ చేసేటపుడు ముందు వెనకా ఆలోచించకుండా చేస్తాము. అందువల్ల నష్టం తప్ప లాభం రాదు అని నా నమ్మకము.కాని దానిని జాగ్రత్తగా చేస్తే లాభము వచ్చే అవకాశము లేకపోలేదు. అందువల్ల ఎప్పటికయినా సొంత డబ్బుతో వ్యాపారం చేయడం చాలా ఉత్తమము.

షేర్స్ కొనేముందు పరిగణనలోకి తీసుకోవల్సిన అంశాలు :

బోనస్ షేర్స్ : కొన్ని కంపెనీలు బోనస్ షేర్స్‌ని ప్రకటిస్తాయి. అసలు బోనస్ షేర్స్ అంటే ఏమిటో ముందుగా తెలుసుకొందాము. ఉదాహరణకి ఒక కంపెనీ తనకు వచ్చిన లాభాలను మొత్తం వాటాదార్లకు డివిడెండ్ రూపంలో పంచి పెట్టదు. వచ్చిన లాభంలో కొంత సొమ్మును రిజర్వ్‌ఫండ్‌గా వుంచి మిగిలిన [illegible]

హోల్డర్స్‌కి డివిడెండ్ రూపంలో పంచుతుంది. ఈ విధంగా ఒక 4 లేక 5 సం।। లాభాలతో నడిచిన తర్వాత ఆ కంపెనీ రిజర్వ్‌ఫండ్ కూడా చాలా పెరుగుతుంది. అలాంటి సందర్భాలలో కంపెనీ తర్వాత సంవత్సరము వాటాదార్లకు వారి సొమ్మును రిజర్వ్‌గా ఉంచిన దానిని కంపెనీ బోనస్ రూపంలో వారి పెట్టుబడికి తగ్గట్టు షేర్స్‌ని ఇవ్వడం జరుగుతుంది. బోనస్‌ను ఇవ్వడానికి కూడా కొన్ని రూల్స్ ఉన్నాయి. రిజర్వ్‌రూపంలో ఉన్న లాభాన్ని కంపెనీ ఆడిటర్స్ ఎకౌంట్స్‌లో బుక్ వాల్యూగా తీసుకొంటారు. సరే అసలు బుక్ వాల్యూ ఎంత ఉంటే బోనస్ ఇస్తుంది అనే అనుమానం మీకు కలుగువచ్చు. సాధారణంగా బుక్ వాల్యూ 40 రూ.లు ఉంటే దాని ఫేస్ వాల్యూకు 4 రెట్లు రిజర్వ్‌లు ఉన్నాయని మనము గ్రహించవచ్చు. ఈ బోనస్ షేర్స్‌ని కంపెనీ యొక్క డైరక్టర్స్ ఎన్ని ఇవ్వాలి... ఎపుడు ఇవ్వాలి అనే విషయాలను నిర్ణయిస్తారు. ఈ సమాచారం కొంతమంది బ్రోకర్లు ముందే తెలుసుకొని ఆ షేర్ ధరలను విపరీతంగా పెంచుతారు.

బోనస్‌ను ప్రకటించే కంపెనీలు కొన్ని ముఖ్యమైన విధానాలు అనుసరించాలి, అని సెబి ఒక నిబంధనను పెట్టింది. దాని ప్రకారము బోనస్‌లను ప్రకటించే కంపెనీల బుక్ వాల్యూ 35కు మించి ఉండాలి. అలాగే బోనస్‌ను ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్న ముందు సంవత్సరము నుండి ఆ కంపెనీ ఇంకొక పబ్లిక్ ఇష్యూ ఇచ్చి ఉండకూడదు. అలాగే రైట్స్‌ని కూడా ఇచ్చి ఉండకూడదు. అలాగే కంపెనీ లాభాలు ప్రతి సంవత్సరము గణనీయంగా పెరుగుతూ ఉండాలి. అలాగే కంపెనీ రిజర్వ్‌లు బోనస్ ఇచ్చినా కూడా దాని ప్రభావం కంపెనీమీద పడేటట్లుగా ఉండకూడదు. వీటన్నింటికి మించి నిర్ణయాన్ని ప్రకటించాల్సిన కంపెనీ డైరక్టర్లు అందరూ ఒక ఏకాభిప్రాయానికి రాగలిగే మనస్తత్వం, అలాగే లాభాలను వాటాదారులకు పంచి పెట్టాలనే గొప్ప ఆశయము కలవారై ఉండాలి సుమా! అందువల్ల బుక్ వాల్యూని జాగ్రత్తగా పరిశీలించి అప్పటికి కంపెనీ ఎన్నిసార్లు బోనస్ ఇచ్చింది అనే విషయాన్నే పరిశీలిస్తే మనకు అర్థమవుతుంది. కాని కొన్ని కంపెనీల బుక్ వాల్యూ 100కి పైన ఉండి కూడా బోనస్ ఇవ్వని కంపెనీలు కూడా ఉన్నాయి. బోనస్ అనేది కంపెనీ డైరక్టర్‌ల యొక్క వారి వారి మనస్సులను బట్టి ఉంటుంది. అలా కాకుండా కొన్ని కంపెనీలు మార్కెట్‌లో లిక్విడిటీ

బాగా ఉండి ధర కూడా బాగా ఉన్నవి ఉంటాయి. అలాంటి కంపెనీల వాళ్ళు వాళ్ళ దగ్గర ఉన్న ఈక్విటీని పెంచుకొని బోనస్‌ను ప్రకటించే ముందు ఆ విషయాన్ని బ్రోకర్స్ ద్వారా మార్కెట్‌లో ఆ విషయాన్ని ముదే పుకారు లేపుతారు. అది ఆటోమాటిక్‌గా ధర బాగా పెరుగుతుంది. అటువంటి టైములో వారి దగ్గర తక్కువలో కొన్న షేర్స్‌ని అన్నింటిని అమ్మి లాభ పడతారు.

కొన్ని రోజులకి కంపెనీ బోనస్ ప్రకటిస్తుంది. దాని మీద ఆశతో కొన్న ఇన్వెష్టర్లు అందరికీ బోనస్ వస్తుంది. కాని బోనస్ షేర్స్ రాగానే ఈక్విటీ పెరుగుతుంది. ఆటోమాటిక్‌గా ఫండ్‌మెంటల్స్ సరిగా లేని కారణంగా షేర్‌ధర బాగా పతనమవుతుంది. అందువల్ల కంపెనీ బోనస్ ప్రకటించింది అనగానే షేర్స్‌ను కొనవద్దని మా సూచన. ఆ కంపెనీ ఏదైనా బోనస్ ప్రకటిస్తే ముందుగా ఆ కంపెనీ యొక్క లాభనష్టాలను తెలుసుకోవాలి. అలాగే గడిచిన 3 లేక 4 సం।।లలో కంపెనీ డివిడెండ్ ఇస్తూ వస్తుందా లేదా అనే విషయాలను కూడా పరిశీలించాలి.

షేర్స్ బాగా మార్కెట్‌లో ట్రేడ్ అవుతున్నాయా! అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే షేర్స్‌ను కొనండి. అలాగే బోనస్ ఏ నిష్పత్తిలో ఇస్తున్నారో కూడా చూడండి. ఎందుకంటే ఇచ్చే నిష్పత్తిని బట్టి మార్కెట్‌లో షేర్స్ యొక్క పరిమాణం కూడా పెరుగుతుంది. అది ఎలా అంటే కంపెనీ 1:1 బోనస్ ప్రకటిస్తే ప్రతి ఒక్కరు దగ్గర ఉన్న షేర్స్ డబుల్ అయిపోతాయి. అలాగే కొన్ని కంపెనీలు బోనస్ ప్రకటిస్తాయి. కాని అప్పటి వరకు డివిడెండ్ కూడా ప్రకటించి ఉండి ఉండలేదు.

అలాంటపుడు మీరు జాగ్రత్తగా పరిశీలిస్తే దానిలో కంపెనీ వాటా చాలా తక్కువ ఉంటుంది. ఎందుకంటే వారు ఒక ప్లాను ప్రకారం వారి ధర ఉన్న వాటాను మార్కెట్‌లో అమ్మేసి సొమ్ముచేసుకొని తర్వాతి బోనస్ ప్రకటించే కంపెనీలు కూడా చాలా ఉన్నాయి. అందువల్ల కంపెనీని ప్రమోట్ చేసే ప్రమోటర్ల యొక్క షేరు ఎంత ఉందో కూడా తెలుసుకోవాలి.

ముఖ్యంగా ఏదైనా కంపెనీ డివిడెండ్‌ను ప్రతి సంవత్సరం ఇస్తూ, లాభాల పరుగుతో ఉన్న కంపెనీలు ప్రకటించిన బోనస్‌లు షేర్స్‌ను కొనుగోలు చేయడం మంచిది.

బోనస్ వాటాల వలన వాటాదర్లు కూడా కొన్ని ప్రయోజనాలను పొందుతారు. అవి :

(1) ఈక్విటీ వాటాల సంఖ్య పెరుగుదల : బోనస్ వాటాలను జారీచేయుట ద్వారా గతంలో ఉన్నటువంటి వాటాదారుల ఈక్విటీ వాటాల సంఖ్య కంపెనీలో పెరుగుతుంది. వాటాదారుల ఆ విధంగా తమ హోదాను అజమాయిష అధికారాలను పూర్వంలాగానే మార్పులేకుండా ఉంచుకోగలుగుతారు.

(2) ఆదాయాలలో పెరుగుదల : కంపెనీ బోనస్ వాటాల జారీ చేయడం ద్వారా డివిడెండు రేటు తగ్గినప్పటికీ, వాటాదారులకు చెందే మొత్తం ఆదాయం మాత్రం పెరుగుతూ ఉంటుంది.

(3) మానసికంగా అనుకూల వాతావరణం ఏర్పడుట : సాధారణంగా బోనస్ వాటాల జారీ కంపెనీ అభివృద్ధిని సూచిస్తుంది. ఏమైనప్పటికి, వాటాలపై డివిడెంటు రేటు తగ్గుతుంది. కాని సంస్థ ఆదాయాలు పెరుగుతూ ఉంటాయని మేనేజ్‌మెంట్ గమనిస్తూనే ఉంటుంది. వాటాదారులకు, డివిడెంటు రేటు తగ్గుతున్నదనే భయం, వారికి చెందే లాభాలు రాశి మొత్తం పెరగడంవల్ల, క్రమంగా అదృశ్యమౌతుంది. ఆ విధంగా కంపెనీ ఆర్థిక పటుత్వంపై పెట్టుబడిదారుల విశ్వాసం పెరుగుతూ ఉంటుంది.

(4) వాటాల మార్కెట్‌బిలిటీ పెరుగుదల : బోనస్ వాటాలను జారీ చేసినప్పుడు, కొంతమంది వాటాదారుల నగదును పొందుటకు తమవద్ద ఉన్న వాటాలను అమ్ముటకై ఆసక్తి కనబరుస్తారు. ఈ విధంగా అనుకోకుండా అకస్మాత్తుగా వాటాలు అధిక సంఖ్యలో మార్కెటులో విడుదల కావడం వల్ల వాటి ధర పడిపోతుంది. కాబట్టి చాలామంది మధ్యతరగతి పెట్టుబడిదార్లు వాటాల ధరల పడిపోవడం వల్ల వాటిని కొనాలని ఆసక్తి చూపుతారు. అందువల్ల స్టాక్ మార్కెట్ బ్రోకర్లు తమ వద్దనున్న వాటాలను సులభంగా అమ్మగలుగుతారు. ఈ విధంగా బోనస్ వాటాల జారీ వాటాల ద్రవ్యత్వాన్ని పెంచుతుంది.

ఈక్విటీ వాటాదారుల హక్కులను రక్షించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు :

ఒక కంపెనీ ఈక్విటీ వాటాలు తక్కువ విలువ కలిగి ఉండటం వలననూ, వీటిని ఎవ్వరైనా ఎన్నైనా కొనుగోలు చేయతగ్గవి అయినందున, ఇట్టి వాటాదారులు అధిక సంఖ్యలో దేశమంతటా చెల్లాచెదురుగా వుంటారు.

వీరిలో కొందరు మాత్రం డైరెక్టర్లుగా గెలిచి, అల్ప సంఖ్యాకులకు అన్యాయం చెయ్యడానికి ఆస్కారం ఉంది. అందువలన ప్రభుత్వం అట్టి తక్కువ సంఖ్యలో వాటాలున్న వారిని రక్షించేందుకు క్రింది హక్కులు కలగచేసి భద్రత ఏర్పరచింది.

1. ఓటుహక్కు :

ఒక కంపెనీ ఈక్విటీ వాటాదారులు మాత్రమే ఓటుహక్కు కలిగి ఉంటారు.

అంటే, ప్రతి సంవత్సరమూ డైరెక్టర్లను ఎన్నుకోవడానికి, కంపెనీ వార్షిక ఖాతాలను ఆమోదించుటకూ, సంస్థాపనా పత్రం, నియమావళి లాంటి వాటిల్లో మార్పులు చేయడానికి, అవసరమయ్యే చర్చల్లో పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి అధికారము ఉంది. ఈ ఓటు హక్కును ప్రత్యామ్నాయంగా (proxy) కూడా ఉపయోగించవచ్చు.

2. నిర్వహణలో పాల్గొనే హక్కు :

ప్రతి ఈక్విటీ వాటాదారుడూ, డైరెక్టరు పదవికి పోటీచేసి తద్వారా కంపెనీ నిర్వహణలో పాల్గొనే హక్కు కలిగి ఉంటాడు. అయిఏ చట్టం విధించిన కొన్ని అర్హతలు కలిగి వుండాలి.

3. అధికారాతిక్రమణను వ్యతిరేకించే హక్కు :

కంపెనీ డైరెక్టర్లు తమ అధికారాలను, కంపెనీకి సంస్థాపనా పత్రం, నియమావళి, ఇచ్చిన అధికార పరిధులను, అతిక్రమించి నిర్ణయాలను తీసుకొన్నప్పుడు కానీ, ఒప్పందాలు ఏర్పరచుకోపోతున్నప్పుడు కానీ, వ్యతిరేకించే అధికారం ఈక్విటీ వాటాదారులకు కలదు.

ఈ విధమైన అధికార ఉల్లంఘన వలన డైరెక్టర్లు ఇబ్బందులలో పడుటేకాక, కంపెనీని కూడా ఇబ్బందుల్లో పడేయటం జరుగుతుంది. డైరెక్టర్లు స్వలాభానికి కానీ, కంపెనీ లాభాలను పెంచడానికి ఈ విధమైన అడ్డదారులు తొక్కుతారు.

4. పూర్వక్రయ హక్కు :

కంపెనీ అభివృద్ధికిగాను అదనంగా కొన్ని వాటాలను జారీ చేసేటపుడు ప్రస్తుత ఈక్విటి వాటాదారులకు అందులో కొంత భాగాన్ని అమ్మచూపాయి. దీనిని 'పూర్వక్రయ హక్కు' (Rights Issue) అంటారు. ఈ విధంగా చేయకపోతే పాత ఈక్విటీదారులకు కంపెనీ ఆస్తులపై, నిర్వహణపై అధికారం తగ్గిపోతుంది.

5. వ్యవహారాలను తెలుసుకొనే హక్కు :

కంపెనీ రోజువారీ నియంత్రణ విషయంలో జోక్యం చేసుకొనే అధికారం లేకపోయినా, కంపెనీయొక్క ఖాతా పుస్తకాలను, ఇతర నివేదికలనూ సర్వేళలా తనిఖీ చేసే హక్కు ఈక్విటీ వాటాదారులు కలిగి వుంటారు.

6. వాటాలను బదిలీ చేసే హక్కు :

ప్రతి వాటాదారుడూ తనకున్న అన్ని వాటాలను కనీ లేక వాటిలో కొన్నిటిని కానీ తన ఇష్టమొచ్చిన ధరకు, ఇష్టమొచ్చిన వ్యక్తికి, ఇష్టమొచ్చిన రోజున అమ్మకం చేసుకోవచ్చు. అయితే ప్రైవేటు కంపెనీలోని వాటాదారులు మాత్రం ఈ హక్కును కోల్పోతారు.

7. అత్యవసర సమావేశ హక్కు :

తమ హక్కుల పరిరక్షణకు గాను అత్యవసర పరిస్థితులలో ఈ సమావేశం ఏర్పాటు చేసుకొను హక్కు వాటాదారులకు కలదు.

బుక్ వాల్యూ : కూడా చాలా ఎక్కువగా ఉంటే మనము ఆ షేర్స్ గురించి బెంగపెట్టుకోనవసరం లేదు. బుక్ విలువను కనుక్కోవడం ప్రతి ఒక్కరకి తెలియదు. అందువల్ల బిజినెస్ మాగజైన్స్‌ను చదివితే తెలుస్తుంది. అలా కాకుండా మనమే లెక్కవేసుకోవాలి అని అనుకొంటే, బుక్ వాల్యూని ఎలా లెక్కకట్టాలో చూడండి. కంపెనీ యొక్క మూలధనం మరియు అప్పటి వరకు ఉన్న రిజర్వ్ ఫండ్‌ని కలిపి ఆ వచ్చిన మొత్తాన్ని కంపెనీ ఇచ్చిన షేర్లతో భాగిస్తే వచ్చేదే బుక్ వాల్యూ. ఈ బుక్ వాల్యూని తెలుసుకొని షేర్స్‌ని కొనుక్కోవడం ఉత్తమము. ఏదైనా కంపెనీ యొక్క బుక్ వాల్యూ రూ. 50/-లు ఉంటే ఆ షేర్ కంపెనీ షేర్స్‌ను నిర్భయంగా కొనుక్కోవచ్చు. ఎందుకంటే మార్కెట్ క్రాష్ అయినా తర్వాత మార్కెట్‌లో దాని ధర దానికి తప్పనిసరిగా వస్తుంది. ఇంకా కొన్ని కంపెనీల ఈక్విటీ (పరిమాణం) చాలా తక్కువగా ఉంటాయి. అలాంటి కంపెనీ షేర్స్‌ని కూడా జాగ్రత్తగా పరిశీలించండి. ఎందుకంటే అలాంటి కంపెనీవారు కంపెనీ గురించి, షేర్ హోల్డర్స్‌గా బాగా ఆలోచిస్తారు. అందువల్ల అలాంటి కంపెనీ షేర్స్ బాగా మార్కెట్‌లో ట్రాన్సాక్షన్స్ జరుగుతూ ఉంటే అలాంటి షేర్స్‌ను కూడా కొనుక్కోవచ్చు. అలాంటి కంపెనీ షేర్స్ కొంత మంది దగ్గర మాత్రమే ఉంటాయి. అలాంటి కంపెనీలు తప్పనిసరిగా డివిడెండ్స్‌ను ప్రకటిస్తూ ఉంటాయి. అలాగే షేర్స్‌కి బోనస్‌ను కూడా ప్రకటించే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి కంపెనీలు వారి యొక్క ఈక్విటీని పెంచుకోవడాన్ని రూ. 10/- షేర్స్‌ని 2/- లు గా గాని, 1/- గా గాని విభజిస్తారు. దీనివల్ల మార్కెట్‌లో దాని ఈక్విటీ పెరుగుతుంది. అలాంటపుడు ఆ షేర్స్‌ని కొని అమ్మేవారి సంఖ్యకూడా చాలా పెరుగుతుంది. అలాగే కంపెనీ యొక్క ప్రమోటర్ల షేర్‌కూడా ఎక్కువ ఉంటుంది. అలాగే కంపెనీ యొక్క పరిస్థితిని కూడా తెలుసుకోవాలి. అంటే కంపెనీ పబ్లిక్ ఇష్యూకి ఎపుడు వచ్చింది, కంపెనీ ఏ ఇతిలో ఉంది.. అంటే కన్‌స్ట్రక్షన్ స్టేజిలో ఉందా, లేక ప్రొడక్షన్ స్టార్ట్ చేసిందా అనే విషయాలను కూడా పరిశీలించాలి. అలాగే కంపెనీ రన్నింగులో ఉంటే వాటి ప్రొడక్షన్ ఆర్డర్స్ ఎలా ఉన్నాయి, ఎవరెవరు ఆ కంపెనీ షేర్స్‌ను కొంటున్నారు. అనే విషయాలను కూడా పరిశీలించాలి. ఫైనాన్స్ కన్సల్టెంట్స్, బ్యాంక్స్, మ్యూచ్‌వల్ ఫండ్స్ [illegible]

వారి యొక్క పెట్టుబడిని ఈ షేర్స్‌లో పెడతారు. అందువల్ల పెద్ద పెద్ద సంస్థల వాటాలు ఎంత ఉన్నాయో తెలుసుకోవడం మంచిది. ఇవన్నీ తెలుసుకోవడము చాలా సులభం. ఎందుకంటే ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతి విషయము క్షణాలలో తెలుసుకొనే వీలు 100% ఉంది. ఎందుకంటే ఆన్‌లైన్ బిజినెస్ వెబ్‌సైట్స్ ఓపెన్ చేసి ఏ షేర్ ధర ఏ రోజు ఎంత ఉంది, దానికి ప్రమోటర్స్ ఎవరు.. ఇలా ఒక విషయం ఏమిటి ప్రతి విషయమును మనకు అందచేస్తున్నాయి. వాటిన్నటికీ మనకు కావలసినది సమయము, ఓపిక, సహనము చాలా ముఖ్యము. చిన్న చిన్న ఇన్వెష్టర్స్ ఈ క్రిందివి పాటిస్తే చాలా మంచిది.

కొంతమంది ఇన్వెష్టర్లు ఉంటారు. వారి దగ్గర కొంత మూలధనము ఉంటుంది. వారికి ఆశ బ్లూ చిప్ కంపెనీ షేర్స్ కొనాలని. అలాంటి వారు అధైర్య పడకుండా ముందు వారి పెట్టుబడికి సరిపోయే షేర్స్‌ను కొనుక్కోవాలి. బ్లూచిప్ షేర్స్ ఒక కంపెనీ కొనుక్కొనే కన్నా ఇంతకుముందు ఒక వెలుగు వెలిగి ఏదో పుకార్లు వల్లగాని, కంపెనీ లాభాలు ఆ సంవత్సరం క్షీణించి ఉన్న కంపెనీ షేర్ ధరలు బాగా పతనమై ఉంటాయి. వాటి ధర కంపెనీ ఇచ్చిన ధరకంటే కన్నా తక్కువ ఉన్నవి చాలా ఉంటాయి. అలాంటివి సెలక్టు చేసుకొని కొనుక్కుంటే చాలా మంచిది. ఉదాహరణకు అరవింద్ రెమడీస్ ఒకపుడు చాల ధర ఉండేది. కాని అ ఇపుడు అది రూ. 3/- దగ్గర ట్రేడ్ అవుతుంది. ఇలాంటి షేర్స్‌ని కొని కొంతకాలం అంటే మార్కెట్ బూములో గ్యారంటీగా 10/-లు వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి షేర్స్ ఒక లాట్ కొని ఉంచుకొంటే మనము కొన్న ధర డబుల్ అవడం పెద్ద కష్టమేమీ కాదు. అందువల్ల షేర్ మార్కెట్‌లో వ్యాపారం చేయాలనుకొనేవారు లక్షలు పెట్టుబడి పెడితేనే వ్యాపారము చేయగలము అనే ఆలోచన సరి అయినది కాదు. అలాగే మార్కెట్‌లో మిడ్ క్యాప్ షేర్స్ అని వింటూంటూ ఉంటాము. మిడ్‌కాప్ షేర్స్ అంటే బ్లూ చిప్ షేర్స్‌కాదు అలాగని కొత్తగా మార్కెట్‌లోకి వచ్చినవి కావు. అవి కొన్ని సంవత్సరాలుగా ట్రేడ్ అవుతూ ఇపుడిపుడే అభివృద్ధి పదంలోకి వస్తున్న షేర్స్. ఇలాంటి వాటిని కూడా ఇన్వెష్టర్లు కొనవచ్చు. ఇలాంటివే కొన్ని సంవత్సరాలకు బ్లూ చిప్ షేర్స్‌గా మారుతాయి. ఇన్వెష్టర్లు వారు పెట్టే పెట్టుబడిని ఒకే రంగంలో ఉన్న షర్స్‌లో కాకుండా 4 లేక 5

కంగాల షేర్స్‌కు పెట్టుబడి పెట్టండి. ఎందుకంటే ఒక్కొక్క సీజన్‌లో ఒక్కొక్క రంగానికి సంబంధించిన షేర్స్ బూమ్‌లో ఉంటాయి. ఉదా: ఎండాకాలములో స్టీల్, సిమెంట్, టూరిజమ్, షేర్క్‌కు డిమాండు ఉంటుంది. అలాగే ఒక్కొక్క సీజన్‌లో ఫార్మా షేర్స్, టెక్నాలజీ షేర్స్ బూమ్‌లో ఉంటాయి. అందువల్ల తెలివైన ఇన్వెష్టర్ ఎప్పటికపుడు షేర్స్‌ని ఫూర్చి మార్చి కొని అమ్ముతూ ఉంటాడు. అంతేకాని ఒకే కంపెనీ షేర్ మీద ఆధారపడి ఉండడు. అలాగే మన పెట్టుబడిని ముందే 5 భాగాలుగా విడగొట్టుకోవాలి. 20% బ్లూచిప్‌షేర్స్, 20% మిడ్‌కాప్ షేర్స్, 20% స్పెక్యులేటివ్ షేర్స్ మీద, 20% షేర్స్‌ని అవసరమైతే ఏవరేజ్ చేయడానికి, 20% రైట్స్, బోనస్‌లకి ఉంచుకోవాలి. ఇలా పెట్టుబడి పెట్టేవాళ్ళు సాధారణంగా నష్టపోవడం చాలా అరుదు. ఈ పెట్టుబడిని సొంత పెట్టుబడి అయితేనే పెట్టండి. అంతేకాని అధిక వడ్డీకి తెచ్చి మాత్రము ఈ షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టవద్దని మా హృదయపూర్వక మనవి.అలాగే ఎవరి చెప్పుడు మాటలు విని షేర్స్ కొనవద్దు. అలాగే అవసరాలకి తెచ్చిన డబ్బును కూడా స్వల్పకాలంలో ఎక్కువ సంపాదించవచ్చు అనే ఆలోచనతో పెట్టుబడిని పెట్టవద్దు. ఎపుడూ మన షేర్స్ యొక్క పోర్ట్‌ఫోలియో బాగుండాలి. ఎందుకంటే ఏ రోజు మనకు డబ్బు అవసరము వచ్చి మార్కెట్‌లో షేర్స్‌ని అమ్మితే కనీసం లాభం రాకున్నా మన పెట్టుబడి నష్టం రాకుండా ఉండే విధంగా షేర్స్‌ని పైన చెప్పిన విధంగా కొనుక్కొన్నట్లయితే తప్పనిసరిగా షేర్ మార్కెట్‌లో లాభాలను ఆర్జించవచ్చు.

మంచి పోర్ట్ ఫోలియోలు ఉన్న షేర్స్ మన దగ్గర ఉంటే మనకు డివిడెంట్సుతోపాటు లాభాలు బాగా వస్తాయి. ఇంకొక ముఖ్య సూచన ఏమిటంటే షేర్స్‌లో వచ్చిన లాభాలను మాత్రమే బయటకు తీసుకోండి. మనపెట్టుబడిని ఎపుడూ తగ్గకుండా చూసుకోండి. అలా కాకుండా మనపెట్టుబడిని షేర్స్‌కి కేటాయించాము కాబట్టి వచ్చిన లాభాన్ని కూడా షేర్స్‌లోనే ఉంచి మన పెట్టుబడిని పెంచుకోవచ్చు. కాని వచ్చిన లాభాన్ని ఎంజాయ్ చేయడమే మంచిదని అభిప్రాయము. ఒకవేళ మనము ఏదైనా షేర్స్‌ని కొన్న తర్వాత ఆ షేర్స్ ధర మార్కెట్ బాగున్నా తగ్గుతున్నట్లయితే వెంటనే ఆ షేర్స్‌ని అమ్మేసి వేరొక కంపెనీ షేర్స్‌ని కొనండి. అంతేగాని ఫండమెంటల్స్ బాగానే ఉన్నాయి కదా అని మూర్ఖంగా ఆలోచించవద్దు. ఎందుకంటే ఆ కంపెనీ

గురించి ఏదో చెడ్డవార్త వచ్చి ఉంటుంది అని గ్రహించాలి అలాగే స్పెక్యులేటివ్ షేర్స్ గురించి కూడా తగు శ్రద్ధ అవసరము. కొంచెము అశ్రద్ధ చేశామో లాభాన్ని సరియైన సమయంలో స్వీకరించలేని వారమవుతాము. బ్లూచిప్ షేర్స్‌ని అమ్మకుండా ఉంచుకొన్న పెద్ద ప్రమాదం ఏమీ ఉండదు. కాని మిడ్‌కాప్ షేర్స్, స్పెక్యులేటివ్ షేర్స్‌ని మార్కెట్‌కి అనుగుణంగా అంటే బూమ్‌లో అమ్మేసి, క్రాష్ టైమ్‌లో కొంటేమంచి లాభాలను చూడవచ్చు. లాభం వచ్చినపుడు ఎక్కడో ఒక చోట తృప్తి పడటం ఈ షేర్‌మార్కెట్‌లో చాలా అవసరము. మనము ఏ షేర్స్‌ని అయితే అమ్మావో అలాంటి షేర్స్‌నే తక్కువలో ఉన్నవాటిని కొనుక్కొని ఉంచుకోవాలి. అలాగే దురాశకు పోవద్దు. రాత్రికి రాత్రికి లక్షాధికారులు కావాలని కలలు కనవద్దని మనవి. ఫండమెంటల్స్ లేని షేర్స్ ఎంత పరిమాణంలో ట్రేడింగ్ జరిగినా వాటి జోలికి వెళ్ళకుండా ఉండటము ఉత్తమమని మా అభిప్రాయము.

రైట్స్ :

ఇప్పటి వరకు కంపెనీ డివిడెండ్ గురించి, బోనస్‌ల గురించి తెలుసుకొన్నాము. అలాగే కొన్ని కంపెనీలు రైట్స్‌ని ఇష్యూ చేస్తాయని చెప్పాముకదా! రైట్స్‌కి, బోనస్‌కి చాలా తేడా ఉంది. బోనస్ అనేది మనకి డబ్బు ఖర్చులేకుండా వచ్చే షేర్స్. అదే కంపెనీ రైట్స్‌ని ఇష్యూ చేసింది అంటే మనము ఎంతో కొంత అంటే కంపెనీ నిర్ణయించిన ధరను చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైట్స్ ధరని ప్రస్తుత మార్కెట్ ధరకన్నా తక్కువ ప్రీమయమ్‌కి ఇస్తారు. కాకపోతే ఈ రైట్స్‌ని మనకి ఇష్టమైతేనే అప్లయి చేయవచ్చు. లేకపోతే అప్లయి చేయనవసరము లేదు. సాధారణంగా ఇటువంటి రైట్స్‌ని కంపెనీలు తమ కంపెనీ విస్తరణకు అవసరమైన పెట్టుబడిని సమీకరించడానికి కంపెనీలో ఉన్న షేర్ హోల్డర్స్‌కు మాత్రమే ఈ రైట్స్‌ను ఆఫర్ చేస్తుంది.

దీనివల్ల కంపెనీకి అవసరమైన మూలధనము వడ్డీ లేకుండా, ఏ తాకట్టు లేకుండా స్వయంగా షేర్ హోల్డర్స్ నుండి తీసుకొంటుంది అన్నమాట. దీనివల్ల మనకి లాభము ఏమిటని మీకు సందేహము కలగవచ్చు. రైట్స్‌ని షేర్ కంపెనీ ధర 100/- లు ఉంటే మనకి వాటిని 10/- లకు కొంత ప్రీమియం కలిపి 40 లేక

50లకు ఇస్తారు. అంటే మనకు మార్కెట్ ధరకన్నా తక్కువకు వస్తున్నాయి అన్నమాట. దీనివల్ల మనయొక్క షేర్స్‌ని మనమే పెంచుకొన్నవారమవుతాము.

కొత్త ఇన్వెష్టర్లు కంపెనీలో రాకుండా చేయగలిగిన వారమవుతాము. ఈరైట్స్‌ని కొన్ని కంపెనీలు 100 షేర్స్ ఉన్నవారికి ఇన్ని మాత్రే అప్లై చేసుకోవచ్చు అని పంపిస్తాయి. కొన్ని కంపెనీలు ఎన్ని కావాలి అంటే అన్ని అప్లై చేసుకోమని ఆఫర్ లెటర్స్‌ని పంపిస్తాయి. ఈ రైట్స్‌కి ఎవరు అర్హులు అని మీకు సందేహం కలగవచ్చు.

కంపెనీ డైరక్టర్సు రైట్స్‌ను ఇష్యూ చేసినపుడే ఒక రికార్డు డేటుని నిర్ణయిస్తారు. ఆ రికార్డు డేటుకి ఎవరి పేరునయితే ఆ కంపెనీ షేర్స్ ఉంటాయో వారందరూ రైట్స్‌కి అర్హత పొందుతారు. అందువల్ల తప్పనిసరిగా రికార్డు తేదీకి కొన్న షేర్స్ తమ పేరున డీమాట్ ఎకౌంట్‌లో ఉంచుకునే బాధ్యత ఇన్వెష్టర్‌దే. లేదంటే ఆ రైట్స్ బ్రోకర్‌కు వెళ్ళిపోతాయి. ఎందుకంటే షేర్స్ బ్రోకర్ ఎకౌంట్‌కు వచ్చిన తర్వాతే మన ఎకౌంట్‌కు పంపుతారు.

అందువల్ల మనము కొనేటపుడే బ్రోకర్‌కి క్లియర్‌గా కమ్‌రైట్స్ అని చెప్పి కొనుక్కొంటే ఏ ప్రోబ్లమ్ ఉండదు. అపుడు ఎక్కడ ఉన్నా మనరైట్స్ మనకి వస్తాయి. ఇక్కడ ఇంకొక చిన్న సూచన ఏమిటంటే మనకు రైట్స్ ఆఫర్ లెటర్ వచ్చింది. కాని మనదగ్గర రైట్స్‌ని అప్లై చేయడానికి సరిపడినంత పెట్టుబడిలేదు అని ఆఫర్‌ని వదిలి వేయకండి. మనకి ఆఫర్ లెటర్ వచ్చే సమయానికి ఆ కంపెనీ ధర తప్పనిసరిగా ఎంతో కొంతపెరిగి ఉంటుంది. అందువల్ల మనకి ఇంతకుముందు ఉన్న షేర్స్‌ని షేర్ మార్కెట్‌లో బ్రోకర్ ద్వారా అమ్మి ఆ వచ్చిన డబ్బుతో రైట్స్‌కి అప్లై చేయండి.

అంతేకాని వృధాగా వదిలేయద్దు. లేకపోతే ఎవరైనా ఫ్రెండ్స్ ఉంటే వారికన్నా ఇవ్వండి. ఎందుకంటే ఏ కంపెనీ షేర్ ధర అయినా బోనస్‌గాని, రైట్స్‌గాని ప్రకటించగానే పెరుగుతుంది. తర్వాత వాటి ధర తగ్గుతుంది. ఎందుకంటే కంపెనీ షేర్ హోల్డర్స్‌కి ఇంతకుముందు ఉన్నవాటికన్నా ఎక్కువ షేర్స్ చేకూరుతాయి కాబట్టి మార్కెట్‌లో లిక్విడిటీ కూడా పెరుగుతుంది. అందువల్ల ధర కూడా గణనీయంగా తగ్గుతుంది. అంతా బాగానే ఉంది అన్నీ రైట్స్‌కి అప్లై చేయాలా వద్దా అని ఆలోచనలు తప్పక కలుగుతుంది, కదా.

అలాంటపుడు కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం చాలా మంచిది. అవి ఏమిటంటే రైట్స్‌ను ప్రకటించినపుడు షేర్ ధర ఎంతుంది, ప్రకటించిన తర్వాతెంతకు చేరింది అనే విషయాన్ని పరిశీలించాలి. ఉదాహరణకి కంపెనీ షేర్ ధర 40 నుండి 60కి పెరిగింది.రైట్స్ 25/- లకి ఇస్తే మాత్రము మనదగ్గర ఉన్న షేర్స్‌ని అమ్మేయండి. లేదా రైట్స్‌ని అప్లై చేయడం మానేయండి. ఎందుకంటే మార్కెట్ ధర 40 ఇచ్చి ధర 25. మీరు జాగ్రత్తగా ఆలోచిస్తే మీకే అర్థమవుతుంది. కంపెనీ ధర రూ.40/-లు ఉంది, రైట్స్ ఇచ్చిన తర్వాత ఆటోమేటిక్‌గా లిక్విడిటీ పెరిగి మన కంపెనీ షేర్‌ధర దిగజారే అవకాశము చాలా ఉన్నది అందువల్ల మనకి వచ్చే లాభం ఉండదు. అందువల్ల రైట్స్‌ని అప్లై చేసేటపుడు ఇంకొక విషయం కూడా గుర్తుంచుకోవాలి. కంపెనీ వారు ఎన్ని షేర్స్‌కి ఎన్ని రైట్స్‌ని ఇస్తున్నారు అనే విషయాన్నికూడా పరిశీలించాలి. 5 షేర్స్‌కి 1 షేర్‌ని రైట్స్ క్రింద ఇస్తే ఇన్వెష్టరుకు పెద్దగా లాభము ఉండదు. అదే గనక కంపెనీ యొక్క ఈక్విటీ చాలా తక్కువ ఉన్నపుడు ఎటువంటి సంకోచము లేకుండా ఇచ్చిన రైట్స్‌ని తీసుకోవడము చాలా ఉత్తమము. అలాగే కంపెనీ రైట్స్‌ని ఏ ఉద్దేశ్యంతో ఇచ్చారో తెలుసుకోవాలి. కంపెనీ అభివృద్ధికి అయితే ఫర్వాలేదు. అంతేకాని కంపెనీ ఆస్తులకన్నా అప్పులు ఎక్కువ ఉంటే రైట్స్‌కి అప్లై చేసేటపుడు ఆలోచించి ఒక మంచి నిర్ణయం తీసుకోండి. అలాగే మార్కెట్ బూమ్‌లో ఉన్నపుడు ఇచ్చిన రైట్స్‌ని కూడా అప్లై చేయవచ్చు. మార్కెట్ క్రాష్‌లో ఉంటే మాత్రము రైట్స్ ఆలోచించి అప్లై చేయండి. అటువంటపుడు మార్కెట్‌ధర, రైట్స్ ధరకి చాలా తేడా ఉంటేనే అప్లయి చేయండి.

ప్రతీది మనము ఊహించినట్లు జరగదు. ఎందుకంటే ఈ మార్కెట్‌లు ఎలా ఉంటాయో చెప్పడం ఎవరికి సాధ్యము కాదు. ఈ రైట్స్‌ని ఒక ఆఫర్ లెటర్ ద్వారా పంపిస్తుంది. ఆ ఆఫర్ లెటర్‌ని పూరించి మన డీమాట్ ఎకౌంట్ నెంబరును వేసి రైట్స్‌కి సరిపోయిన మూల ధనమును కంపెనీవారు ఇచ్చిన ఆఖరి రోజులోపల పంపిస్తే కొన్ని రోజులకి మన డీమాట్ ఎకౌంట్‌కి రైట్స్ ద్వారా జారీచేసిన షేర్స్ మన ఎకౌంట్‌లో జమ అవుతాయి. బ్లూచిప్ కంపెనీ షేర్స్ ప్రతి సంవత్సరం తప్పనిసరిగా డివిడెండ్‌నుగాని, రైట్స్‌నిగాని, బోనస్‌నుగాని షేర్ హోల్డర్స్‌కి ప్రకటిస్తాయి. రైట్స్‌ని

కంపెనీ ఆపర్ చేసినపుడు మార్కెట్ పరిస్థితిని అంచనా వేయడం చాలా అవసరము. ఈ మధ్య కాలములో యస్.బి.ఐ. మార్కెట్ ధర 2100 వద్ద ఉన్నపుడు రైట్స్‌ని ఇష్యూ చేసింది. అలాగే ఈ మధ్యకాలంలో సిమెంట్‌సి లిమిటెడ్ అనే కంపెనీ ధర 210 ధర ఉన్నపుడు షేర్ హోల్డర్స్‌కి ప్రతి రెండు షేర్స్‌కి 1 షేర్‌ని రైట్స్‌గా రూ.10/-లు ప్లస్ రూ.40/-లు ప్రీమియంతో ఇష్యూ చేసింది. ఇలాంటిది అప్లై చేస్తే మనకు ఏ ఇబ్బంది ఉండదు.

ప్రిపరెన్షియల్ షేర్స్ :-

డివిడెండ్, బోనస్, రైట్స్ గురించి తెలుసుకొన్నాము. వీటి గురించి ప్రతి ఒక్కరికి ఒక అవగాహన వచ్చింది అని అనుకొంటాము. ఇంక ఈ షేర్ మార్కెట్‌లో కంపెనీ వాళ్ళు ఇచ్చే ఇంకొక ఆఫర్ ప్రిఫరెన్షియల్ షేర్స్. అసలికి ప్రిఫరెన్షియల్ షేర్స్ అంటే ఏమిటో తెలుసుకుందాము.

ఏదైనా ఒక కంపెనీ ప్రైమరీ మార్కెట్‌లో షేర్స్‌ని ఇన్వెష్టర్లకు ఇచ్చింది. తర్వాత కొన్ని సంవత్సరాలకు అదే గ్రూపు ఇంకొక కంపెనీని నిర్వహిస్తుందన్న మాటొచ్చి ఇంకా కొన్ని సంవత్సరాలకి ఆ గ్రూపు బాగా రన్ అవుతుంది. అటువంటపుడు కొత్త ప్రొడక్టును ఉత్పత్తిచేసే కంపెనీని మొదలుపెట్టాలనుకొన్నపుడు ఆ గ్రూపు వారు పబ్లిక్ ఇష్యూకి రాకుండా ఆ గ్రూపు కంపెనీ షేర్ హోల్డర్స్‌కి మాత్రమే షేర్స్‌ని అప్లయి చేసుకొనే అవకాశం కల్పిస్తుంది.

ఇలాంటి గొప్ప ఆఫర్‌ని ప్రిఫరెన్షియల్ ఆఫర్ అని అంటారు. ఇలాంటి ప్రిఫరెన్షియల్ షేర్స్‌ని కంపెనీ ఫేస్‌వాల్యూకే కంపెనీ షేర్ హోల్డర్స్‌కి ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటి ఆఫర్స్‌ని అప్లై చేసేటపుడు ఆ గ్రూపులో ఎన్ని కంపెనీలు ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి, భవిష్యత్తులో గ్రూపు లాభాలను బాగా ఆర్జిస్తుందా అనే విషయాలను పరిగణలోనికి తీసుకని అప్లై చేయాలి.

సాధారణంగా ఈ ప్రిఫరెన్షియల్ అలాట్‌మెంట్‌ను ఆఫర్ చేసే కంపెనీలు మంచి గ్రూపుల నిర్వహించడం సర్వసాధారణం. ఈ గ్రూపులు ఇంతకు ముందు రైట్స్‌ని ఇచ్చాయా లేదా అనే విషయాన్ని కూడా పరిశీలించాలి. డివిడెండ్స్‌ను

ఇస్తున్నాయా, కంపెనీ ఫలితాలు ఏవిధంగా ఉన్నాయి అనే విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలి. ప్రిఫరెన్షియల్ షేర్స్‌ని ఏదైనా కంపెనీ ఆఫర్ చేస్తుంది అనే విషయము మనకు ముందుగా తెలిస్తే ఆ గ్రూపులో ఏదో ఒక కంపెనీ షేర్ హోల్డర్ అయితే కూడా ఆ ప్రిఫరెన్షియల్ అలాట్‌మెంట్ వస్తుంది.

ఒక్కొక్కసారి కంపెనీలు పెద్ద పెద్ద బ్యాంకులకి, ఫైనాన్స్ కంపెనీలకు, యన్.ఆర్.ఐ.లకి ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ద్వారా కూడా షేర్సు ఇస్తుంది.

షేర్స్‌ని ఎపుడు అమ్ముకోవాలి:

షేర్స్‌ని ఎపుడు అమ్మాలి అనే విషయం గురించి వివరంగా తెలుసు కొందాము. రెండు పద్ధతుల ద్వారా మనము షేర్స్‌ని అమ్మవచ్చు. కొంతమంది ఇన్వెష్టర్లు ప్రైమరీ మార్కెట్‌లో షేర్స్‌ని అప్లయి చేసి సెంకడరీ మార్కెట్‌లో ఎలాట్ మెంట్ అయిన వెంటనే కొంచెం లాభం రాగానే అమ్మేసి ఆ వచ్చిన పెట్టుబడిని మళ్ళీ ఇంకొక ప్రైమరీ ఇష్యూలో పెడతారు. ఇలాంటివారు అత్యాశకు వెళ్ళరు. ఎందుకంటే వారు పెట్టిన పెట్టుబడికి బ్యాంకు వడ్డీకన్నాఎక్కువ వస్తే చాలు అని అనుకుంటారు. ఇలాంటి వారికి నష్టము అనేది సాధారణంగా రావడం చాలా అరుదు అని చెప్పవచ్చు. ఇంకొంతమందికి ఎంతవచ్చినా ఆశ చావదు. అలాంటివారు ఈ షేర్‌మార్కెట్‌లో లాభాలను చూడగలరు కాని అనుభవించలేరు. ఎందుకంటే వారికే తెలియదు, వారికి ఎంత లాభము కావాలో, అందువల్ల ఇన్వెష్టర్ అనే వాడు ఆశపడవచ్చుగాని ఎక్కువ ఆశించవద్దు అని మా మనవి. మీరు సెకందరీ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టినపుడే మనస్సులో గట్టి నిర్ణయం తీసుకొని వెళ్ళండి. మనము సాధారణంగా డబ్బులును బ్యాంకులో రూ.1000/- డిపాజిట్ చేస్తాము. వారు సంవత్సరానికి ఇచ్చేవడ్డీ 5% మనము అదే రూ.1000/-లుబయట ప్రైవేటు వ్యక్తులకు వడ్డీకి ఇస్తే నెలకి వడ్డీ 2% నుండి 3% వస్తుంది. కాకపోతే ప్రైవేటు వ్యక్తులకి ఇచ్చిన డబ్బుకి గ్యారంటీ ఉండదు. అదే బ్యాంకులో అయితే మన డబ్బుకు ఖచ్చితమైన సెక్యూరిటీ ఉంటుంది. అదే షేర్ మార్కెట్‌లో మన డబ్బుకు రిస్క్ తక్కువ. ఎందుకంటే మన డబ్బు మార్కెట్‌ను బట్టి ఉంటుంది. మార్కెట్ బాగుంటే లాభం బాగా వస్తుంది. అదే మార్కెట్ పడిపోతే మన పెట్టుబడిలో కొంచెం నష్టం వస్తుంది. కాని మొత్తానికి నష్టము రాదు. కాకపోతే

ఈ షేర్ మార్కెట్‌లో మనము మన పెట్టుబడికి సాధారణ వడ్డీకి తృప్తి పడగలిగితే అది పొందటం చాలా తేలిక. కాకపోతే షేర్ మార్కెట్ అనగానే 1000ల్లో పెట్టుబడి పెట్టి లక్షల్లో లాభాలు రావాలి అని ఆలోచన. రూ.1000/-ల కి 3/- వడ్డీ అంటే రెండు నెలలకి 60లు వడ్డీ అవుతుంది. ఇది ఈ షేర్ మార్కెట్‌లో చాలా సులభంగా సంపాదించవచ్చు. అది ఎలా అంటే రూ.10/-లు షేర్స్ 100 కొన్నామనుకోండి పెట్టుబడి రూ.1000/- లు షేర్ మార్కెట్‌లో రూ.10/- షేర్ ధర ఒక రూపాయి పెరిగితే అదీ రెండు నెలల్లో పెరిగితే మన పెట్టుబడి 11×100=1100 అవుతుంది అంటే వడ్డీ 5/-లు గిట్టుబాటు అయింది. కాని ప్రతి ఒక్కరు 10/-లు షేర్ కొంటే అది 20/-లు అయిపోవాలని అత్యాశకు పోవడమే ప్రతి ఒక్కరు నష్టాలు పొందడానికి మన మనస్సును కంట్రోల్ చేసుకొని మినిమమ్ వడ్డీ చాలు అనుకొని షేర్ మార్కెట్‌లో వ్యాపారము చేస్తే నష్టము అనే పదము ఉండదు. అందువల్ల షేర్ మార్కెట్‌లో ప్రవేశించేటపుడు జాగ్రత్తగా పెట్టుబడి పెట్టి అత్యాశకు పోకుండా ఎంతోకొంత లాభము పొందుతారని మనసారా కోరుకొంటున్నాము.

మనము ఎపుడయినా మిడ్‌కాప్ షేర్లు క్రాష్‌లో కొన్నట్లయితే అలాంటి షేర్స్‌కి బూమ్ వచ్చి పెరగగానే అమ్మివేయడం చాలా ముఖ్యము. ఎందుకంటే ఈ మిడ్‌క్యాప్ షేర్స్ ఎంత త్వరగా పెరుగుతాయో అంత త్వరగా తగ్గిపోవడం జరుగుతుంది. ఏమాత్రము ఆలస్యం చేసిన వచ్చే నష్టం చాలా ఉంటుంది. ఎందుకంటే ఈ మిడ్ క్యాప్ షేర్స్ ఎపుడు పెరుగుతాయో ఎపుడు తగ్గుతాయో చెప్పడం చాలా కష్టము. మిడ్‌కాప్ షేర్స్‌ని కొనేటపుడు కొన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. గడిచిన రెండు సంవత్సరాల్లో కంపెనీ రిజల్ట్సు ఎలా ఉన్నాయి, పెట్టుబడి ఎంత, లిక్విడిటీ ఎంత, ఎంత లాభాన్ని ఆర్జించింది, కంపెనీ ఆస్తులు, అప్పులు, వడ్డీల వివరాలని పరిశీలించాలి. అలాగే కంపెనీ ఏఏ ఉత్పత్తలను చేస్తుంది దాని డిమాండు ఎలా ఉంది. వాటికి మల్టీ నేషనల్ కంపెనీలనుండి ఆర్డర్స్ వస్తున్నాయా లేదా అని కూడా చూడాలి. అంతే గాని బ్రోకర్సు ఆపరేట్ చేస్తున్నారు కదా అని షేర్స్‌ని కొని చేతులు కాల్చుకోవద్దు. అలాగే కంపెనీ షేర్ ధర ఎలా ఉన్నది, కంపెనీలో ఎవరెవరు ప్రమోటర్స్‌గా ఉన్నారు, ఏఏ బ్యాంకులు ఈ షేర్స్‌ని ఎక్కువగా కొంటున్నారు అనే విషయాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. కంపెనీని విస్తరించే అవకాశం

ఉందా, లేదా వేరొక ఉత్పత్తికి సంబంధించిన కంపెనీని మొదలుపెట్టే ఉద్దేశ్యంతో ఉందా అనే విషయాలను తెలుసుకోవాలి. ఇలాంటివి అన్నీ తెలియాలి అంటే క్రమం తప్పకుండా బిజినెస్ మాగజైన్స్‌ను, చదవాలి. అలాగే ఈ కంపెనీ ఉత్పత్తి చేసేవే వేరొక కంపెనీ ఉత్పత్తి చేస్తే దానికి ఉన్న వ్యత్యాసాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. పైన చెప్పినవన్నీ ఒక కంపెనీకి ఉండటము అనేది కష్టసాధ్యమే. అందువల్ల పైన చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొన్న పై విషయాలలో కొన్నింటిని అన్నా తృప్తి పరిస్తే ఆ మిడ్‌కాప్ షేర్స్‌ని కొనుక్కోవడం మంచిదని మా అభిప్రాయం.

షేర్ మార్కెట్‌ను ప్రభావితము చేసే కొన్ని అంశాలు

ఇప్పటి దాకా షేర్స్ గురించి, కంపెనీల గురించి, ... వివరంగా తెలుసుకొన్నాము కదా! కాని మార్కెట్‌ను ఏ విధంగా అంచనా వేయాలో కొంచెము తెలుసుకోవడము ఎంతో అవసరము. ఎందుకంటే షేర్‌మార్కెట్‌లో షేర్స్‌ని ఎపుడు కొనాలి, ఎపుడు మన దగ్గర ఉంచుకోవాలి, ఎపుడు అమ్ముకోవాలి అనే విషయాలను మనము మన సొంతముగా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవడమనేది ఈ మార్కెట్‌లో చాలా అవసరము. ముందుగా షేర్ మార్కెట్‌ను సాసించే అంశాలను గురించి తెలుసుకొందాము. ముందుగా అన్నింటికన్నా షేర్‌మార్కెట్ మీద ప్రభావం చూపించేవి అంతర్జాతీయ మార్కెట్లు. ఎందుకంటే మన స్టాక్ మార్కెట్‌లు లాగానే ప్రతి దేశంలో ఆయా దేశాల షేర్ మార్కెట్స్ ఉంటాయి. వాటి హెచ్చుతగ్గుల మీద కూడా బాగా ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకి అమెరికా దేశాలు ఇరాన్ మీద దాడి చేసినపుడు ముస్లిం దేశాలు ఏకమైపోతాయి తద్వారా ప్రపంచ మార్కెట్‌లో ఆయిల్‌ని సప్లై చేసే అన్ని దేశాల ఏకమై అగ్రరాజ్యాలను దెబ్బతీస్తాయి అని అనుకొన్నపుడు అన్ని స్టాక్ మార్కెట్‌లు పతనమైనాయి. కాని అమెరికా సైన్యం ఇరాన్‌మీద ఆధిపత్యం సాధించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లు అంతగా నష్టపోలేదు. ఇంకొంతమంది ఇంకేముంది మూడో ప్రపంచయుద్ధం వచ్చేస్తుంది షేర్స్ ధరలు బాగా పడిపోతాయి అని భయపడి అమ్మేసిన వాళ్ళు చాలామంది. ఇంకొంతమంది అంతర్జాతీయ మార్కెట్‌లు బాగా పతనమవ్వలేదు ఇపుడు కొంటే మార్కెట్ పెరిగిన తర్వాత లాభాలు వస్తాయి అని మార్కెట్‌లో షేర్స్ కొనిన వారూ లేకపోలేదు. కాని ఏది ఏమైనా ఇక్కడ ఒక్క విషయం

మనము జాగ్రత్తగా ఆలోచించాలి. ఎందుకంటే అగ్రరాజ్యం చిన్న దేశం మీదకి వెళ్ళింది కాబట్టి అంత కంగారు పడనవసరం లేదు. ఎందుకంటే ప్రపంచదేశాలలో అమెరికా అగ్రరాజ్యంగా ఉంది కాబట్టి. కొన్ని సంవత్సరాల తర్వాత బిన్‌లాడెన్ అమెరికా టవర్స్ మీద హెలికాప్టర్‌తో దాడిచేసి చాలామంది మృతికి కారణం అయ్యాడు. అపుడు కూడా మార్కెట్ వర్గాల్లో ఈ టెర్రరిస్టు కార్యకలాపాలు అని ప్రపంచ దేశాలకు విస్తరించే ప్రమాదం ఉందని మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉన్నాయి అని బ్రిటన్ తదితర దేశాలు చాలా భయభ్రాంతులకు గురి అయినాయి. ఆ సందర్భంలో కూడా మార్కెట్స్ చాలా పతనమయ్యాయి. కాని ఆ సమయంలో షేర్స్‌ని అమ్మిన వారే ఎక్కువ. కాని కొంతమంది మాత్రము అమెరికా షేర్ మార్కెట్‌లు మాత్రమే పతనము అయ్యాయి. మిగతా యూరోపియన్,...

తదితర మార్కెట్‌ల మీద దాని ప్రభావం అంతగాలేదు కాబట్టి షేర్ మార్కెట్‌లో షేర్స్‌ని కొనవచ్చని కొనిన ఇన్వెస్టర్లు లేకపోలేదు. మనది అభివృద్ధి చెందుతూ ఉన్నదేశం కాబట్టి ముఖ్య దేశాల పరిస్థితులకు అనుగుణంగా మన మార్కెట్ ఉంటుంది. అందుపల్ల ప్రతి ఇన్వెస్టర్ అంతర్జాతీయ పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఒక్కసారి మార్కెట్ పతనమవ్వగానే అధైర్యపడక మార్కెట్‌ను గురించి విశ్లేషించి ఒక నిర్ణయం తీసుకోండి. అంతేగాని కంగారు పడి ఏదోఒక నిర్ణయం మాత్రము తీసుకోవద్దని మనవి.

అలాగే మనదేశ రాజకీయాలు కూడా స్టాక్ మార్కెట్‌ని ప్రభావితం చేసే అంశాల్లో అతి ముఖ్యమైనదే. ఎందుకంటే కేంద్రంలో ప్రభుత్వము మెజారిటీ సాధించి ఉంటే ప్రభుత్వానికి ఏ ఇబ్బంది ఉండదు. అలా కాకుండా కొంచెం మెజారిటీ ఉండి కొన్ని మిత్రపక్షాలను కలుపుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినపుడు మాత్రము ఈ షేర్ మార్కెట్‌ను జాగ్రత్తగా పరిశీలుస్తూ ఉండాలి. ఎందుకంటే సంకీర్ణ ప్రభుత్వం కాబట్టి ఏ నిర్ణయమైనా కీలకమే అవుతుంది.ఎపుడు ఎవరు మద్దతును ఉపసంహరించుకొంటారో తెలియని అయోమయ పరిస్థితి. అలా కాకుండా మన ప్రస్తుత ఆర్థిక మంత్రి అయిన చిదంబరం గారు ఏదైనా ఆర్థిక విధానానికి సంబంధించిన ఏదైనా ఒక జి.ఓ.ని అమలు చేయగానే దాని ప్రభావం షేర్ మార్కెట్‌మీద గ్యారంటీగా ప్రభావం చూపిస్తుంది. జి.ఓ. ప్రకారం మార్కెట్ పరుగులు పెరగవచ్చు లేదా దాని వల్ల ఏదైనా కొంచెం నష్టం అనిపించినా మార్కెట్ పతనం అవ్వచ్చు. అది కూడా తాత్కాలికమే. ఎందుకంటే మొదటి 4 రోజులు దాని ప్రభావం

కొంచెం మార్కెట్ మీద ఉంటుంది. ఆ తర్వాత మామూలే! అంతెందుకు గత జులై నెలలో అమెరికాతో అణుఒప్పందం కాంగ్రెస్ వారు ఎవ్వరినీ సంప్రదించకుండా ఒప్పందం చేసుకొన్నారనే విషయం మీద అన్ని ప్రతి పక్షపార్టీలు ఏకమైన ప్రభుత్వ సర్కారు అయిన కాంగ్రెస్ పార్టీని గద్దెదించాలని అణు ఒప్పందాన్నివ్యతిరేకిస్తూ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఆ సమయములో స్టాక్ మార్కెట్ మన దేశ ద్రవ్యోల్బణం పెరగి పోవడం వలన మార్కెట్ బాగా పతనమై ఉంది. అటువంటి సమయంలో ఈ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం కూడా మార్కెట్‌ను ఇంకొంచెం క్షీణించడానికి దోహదపడింది. కాని, కాంగ్రెస్ గెలుస్తుందని కొందరు, కొందరు ఓడిపోతుందని అంచనాలు వేశారు. అందువల్ల మార్కెట్ కూడా కొంచెం తగ్గింది.కాని అనూహ్యంగా కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానంలో నెగ్గగానే తర్వాత రోజునుండి మార్కెట్ ర్యాలీ మొదలైంది. వరుసగా 1000 పాయింట్లపైనా ఇండెక్స్ పెరిగింది. ఆ మార్కెట్ పెరగడం ఈ రోజు వరకు మార్కెట్‌ను ప్రగతి పదంలోనే ఉంచిందని చెప్పవచ్చు. ఎందుకంటే కేంద్ర గవర్నమెంటు పడిపోయి ఎలక్షన్స్ వస్తాయి, అణుఒప్పందం కూడా తాత్కాలికంగా ఆగిపోతుందని కొందరు అంచనా వేశారు.కాని గవర్నమెంటు అవిశ్వాస తీర్మానంలో గెలవడం వలన గవర్నమెంటుకి ఇంకా అప్పటికి సుమారుగా సంవత్సరం కాలం ఉంది కాబట్టి గ్యారంటీగా గవర్నమెంటు ఉంటుందని అందరి గట్టి నమ్మకం. కాబట్టి షేర్ మార్కెట్‌లో వ్యాపారము చేసేటపుడు ఈ రాజకీయ పరిస్థితులను కూడా పరిగణలోనికి తీసుకొని అంచనా వేయాలి.

ఇవే కాకుండా ఈ మధ్య కాలంలో ఆయిల్ ధరలు కూడా ఈ షేర్ మార్కెట్ మీద విపరీతమైన ప్రభావానికి చూపుతున్నాయి. ఎందుకంటే విదేశీ మార్కెట్‌లో చమురు బారెల్ ధర ఎప్పుడూ లేనంతగా 145 డాలర్లకు చేరుకున్నది. దానితో అన్ని అంతర్జాతీయ మార్కెట్‌లు నస్టాన్ని చవిచూశాయి. ఎందుకంటే మన భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు మన విదేశీ మారకంలో ఎక్కువ శాతము ఈ ఆయిల్స్‌ని తెచ్చుకోవడానికి వినియోగిస్తున్నారు. అందువల్ల ఈ ఆయిల్ ధరలు కూడా మన ఆర్థిక వ్యవస్థని దెబ్బ తీస్తున్నాయి. ఈ ఆయిల్ బారెల్ ధర 145 నుండి 117 డాలర్లకు ఒక్కరోజులోనే (ఆగష్టు 11) పడిపోగానే అన్ని స్టాక్ మార్కెట్‌లు పుంజుకొన్నాయి. మన దేశంలో ఆయిల్ ఉత్పత్తి మన అవసరాలలో 20% మాత్రమే. మిగతాది అంతా దేశాలలో నుండి దిగుమతి చేసుకోవాల్సిందే. కాబట్టి వదేశీ మార్కెట్లలో

ఆయిల్ బారెల్ ధర మార్పులని బట్టి కూడ మన షేర్‌మార్కెట్ ఒడిదుడుకులను ఎదుర్కొనవలసి వస్తుంది. అలాగే మనదేశంలోని చాలామంది విదేశాలలో వివిధ రంగాలలో వివిధ హోదాలలో సంపాదిస్తున్నారు. ఈ విదేశీ సంస్థాగత ఇన్వెష్టర్ల మీద కూడా ఈ షేర్ మార్కెట్ ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే వీరు కొన్ని వేలకోట్ల రూపాయలను మన షేర్ మార్కెట్‌లో ఇన్వెష్టు చేస్తున్నారు. వారు ఎప్పటికప్పుడు మన దేశ ఆర్థిక పరిస్థితిని పరిశీలిస్తూ డాలర్‌తో మన రూపాయి మారక విలువను అంచనా వేస్తూ పెట్టుబడులను పెడతారు. డాలర్‌తో మన రూపాయి మారక విలువ పెరుగుతూ ఉంటే ఇన్వెష్టర్లు పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. ఒకపుడు డాలర్‌తో పోలిస్తే మన రూపాయి విలువ చాలా తక్కువగా ఉండేది. కాని రాను రాను మన రూపాయి విలువ పెరుగుతూ వచ్చింది. అందువల్ల ఫారిన్ ఇన్వెష్టర్లు వారి పెట్టుబడులను వెనక్కి తీసుకొనే అవకాశము చాలా ఎక్కువ. అలాంటపుడు కూడా ఈ షేర్ మార్కెట్ పతనమై అవకాశము ఉంది. వీరు ఎంత ఎక్కువ డబ్బును మన మార్కెట్‌లో పెట్టుబడి పెడితే మన మార్కెట్‌లు అంత ఎక్కువ పెరుగుతాయి. అంతే కాకుండా మన ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ఆర్థిక సంస్కరణలు, బడ్జెట్స్‌కూడా ఈ షేర్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తాయి అని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ ఆర్థిక సంస్కరణలు షేర్ మార్కెట్‌ను దెబ్బతీసే విధంగా ఉంటాయి. అందువల షేర్ మార్కెట్, పతనమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇపుడు ప్రస్తుతం ఉన్న మన ప్రధాని ఒకప్పటి ఆర్థిక మంత్రి కాబట్టి బడ్జెట్‌లో ఇచ్చే సంస్కరణలు మన షేర్ మార్కెట్‌ను ఉత్తేజపరిచేవిగానే ఉంటాయి. అలాగే మన ఆర్థికమంత్రి చిదంబరం గారికి కూడా మంచి అనుభవం ఉన్న వ్యక్తేకాబట్టి మన షేర్ మార్కెట్ పటిష్టంగానే ఉంటుందని చెప్పవచ్చు.

ప్రస్తుతము మార్కెట్‌ను దెబ్బతీసే పరిస్థితులు తక్కువగానే ఉన్నాయని చెప్పవచ్చు. ఎందుకంటే కేంద్రంలో సర్కారు అవిశ్వాసం గెలవడం, ఆయిల్ ధరలు పూర్తిగా తగ్గటం ఇవ్వన్నీ కూడా మార్కెట్‌ను స్థిరంగా ఉంచడానికి దోహద పడతాయని చెప్పవచ్చు.

వీటన్నింటితో పాటు అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లయిన Dowjones, S&P 500, NASdao, FTSE100, Nikkei225,... మొదలైన వాటి ప్రభావము కూడా మన షేర్ మార్కెట్‌ను ప్రభావితము చేస్తున్నాయి. వీటితో పాటు ఫారిన్ ఎక్స్చేంజ్ డాలర్,

యూరోపియన్ డాలర్స్, జపాన్ యున్ యొక్క మార్పులు కూడా మన షేర్ మార్కెట్‌ను ప్రభావితము చేస్తున్నాయి. మన షేర్ మార్కెట్ జనవరి 2008లో ఎపుడూ లేనంతకు పెరిగింది. మన షేర్ మార్కెట్ అత్యధిక ఇండెక్స్ 20, 873. ప్రస్తుతము మార్కెట్ బాగా పతనమై 12,962 ఇండెక్స్ జులైకి వచ్చి మళ్ళీ అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత కొంచెం మార్కెట్ పుంజుకొంది. ఇపుడు ప్రస్తుతం ఇండెక్స్ 13,500 ఉంది.

"మార్కెట్ భారీ పతనాలు"

షేర్ మార్కెట్ యొక్క భారీ పతనాలను మీకు అవగాహన కోసం క్రింద ఇస్తున్నాము.

జనవరి 1992 : ఇండెక్స్ 1957 దగ్గర మొదలై 4467 పాయింట్లకు చేరింది. అది కూడా హర్షద్‌మెహతా మార్కెట్‌లో ఉన్నపుడు. అపుడే ప్రతి ఒక్కరికి షేర్ మార్కెట్ గురించి, షేర్స్ గురించి సామాన్యుడికి కూడా తెలిసింది. హర్షద్‌మెహతా స్కాం బయట పడగానే ఇండెక్స్ 54% క్షీణించి మే 93కి 2070కి చేరింది.

సెప్టెంబరు 1999 : 4824 నుండి 5933 చేరి కేతన్ పరేక్ స్కామ్ వల్ల ఇండెక్స్ 15% పడిపోయి సెప్టెంబరు 2001కి 3836కి పడిపోయింది.

మార్చి 2006 : 10,565 దగ్గర ర్యాలీ మొదలై 12612 ఇండెక్స్‌కి చేరి ఇతర అంతర్జాతీయ మార్కెట్స్ పతనం అవడం వల్ల ఇండెక్స్ 29% నష్టపోయి జూన్ 2005కి 8929కి ఇండెక్స్ చేరింది.

జనవరి 2008 : మార్కెట్ అత్యున్నత స్థాయికి అంటే 20873కి చేరింది. ఆ మయంలో యు.యస్. సబ్‌ప్రైమ్ క్రైసెస్ వల్ల ప్రపంచ మార్కెట్‌లు దెబ్బతినడం వల్ల మన షేర్ మార్కెట్ కూడా 38% నష్టపోయి జులై 2008కి 12962కి చేరుకొంది.

మళ్ళీ అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత ఇపుడిపుడే మార్కెట్ పెరుగుతుంది. ఈ మార్కెట్ ర్యాలీ 13000 నుండి 16000 వరకు చేరుతుందని విశ్లేషకుల అంచనా.

ఈ షేర్ మార్కెట్‌లో తక్కువ సమయంలో ఎక్కువ లాభాలను సంపాదించిన రంగము సాఫ్ట్‌వేర్ కంపెనీలు. 2002 లో ఈ సాఫ్ట్‌వేర్ బూమ్ నడిచిందనే చెప్పవచ్చు. ఎందుకంటే ఆ సమయంలో సాఫ్ట్‌వేర్‌కి అంత డిమాండు వచ్చింది. పేరు ఊరులేని

సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఊహించినంత ధరలకు చేరుకొన్నాయి. తర్వాత ఆ కంపెనీలలో పనికిరాని కంపెనీలు అనుకొని విధంగా రూ. 10/-లకి కన్నా తక్కువకి దిగజారిపోయాయి. అందువల్ల మీరు ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీ షేర్స్‌ని మళ్ళీ బూమ్ వచ్చి ధరల వస్తాయ అని పిచ్చి నమ్మకముతో కొనకండి. ఎందుకంటే సాఫ్ట్‌వేర్ రంగము ఒక విధంగా క్షీణించిదనే చెప్పవచ్చు.

షేర్ మార్కెట్‌లో షేర్స్‌ని కొనేటపుడు కొంచెం జాగ్రత్త వహించడం చాలా అవసరము. ఎందుకంటే ఈ షేర్ మార్కెట్‌లో ప్రతి ఒక్కరు ఒక గట్టి నిర్ణయాన్ని తీసుకోవాలి. అది ఏమిటంటే ఏదైనా ఒక షేర్‌ని కొన్నా, అమ్మినా తగిన నిర్ణయం తీసుకోవడం మీదే ఆధారపడి ఉంటుంది. బ్లూచిప్ షేర్స్‌ని కొన్నారను కోండి కొంచెము సమయము ఎదురుచూడండి. అంతేకాని వెంటనే ఒక నిర్ణయానికి వచ్చి ఏదో ఒక చేయకండి. ఎందుకంటే ఈ షేర్స్ ఇండెక్స్ ఆధారంగా మారుతూ ఉంటాయి. ఒకవేళ మనము కొన్న తర్వాత పడిన తర్వాత వాటి ధర వాటికి వచ్చే అవకాశము 75% ఉంటుంది.అ దే దీర్ఘకాలము ఉంచుకొనే షేర్స్ గురించి అయితే అస్సలికి ఆలోచన లేకుండా కొనే వాటిని కొన్ని రోజులు వదిలేయండి. అలా కాకుండామార్కెట్‌తో పాటు మన షేర్స్ వ్యాపారం చేయాలంటే మనము లాభాన్నైనా, నష్టాన్నైనా ఒకచోట ఆగిపోయే విధంగా నిర్ణయం తీసుకోవాలి. ఉదాహరణకు మీరు ఒక కంపెనీ షేర్‌ని 20లకి కొన్నారు. అది కొంచెం పెరిగితే అమ్మి లాభం చేసుకొందామని. కాకపోతే మార్కెట్ పెరగడానికి ఎంత శాతం అవకాశం ఉందో మార్కెట్ తగ్గడానికి కూడా అంతే అవకాశం ఉంది. తగ్గితే ఏవరేజ్ చేసే ఉద్దేశ్యం లేదు కాబట్టి ముందే బ్రోకర్‌కి షేర్ కొనగానే షేర్ ధర తగ్గుతూ ఉంటే ఒకవేళ షేర్‌ధర రూ. 17/- లకి వస్తే అమ్మేయమని చెప్పాలి.ఎందుకంటే రోజూ రూ. 1 తగ్గుతూ ఉంది కాబట్టి మన నష్టాన్ని తగ్గించుకోడానికి రూ. 17/- దగ్గర అమ్మేయమని ముందే బ్రోకర్‌కి చెప్తే అతను కంప్యూటర్‌లో ముందే ఫీడ్‌చేసి ఉంచడం వల్ల మన నస్టాన్ని తక్కువలో బయటపడగల వారమవుతాము. అలాగే ఏదైనా షేర్‌ని 400 కొని 10% లాభం వస్తే చాలు అని నిర్ణయం తీసుకొన్నపుడు బ్రోకర్‌కి 440 దగ్గర అమ్మేయమని చెప్పాలి. ఈ లోపల షేర్ ధర బాగా పెరుగుతుందనిపిస్తే దానిని ఇంకొంచెం పెంచుకొని

అమ్మేయడం చాలా ఉత్తమము. చాలామంది ఈ నిర్ణయాలు తీసుకోలేక తీవ్ర నష్టాలను ఈ మార్కెట్‌లు చూస్తున్నారు. అందువ్ల మేము ఇన్వెష్టర్లకి మళ్ళీ మళ్ళీ ఇచ్చే సలహా ఏమిటంటే ఎక్కడో ఒక చోట నష్టాన్ని, లాభాన్ని నిర్ణయించుకొని మార్కెట్‌లోనుండి బయటకి రాగలరు. ఈ అంచనాలు లేకుండా ఏదో ఒక షేర్‌ని కొనడం అంటే రైల్వేస్టేషన్‌కి వెళ్ళి ఏదో ఊరికి ఒకటికెట్ ఇవ్వమని అడిగినట్లు అవుతుంది. అందువల్ల మన గమ్యాన్ని ముందే నిర్ణయించుకొని షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టగరని మనవి. ఇండెక్స్ ప్రతిరోజూ పెరుగుతూ తగ్గుతూ ఉంటుంది కదా, మనము కొన్న షేర్స్‌ని ఎప్పటికపుడు ఇండెక్స్ కదలికతో పోల్చుకోవాలి. ఇండెక్స్ పెరిగినపుడు ఎంత ఇండెక్స్ పెరిగి మన షేర్ ఎంత పెరిగింది, దాని మీద ఇండెక్స్ ప్రభావం ఎలా ఉంది అనే విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలి. ఇండెక్స్ 25% పెరిగి మన షర్ ధర 50% పెరిగితే మనము తీసుకొన్న షేర్ చాలా మంచిదని అంచనా వేసుకోచ్చు. అలా కాకుండా మనముకొన్న షేర్ ధర పడిపోయి ఇండెక్స్ పెరిగితే మనము కొన్న షేర్స్ గురించి కొంచెం ఆలోచించాలి. అది ఏమిటంటే మనము కొన్న షేర్స్ కంపెనీ మీద ఏవైనా బాడ్ రిమార్క్ ఉన్నాయా, లేదా ఏదైనా ప్రొడక్షన్ లేటు అయిందా అనే విషయాలను కూడా ఆలోచించాలి. కొన్ని కంపెనీలు చిన్న చిన్న స్కాండిల్స్ వల కూడా ఇండెక్స్ పెరిగినా అవి పెరగవు. అలా అని వాటిని నష్టానికి అమ్మేయవద్దు. కొంతకాలము వేచి ఉంటే తప్పనిసరిగా లాభం వస్తుంది. కొన్ని కొన్ని సార్లు ఇండెక్సు తగ్గినా కూడా మనము కొన్న షేర్ ధరలు పెరుగుతూ ఉండటం గమనిస్తూ ఉంటాము. అంటే మనము కొన్న షేర్స్ ఫండమెంటల్స్ చాలా బలంగా ఉన్నాయి అని అర్థము. వీలైతే అలాంటి వాటిని కొంచెం ఎక్కువ కాలము ఉంచుకోవడానికి ప్రయత్నించండి. ఈ విధంగా పెరిగిన కొన్ని షేర్స్ గురించి తెలుసుకొందాము.

ఎస్సార్ స్టీల్ ఇండెక్స్ 20% పెరిగితే స్క్రిప్ ధర 35% పెరిగింది.

టిస్కో కూడా ఇండెక్స్ 20% పెరిగితే స్క్రిప్ ధర 28% పెరిగింది.

విజయ సిమెంట్ కూడా 30% పెరిగింది. మద్రాస్ సిమెంట్ ధర కూడా ఇండెక్స్‌తో పాటే పెరిగింది. ఇపుడు మీకు కొన్ని షేర్స్‌ని ఎనలిస్టులు రికమండేషన్ చేసిన వాటిని గురించి ఇస్తున్నాము. వీట గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ఎందుకంటే ఇపుడు ఇండెక్స్ 13000 ఉంది. ఇది 17000 వరకు వెళ్ళవచ్చని అంచనా!

మార్కెట్ ఎనాలిసిస్‌ను మీకు క్రింద ఇస్తున్నాము. ముందుగా షేర్స్ ఎంతెంత ఇండెక్స్ మీద ప్రభావం చూపిందో చూద్దాము. ఈ ఇండెక్స్ 14.7.08 నుండి 28.7.08 మధ్య వరకు మీకు ఇస్తున్నాము.

Index	Close (28/07/08)	Prev.Clo. (14/07/08)	Chg (%)
BSE Auto	3724	3529	6
BSE Metal	12367	121712	-3
BSE Midcap	5631	5365	5
BSE Oil & Gas	9653	8886	9
BSE Power	2580	2344	10
BSE Realty	5079	4800	6
BSE Smallcap	6913	6714	3
BSE Bankex	6762	6045	12
BSE_CDS	3661	3589	2
BSE_CGS	11907	10774	11
BSE_FMCG	2135	1987	7
BSE_HCS	4203	4130	2
BSE_IT	3607	3908	-8
BSE_PSU	6724	5968	13
BSE200	1753	1649	6
BSE500	5541	5227	6
BSEDollex30	2779	2579	8
BSENAT	7492	7051	6
BSETECK	2982	3001	-1
DOLLEX	689	640	8
DOLLEX 100	1828	1701	7
SENSEX	14349	13470	7
CNX 100	4131	3851	7
CNX BANK	5919	5241	13
CNX IT	3664	3840	-5
CNX MIDCAP	5606	5237	7
CNX_DF	3542	3275	8
CNX500	3469	3232	7
NIFTY MCAP50	2157	1986	9
NSE INDEX	4332	4049	7
NSEMID	7025	6447	9

అలాగే ఇపుడు ప్రపంచ మార్కెట్‌లలో ఇండెక్స్ ప్రభావమును చూద్దాము.

Index	28/07/08)	14/07/08)	Change(%)
Amsterdam AEX Index	395.8	392.0	1.0
Australia All-Ords	5028.9	5067.8	-0.8
Vienna ATX	3599.0	3546.5	1.5
Brussels Bel 20	3144.8	2959.4	6.3
DOW Jones	11370.7	11100.5	2.4
Paris (CAC 40)	4377.2	4100.6	6.7
London (FTSE 100)	5352.6	5261.6	1.7
Frakfurt (DAX 30)	6436.7	6153.3	4.6
Hong Kong (Hang Seng)	22740.7	22184.6	2.5
Indonesia Composite	2245.3	2276.9	-1.4
Malaysia Composite	1141.8	1150.4	-0.8
South Korea KOSPI	1597.9	1567.5	1.9
Japan Nikkei	13334.8	13039.7	2.3
Nasdaq	1846.6	1810.9	2.0
Phillipines PHS Composite	2512.7	2438.0	3.1
Switzerland Market Index	7015.0	6638.9	5.7
Straits Ties Index	2922.9	2926.8	-0.1
Taiwan Weighted	7233.6	7244.8	-0.2

ప్రస్తుతము ఈ 15 రోజులలో బెస్ట్ 'ఎ' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Phoenix Mills	182	120	52
Reliance Natural Res	95	69	38
Mangalore Refine	68	51	34
HMT Ltd.	76	57	34
Rashtriya Chem & Fert.	69	52	32
United Breweries (Hol)	296	224	32
Adlabs Films Ltd.	539	420	28
bharat petroleum	326	256	27
LIC Housing Fi	312	244	27
Essar Shipping Ports	120	95	27

'బి' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Shriram EPC Ltd.	201	117	72
DFM Foods Limi	33	20	65
Oscar Global Ltd	4	2	57
KDL Biotech Ltd.	14	9	55
Invicta Meditek Ltd.	15	10	48
Panchsheel Organ	15	10	48
McDowell Hldings Lt	146	99	47
BGR Energy Systems	336	229	47
Svam Software Li	4	3	46
Bliss GVS Pharma	48	34	44

'యస్' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Gajra Bevel Gear	10	8	37
Hitech Plat	88	64	37
Sterl.Holi.Reso	30	22	35
English Indian C	807	616	31
Hind. Tin Works	31	24	31
BF Utilities Ltd.	1881	1443	30
Real Strips	73	56	30
Sterling Internation	292	226	29
MK Exim (India)	26	20	29
Dagger Forst	23	18	28

15 రోజులలో ఇండెక్స్ పెరుగుతున్నా భారీగా నష్టపోయిన షేర్స్

'ఎ' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Bajaj Holdings & Inv	364	440	-17
Sterlite Indus.	582	683	-15
Tata Steel	604	684	-12
Financial Technolog.	1493	1670	-11
HCL Technologies	202	225	-10
IDFC	97	107	-9
Satyam Computer	373	409	-9
Voltas Ltd.	125	137	-8
Hind. Zinc	533	582	-8
ABB Ltd	792	859	-8

'బి' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Goldstone Tech	141	235	-40
Brahmanand Himghar	18	30	-40
Aryaman Financia	11	16	-30
Silverline Animation	28	38	-28
Subhkam Capital	231	309	-25
Chartered Logistics	68	90	-25
Hind. Everest	25	34	-25
Rollatainers Ltd	105	139	-25
Vinyl Chemicals	7	10	-25
Devki Leasing &	4	5	-24

'యస్' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Uniflex Cables	22	38	-42
EPIC Energy Ltd	102	138	-26
Camphor & Allied	91	119	-24
Asian Star Commpa	1012	1272	-20
Royal Cushion Vi	10	12	-19
Pioneer Emb.	46	55	-17
Intense Technologies	19	23	-16
Noble Expochem	8	9	-16
Kennametal India	199	230	-13
SQL Star Inter	24	27	-13

అవిశ్వాస తీర్మానం తర్వాత మార్కెట్ పెరుగుతూ వచ్చింది. అయినా కొన్ని షేర్స్ విపరీతమైన లాభాలను పొందడం, కొన్న షేర్స్ భారీగా పతనమవ్వడం పైన వివరంగా ఇచ్చాము. అందువల్ల మీరు మార్కెట్‌ను జాగ్రత్తగా పరిశీలించి మార్కెట్‌లో పెట్టుబడులను పెట్టగలరు.

ఇప్పటి వరకు 15 రోజులలో కొన్ని షేర్స్ యొక్క లావాదేవీలను మీకోసం ఇవ్వడం జరిగింది. ఇపుడు అలాగే ఈ 2008 సంవత్సరంలో అత్యధిక మంచి లాభాలను ప్రదర్శించిన షేర్స్‌ని, అలాగే భారీగా ఎన్నడూ లేనంత నష్టాలను చవిచూసిన షేర్స్‌ని కూడా ఇపుడు పరిశీలిద్దాము.

ముందుగా 2008 నుండి ఇప్పటి వరకు బాగా ఉన్న 'ఎ' గ్రూపు షేర్స్ గురించి తెలుసుకుందాము.

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Spice Communication	74	63	18
Ranbaxy Labs.	494	423	17
Lupin Ltd.	728	625	16
Sun Pharma.	1394	1199	16
Glenmark Pharma	672	594	13
Hero Honda Motor	760	698	9
Nestle India	1603	1475	9
GlaxoSmmithKline Phar	1120	1034	8
Hindustan Unilever L	231	218	6
Cipla	223	212	5

'బి1' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Rollatainers Ltd	105	17	500
Shree Global Tra	98	23	335
SEL Manufacturing Co	504	122	315
Zandu Pharma.	22382	7420	202
La-Mere Apparels Ltd	16	7	120
Ellenbarri Ind.Gases	217	100	117
CHL Ltd.	209	100	109
Futuristic Sec.	16	8	83
IEC Softwares Lt	63	35	80
Compuage Infocom Ltd	89	50	78

'యస్' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Sterling Internation	292	135	117
Ranklin Solutions Lt	149	86	74
Selan Exploratio	264	185	43
Tirupati Foam Lt	77	55	39
Jumbo Bags Limit	38	28	38
Minda Industries	326	243	34
Sanwaria Agro Oi	87	68	29
Zigma Software 16	13	23	
Punjab Chemicals And	278	228	22
Modern India	231	190	22

మాకు తెలిసిన కొన్ని షేర్స్‌ని మాత్రమే ఇక్కడ ఇస్తున్నాము. ఇలాంటివి చాలా కంపెనీ షేర్స్ ఉన్నాయి. వీటిని మీరు జాగ్రత్తగా పరిశీలించగలరని భావనతో మేము కొన్నింటిని మీ అవగాహన కొరకు ఇవ్వడం జరిగింది.

అలాగే 2008లో బాగా నష్టాలను చవిచూసిన షేర్స్ గురించి చూద్దాము.

'ఎ' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Bajaj Holdings & Inv	364	2604	-86
Omaxe Ltd.	120	562	-79
Ansal Properties & I	93	423	-78
Ajmera Realty & Infr	98	426	-77
UnitedBreweries (Hol)	296	1225	-76
Parsvnath Developers	117	476	-76
Sobha Developers Ltd	255	925	-72
Deccan Aviation Ltd.	81	285	-72
Brigade Enterprises	120	400	-70
Dish TV India Ltd.	32	103	-69

'బి' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Crazy Infotech Ltd.	4	247	-98
Brahmanand Himghar	18	182	-9
Brabourne Enterprise	16	125	-87
Silverline Tech.	18	136	-87
prime Securities	3	294	-87
Minal Jewels	15	101	-85
Pioneer Investco	107	667	-84
IOL Netcom Ltd.	82	507	-84
Asian Electronic	87	521	-83
Precision Containeur	5	29	-82

'యస్' గ్రూప్ షేర్స్

Company Name	CMP (28/7/08)	Price on (14/7/08)	(%) Chg.
Karuna Cables Li	1	12	-88
Pioneer Emb.	46	285	-84
Lok Housing	61	372	-84
Intense Technologies	19	108	-82
International Homete	4	23	-81
Gulf Oil Corporation	76	353	-78
Stone India	52	233	-78
Noble Explochem	8	33	-76
Taneja Aerospace	54	223	-76
Arihant Foundat	149	620	-76

పైన వున్న సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే మీకు ఒక అవగాహన వస్తుంది. ఎందుకంటే 'ఎ' గ్రూపులో ఉన్న డిష్ టివి 103 నుండి 69% నష్టపోయి 32 రూపాయలకి వచ్చింది. ఇది భవిష్యత్తులో కనీసం 40/-లు వచ్చే అవకాశం ఉంది. అలాగే 'బి' గ్రూపులో ఉన్న ఒకప్పుడు 2000 రూపాయలు ఉన్న సిల్వర్ లైన్ షేర్ ధర ఈ సంవత్సరం136 నుండి 18కి పడిపోయింది. ఇది కూడా భవిష్యత్‌లో కనీసం 30/-లు వస్తుందని మీ అంచనా. కాబట్టి మీరు జాగ్రత్తగా పరిశీలిస్తే ంచి లాభాలను ఇచ్చే కంపెనీ షేర్స్ చాలా ఉన్నాయి. వాటిని జాగ్రత్తగా పరిశీలించి కొని మీ దగ్గర ఉంచుకొంటే భవిష్యత్‌లో చక్కని లాభాలను చూపిన వారవుతారని మా సలహా.

అలాగే 14.7.08 నుండి28.7.08 పక్షం రోజులలో ఏఏ షేర్స్‌లలో అత్యధిక వాల్యూస్‌లో ట్రేడింగ్ జరిగిందో కూడా మీకు అవగాహన కోసం ఈ క్రింద పట్టికలో అత్యధిక పరిమాణంలో ట్రేడింగ్ జరిగిన షేర్స్ వివరాలు

Company Name	CMP (28/7/08)	Crr.Qty. (28/7/08)	Prev. Qty (14/7/08)	Change
HimachlFutur	18.19	9393159	1376953	8016206
MRPL	68.10	7993952	2457222	5536730
PolarisSoft	97.80	3982742	390323	3592419
HDIL	460.40	4100562	1240914	2859648
Prajay Engin	70.95	3652806	1338110	2314696
Hind Lever	230.90	2418436	178356	2240080
IB Securit	71.65	3097328	936900	2160428
Futura Poly	33.95	1998500	233916	1764584
RemimetalGuj	6.86	1704542	18960	1685582
RCF	69.25	1973438	457677	1515761
KS Oils	60.75	3484677	2068426	1416251
Ranbaxy Labs	493.75	13600874	205129	1155745
RPL	162.40	6965948	5815239	1150709
Devarsa GAS Ch	11.84	1449217	303450	1145767
KaashyapRadi	1.52	4422751	3330520	1092231
Renuka Sugar	126.45	3791075	2703665	1087410
BalrampChini	82.45	1555166	495333	1059833
Mcleod Russe	86.40	1195065	169647	1025418
JP Hydro Pow	54.70	2392341	1420217	972124
MTNL	103.70	1089708	191933	897775
Karuturi Net	26.95	2148575	1253221	895354
Dish TV	31.55	1869325	10077.11	861614
Wire & Wire	24.80	1552543	791542	761001
Hind Motors	26.00	1036668	287075	749593
ABB	792.05	778491	45164	733327

అదే విధంగా ఈ మార్కెట్ పెరుగుతూ ఉంటే ట్రేడింగ్ అత్యల్పంగా పడిపోయిన షేర్ కంపెనీల వివరాలను కూడా మీకు ఈ క్రింద ఇస్తున్నాము.

Company Name	CMP (28/7/08)	Crr.Qty. (28/7/08)	Prev. Qty (14/7/08)	Change
Lotus Eye	40.25	341345	19470277	-19128932
IFCI	45.65	8873188	21094416	-12221228
Idea	89.50	961915	8722715	-7760800
Chambal Fert	73.50	6513769	10485807	-3972038
Gammon India	214.85	9037	3911340	-3902303
Rel.Nat.Reso	95.10	16860357	20158074	-3297717
AmarrajaBatt	122.45	21061	3206229	-3185168
Marksans Pha	16.97	871122	3901824	-3030702
GMR Infra	91.15	1024503	4007829	-2983326
Sita Shree F	17.75	200577	2678409	-2477832
Jaiprak Asso	161.70	1257194	3650817	-2393623
Reliance Captl	1313.05	1496564	3648890	-2152326
BiharSpnglrn	17.95	117658	2145874	-2028216
Asian Eletrn	86.80	396653	2329798	-1933145
Essar Oils	188.25	1367125	3298572	-1931447
LokHsng&Cnst	61.05	798516	2713341	-1914825
TeleDataInfo	15.50	366372	2246834	-1880462
InfosysTechn	1538.90	227499	2070354	-1842855
First Winner	134.05	1541291	3312830	-1771539
Suzlon	213.75	825067	25944497	-1769430
Spicejet	27.20	809452	2512381	-1702929
DCB	55.00	720660	2349455	-1628795
Hindalco	146.15	900836	2418853	-1518017
Unitech	167.70	977118	2465543	-1488425
Bihar Tubes	158.50	76990	1520445	-1443455

అలాగే మార్కెట్‌లో అత్యధిక పెట్టుబడులను పెట్టిన ఇండియాలోని ప్రధమ 50 కంపెనీల వివరాలను ఇక్కడ ఇస్తున్నాము.

Company Name	Price (28/7/08)	Market (Rs./Cr.)
Reliance Inds.	2179	316765
ONGC	1013	216561
NTPC	185	152376
Bharti Airtel	795	150877
MMTC Ltd.	24025	120127
NMDC Ltd.	24025	120127
NMDC Ltd.	285	112915
Reliance Commu.Ltd	512	105730
SBI	1418	90029
Infosys Techno.	1539	88078
DLF Ltd.	499	85148
Bharat Heavy Ele	1649	80707
L & T	2724	79638
Tata Consultancy	806	78881
ICICI Bank	663	73848
Reliance Petroleum	162	73080
ITC Ltd.	191	71792
HDFC	2221	63130
Wipro Ltd	407	59548
Steel Authority	137	56710
Hindustan Unilever L	231	50995
HDFC Bank	1127	47856
Indian Oil Corp	400	47713
Tata Steel	604	44135
Cairn India Ltd.	227	42966
Power Grid Corpo	98	41289

Company Name	Price (28/7/08)	Market (Rs./Cr.)
Sterlite Indus.	582	41252
Reliance Power L	169	40554
Reliance Capital	1313	32253
Suzlon Energy Ltd.	214	31997
GAIL India Ltd.	369	31230
Jindal St & Pwr	1977	30569
Sun Pharma.	1394	28877
National Alumini	429	27625
Unitech Ltd.	168	27224
Satyam Computer	373	25094
Axis Bank Ltd.	697	25009
Idea Cellular Ltd.	90	23586
Mundra Port & Specia	588	23546
Reliance Infrastruct	987	23348
Tata Power Co.	1052	23217
Hind. Zinc	533	22532
Essar Oil Ltd.	188	22096
neyveli Lignite	121	20267
Kotak Mahindra Bank	578	19933
Jaiprakas Associates	162	18980
Siemens Ltd.	547	18441
Ranbaxy Labs.	494	18429
Hindalco Indus.	146	17935
Maruti Suzuki India	611	17639
Cipla	223	173300

ఇపుడు మరికొన్ని కంపెనీలు రైట్స్‌ని ప్రకటించాయి. ఆ ప్రకటించిన తేదీలను, ఇచ్చిన రైట్స్ రేట్యీనూ మీ కోసం ఈ క్రింద ఇవ్వడం జరిగింది.

Company Name	Annc. Date (MM/DD/YY)	BC/RD Date (MM/DD/YY)	Ratio
Ushdev Internati	02/18/08	-	1:02
Polytex India Lt	02/18/08	-	8:01
Spice Mobiles Ltd.	04/30/08	-	2:01
Tata Investment	05/16/08	-	1:05
Soft BPO Global Serv	05/21/08	-	40:01:00
Futura Polymers Ltd.	05/30/08	-	1:02
Karnataka Bank	06/12/08	-	1:05
P I Industries	06/13/08	-	1:01
Hindalco Indus.	06/20/08	-	1:03
HBL Power Systems Lt	06/25/08	-	1:25
Jayabharat Credi	06/30/08	-	1:01
Perfectpac	06/30/08	-	1:01
Uttam Sugar Mills	07/02/08	-	1:04
Sindhu Valley Tech.	07/15/08	-	3:01
Ramco Systems Lt	07/23/08	-	3:02

అలాగే కొన్ని కంపెనీలు బోనస్‌లను ప్రకటించాయి అవి ప్రకటించిన తేదీని, ఇచ్చే రేట్లని, రికార్డు డేట్స్‌ని ఇవ్వడం జరిగింది.

Company Name	Annc. Date (MM/DD/YY)	BC/RD Date (MM/DD/YY)	Ratio
Thakker's Develo	03/08/08	08/07/08	1:01
Biocon	04/22/08	-	1:01
Sesa Goa	04/28/08	08/18/08	1:01
Kaashyap Technologie	05/09/08	-	1:06
Aro Granite Indu	05/09/08	-	1:02
HDIL	05/21/08	08/22/08	2:07
P I Industries	06/13/08	-	1:01
GAIL India Ltd.	06/23/08	-	1:02
Hind Rectifiers	06/24/08	-	1:01
Amara Raja Batt.	06/24/08	-	1:02
Gloster Jute Mil	06/28/08	-	1:01
South Indian Ban	06/28/08	-	1:01
Jolly Board	06/08/08	-	4:01
Rajendra Mech.	06/30/08	-	1:01
Jetking Infotrain Ltd	06/30/08	-	1:02
Madras Cement	06/30/08	-	1:01
Guj. NRE Coke	07/18/08	-	2:05
GEE Ltd.	07/20/08	-	2:05
United Phosphorus	07/24/08	-	1:01
Pantaloon Retail	07/24/08	-	1:10
MM Forgings Ltd.	07/25/08	-	1:01

ఇచ్చిన సమాచారాన్ని అన్ని విధాలుగా తెలుసుకొని ఇవ్వడం జరిగింది. అయినా తప్పులు జరగడం మానవ సహజం. అందువల్ల ఏవైనా పైన చెప్పిన షేర్స్‌ని కొనాలని అనిపించినపుడు మీరు మీకుగా ఒకసారి విషయాలను తెలుసుకని కొనగలరని మా మనవి. మేము అన్ని జాగ్రత్తలు తీసుకొనే మీకు ఈ సమాచారాన్ని ఇవ్వడం జరిగింది.

కంపెనీలు తమ వాటాదారులకు కంపెనీకి వచ్చిన లాభాలను పంచుతుంది అని చెప్పుకొన్నాము కదా! అయితే కంపెనీకి వచ్చిన లాభాలలో కొంత భాగాన్ని మాత్రమే డివిడెండ్ రూపంలో పంచుతుంది. కొంత భాగాన్ని రిజర్వ్‌డ్ ఫండ్‌గా ఉంచుతుంది. ఇపుడు ఈ జులై 2008లో డివిడెండ్‌ను ప్రకటించిన కొన్ని కంపెనీ వివరాలను మీ కోసము ఇక్కడ ఇస్తున్నాము.

అలాగే డివిడెండ్ ఎంత శాతము ఇచ్చాడు, అలాగే ఆ కంపెనీ బుక్ క్లోజర్ ఎపుడో అలాంటి వివరాలను కూడా ఇస్తున్నాము.

అన్నింటికంటే ఎక్కువగా హిందుస్తాన్ మనీ లీవర్ లిమిటెడ్ కంపెనీవారు అత్యధికంగా 350% డివిడెండ్‌ని ప్రకటించారు. అలాగే టాటా కన్స్‌లెటెన్సీ (టిసియస్) కూడా 300% డివిడెండ్‌ని ప్రకటించాయి. Aban Offshare Ltd., వారు 180% డివిడెండ్‌ని ప్రకటించారు.

కంపెనీపేరు	డివిడెండ్ శాతము	బుక్‌క్లోజర్/ రికార్డ్ తేదీ	ప్రస్తుత ధర	గరిష్ఠధర	కనిష్ఠధర
Hindustan Uniliver Ltd	350	85-8-08	21	255	169
Tata Consultancy	300	--	810	1210	715
Aban Off Share Ltd	180	10-9-08	2470	5416	2386
Mastek Ltd	130	27-9-08	324	418	224
Esab India	130	1-8-08	340	548	318
ACC Ltd	100	1-8-08	510	1315	464
Crisil	100	1-8-08	3325	4269	2687
Cipla	100	14-8-08	210	244	146
Indial Stainless Ltd	100	-	112	243	108

